PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 187 | విజయవాడ, ఆదివారం 11 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 11 February 2024 | Rs

జెఎన్‌యులో రెచ్చిపోయిన ఎబివిపి కార్యకర్తలు

గాయపడ్డ ఎస్ఎఫ్ఐ కార్యకర్త, పిహెచ్‌డి విద్యార్థి ఉమేశ్

- ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై దాడి
- పలువురికి గాయాలు

7

ఫైనల్లోనూ చెలరేగాలి

- నేడు ఆస్ట్రేలియాతో టైటిల్‌కై ఢీ
- ఐసిసి(అండర్-19) వన్డే ప్రపంచకప్

8

ముగిసిన పార్లమెంటు

- 17వ లోక్‌సభకు తెర
- కొరవడిన ప్రభుత్వ జవాబుదారీ
- చివరి రోజు శ్వేత పత్రంపై వాడివేడి చర్చ
- రామ మందిర నిర్మాణంపై ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానం

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

పదిహేడవ లోక్‌సభ పదవీ కాలం దాదాపు ముగిసింది. ఈ అయిదేళ్లలో లోక్‌సభ పనితీరు భేషుగ్గా ఉందని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించగా, చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణమని ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. లోక్‌సభ 97 శాతం ఫలితం సాధించిందని స్పీకర్ చెప్పగా, పార్లమెంటుకు ప్రభుత్వ జవాబుదారీ ఏదీ అని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. పార్లమెంటు చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాల నోరు నొక్కేశారని విమర్శించాయి. లోక్‌సభ చివరి రోజు సమావేశంలో రాజ్యాంగ మౌలిక స్ఫూర్తిని మంటగలిపేలా అధికార బిజెపి వ్యవహరించిందని ప్రతిపక్ష ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 17వ లోక్‌సభ చివరి రోజు సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేతపత్రంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ప్రతిపక్షాలు మోడీ ప్రభుత్వ అసమర్థ నిర్వాకాన్ని ఉతికి ఆరేశాయి. ఆర్థిక మంత్రి పొంతనలేని ప్రకటనలతో సభను తప్పుదోవ పట్టించారని ధ్వజమెత్తాయి. 2004-2009 మధ్య కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ మంచి మెరుగైన స్థితిలో ఉందని ఇంతకుముందు చెప్పిన ఇదే ఆర్థిక మంత్రి ఇప్పుడీ శ్వేత పత్రంలో అందుకు విరుద్ధమైన చిత్రాన్ని చూపడాన్ని వారు ఎత్తి చూపారు. అదలావుంచితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను రెండు రోజుల క్రితమే ప్రధాని మోడీ గొప్పగా పొగడగా, ఈ శ్వేతపత్రంలో ఆయన పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొనడంలో ఔచిత్యమేమిటని కాంగ్రెస్ ఎంపీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇది శ్వేత పత్రం కాదు, ఎన్నికల పత్రంగా ఉందని ప్రతిపక్షాలు విమర్శించాయి. మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో సాధించిన 'విజయాలు' గురించి ఏకరువుపెట్టగా, ప్రభుత్వ వాగ్దాన భంగాల గురించి ప్రతిపక్షాలు సూటిగా ప్రస్తావించాయి.

లోక్‌సభ చివర రోజున హాజరైన సభ్యులు

శనివారం రాజ్యసభలో శ్వేతపత్రంపై జరిగిన చర్చలో సిపిఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ, వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యుపిఎ-1 ప్రభుత్వం ఆహార హక్కు, ఏడాదికి వంద రోజుల పని గ్యారెంటీ కల్పించే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ఎన్నో ప్రగతిశీల చట్టాలను తెచ్చింది. మోడీ పాలనలో సామాన్య ప్రజలకు మేలు చేకూర్చే ఒక్క చట్టమైనా తెచ్చారా అని అధికార పక్షాన్ని సూటిగా ప్రశ్నించారు. బిజెపి అదేపనిగా డబ్బా కొట్టుకుంటున్న 'మోడీకా గ్యారెంటీ' గురించి బ్రిట్టాస్ ప్రస్తావిస్తూ, మునుపటి గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించా రు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామ న్నారు, ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. విదేశాల్లో వున్న నల్లధనాన్ని వందరోజుల్లో వెనక్కి రప్పించి, దేశంలోని ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని అన్నారు. ఒక్క పైసా అయినా జమ చేశారా? అని నిలదీశారు. పార్లమెంటు క్యాంటీన్‌లో సబ్సిడీలు తగ్గించి ప్రజా ధనాన్ని ఆదా చేశామని చెబుతున్నారు, మరి మోడీ చిత్రంతో సెల్ఫీ కార్నర్ల ఏర్పాటుకు ప్రజల డబ్బును దుర్వినియోగం చేయడం నిజం కాదా అని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. శ్వేతపత్రంపై చర్చ ముగియగానే రామ మందిర నిర్మాణంలో ప్రభుత్వ కృషిని అభినందిస్తూ అధికార పక్ష సభ్యులు తీర్మానం తీసుకొచ్చారు. రాజ్యాంగానికి కట్టుబడి వుండాల్సిన ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమైన లౌకికవాదాన్ని గుర్తించబోదన్నట్లుగా బిజెపి సభ్యుని మాట్లాడే తీరు ఉందని సిపిఐ(ఎం) ఎంపీ బ్రిట్టాస్ విమర్శించారు. అంతకుముందు బిజెపి ఎంపీ ఒకరు మాట్లాడుతూ, 'మనం హిందువులం, మక్కాకు వెళ్లడానికి ఎలా అనుమతించరో, రామ మందిరంలోకి కూడా హిందువులు కానివారిని అనుమతించ రాదు' అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. జనవరి22న రాహుల్ గాంధీ అయోధ్యలో కార్యక్రమానికి హాజరుకాకపోవడాన్ని బిజెపి ఎంపీ విమర్శించారు.

ఇపిఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతం

- 2023-24 సంవత్సరానికి గాను సిబిటి నిర్ణయం

న్యూఢిల్లీ : ఉద్యోగ, కార్మికులకు చెందిన ప్రావిడెంట్ ఫండ్‌పై 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 8.25 శాతం వడ్డీ ఖరారైంది. శనివారం జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి)లో నిర్ణయం తీసుకున్నట్లు ఇపిఎఫ్ఒ వర్గాలు తెలిపాయి. 2018-19లో 8.65 శాతంగా ఉన్న వడ్డీ రేటుకు మోడీ ప్రభుత్వం క్రమంగా కోత పెట్టింది. 2021-22లో ఏకంగా 8.1 శాతానికి కోత పెట్టి.. నాలుగు దశాబ్దాల కనిష్టానికి తగ్గించింది. తిరిగి 2022-23లో 8.15 శాతం వడ్డీ రేటు నిర్ణయించారు.

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అధ్యక్షతన ఇపిఎఫ్ఒ సిబిటి సమావేశం జరిగింది. సిబిటి ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతులు లభించాల్సి ఉంది. ప్రభుత్వం ఆమోదం తర్వాత అధికారికంగా నోటిఫై చేస్తారు. అనంతరం వడ్డీ మొత్తాన్ని చందాదారుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా.. గత ఆర్థిక సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్‌పై 2022-23లో 8.15 శాతం వడ్డీ చెల్లించారు. దీంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వడ్డీ చెల్లింపుల్లో స్వల్ప పెరుగుదల ఉంది. ఇపిఎఫ్‌లో దాదాపు ఆరు కోట్ల మంది చందాదారులు ఉన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇపిఎఫ్‌పై వడ్డీని ఎనిమిది శాతానికే పరిమితం చేస్తారని తొలుత రిపోర్టులు వచ్చినప్పటికీ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తే నష్టపోతామనే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం అంచనాల కంటే స్వల్పంగా పెంచి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

నుజ్జునుజ్జైన లారీ, బస్సు, (ఇన్‌సెట్‌లో) మృతదేహాలను ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు, హైవే సిబ్బంది

నెల్లూరులో ఘోరం

రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం

- 25 మందికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- కావలి రూరల్

నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ లారీని మరో లారీ ఢీకొట్టి డివైడర్ దాటి...ఎదురుగా వస్తున్న ప్రయివేటు ట్రావెల్ బస్సును ఢీకొనడంతో ఏడుగురు మరణించారు. 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కావలి రూరల్ మండలం, ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు వైపు వెళు తున్న పశువుల లారీని ఐరన్‌లోడ్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో పశువుల లారీ బోల్తా కొట్టింది. ఐరన్ లారీ డివైడర్ దాటి... చెన్నై నుంచి హైదరాబాదు వైపు వెళ్తున్న కావేరి ట్రావెల్ బస్సును ఢీ కొట్టింది. చిమ్మచీకటిలో గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో తెలుసుకునేలోపు బస్సులో హాహాకారాలు మిన్నంటాయి. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జవ్వడంతో బయటకు రాలేక క్షతగాత్రులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హైవే మొబైల్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ప్రయాణికులను అతి కష్టం మీద బయటకు తీశారు. క్షతగాత్రులను నెల్లూరుకు తరలించారు. ఘటనాస్థలంలో ఐదుగురు మరణించగా.. చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. వాహనాలు రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో సుమారు మూడు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బస్సులో సుమారు 50 మంది ఉన్నారు.

మృతుల వివరాలు

రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ డాక్టర్స్ కాలనీకి చెందిన పాలిసెట్ దీపక్, నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెనుబర్తి గ్రామానికి చెందిన తొట్టి వేణు, తమిళనాడుకు చెందిన మునిస్వామి తమిళయ్, కృష్ణాజిల్లా నాగాయలంక మండలం యేసుపురంకు చెందిన కొప్పాటి తంబిస్వామి, హైదరాబాద్ ఆక్తాపూర్‌కి చెందిన అటల్‌రూప, నర్సాపురానికి చెందిన అంజూరి సురేష్ అక్కడికక్కడే మరణించారు.మరొకరి వివరాలు తెలియరాలేదు. మృతదేహాలకు కావలి ఏరియా వైద్యశాలలో శవ పరీక్షలు నిర్వహించినట్లు కావలి డిఎస్‌పి వెంకట రమణ తెలిపారు. మృతుల్లో బస్సు డ్రైవర్, క్లీనర్, ముగ్గురు ప్రయాణికులు, పశువుల లారీ డ్రైవర్, ఐరన్ లారీ డ్రైవర్ ఉన్నారు.

పిఇటి పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ, ఎపివివిపిఎస్ ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న పిఇటి అభ్యర్థులు (వార్త 2లో)

డిఎస్‌సిలో పిఇటి ఖాళీలు భర్తీ చేయాలి

సిఎంకు వి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ 2024 డిఎస్‌సిలో కేవలం 6,100 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, అందులోనూ వ్యాయామ ఉపాధ్యాయులకు స్థానం కల్పించలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఈ డిఎస్‌సిలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులనూ భర్తీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం లేఖ రాశారు. తమ సమస్యలను వ్యాయామ ఉపాధ్యాయులు పలు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. అలాగే శనివారం తనను కలిశారని,

సమస్యలు వివరించారని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు డిఎస్‌సి (పిఇటి) ద్వారా పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారని, అది న్యాయసమ్మతమైందని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయ నిరుద్యోగులు 80 వేల మంది ఉన్నారని, 'ఆడుదాం - ఆంధ్రా' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ఆటల పోటీలు నిర్వహించిందని, మిగతా 2లో

గుంటూరులో డయేరియా

- ఇద్దరు మృతి
- 40 మందికి అస్వస్థత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో రెండ్రోజులుగా కలుషిత తాగునీటితో దాదాపు 40 మంది అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వేర్వేరు ప్రాంతాలకు చెందిన 21 మంది కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చేరారు. చికిత్స పొందుతూ స్థానిక శారదా కాలనీకి చెందిన ఎం.పద్మ (18) శనివారం మరణించారు. సంగడిగుంటకు చెందిన కొర్రపాటి ఓబులేసు (59) గురువారం రాత్రి మరణించారు. శారదాకాలనీ, శ్రీనగర్‌కు చెందిన ఆరుగురు స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో, మరో 13 మంది వేర్వేరు అర్బన్ హెల్త్ సెంటర్లలో చికిత్స పొందుతున్నారు. కోలుకున్న తర్వాత కొందరు డిశ్చార్జి అయ్యారు. పులిచింతల నుంచి వస్తున్న నీరు కలుషితమవుతోందని, క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేస్తామని కమిషనర్ చేకూరి కీర్తి తెలిపారు. మృతులు ఇతర కారణాల వల్ల చనిపోయి ఉండవచ్చన్నారు. కమిషనర్‌ను జనసేన, టిడిపి నాయకులు ఘెరావ్ చేశారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు కారును సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. బాధితులను సిపిఎం నాయకులు పరామర్శించారు.

గుంటూరులోని శారదాకాలనీ, సంగడి గుంట, ఆనంద్‌పేట, కమ్మ శేషయ్య భవన్, సుద్దపల్లి డొంక, శ్రీనగర్, ఎటి అగ్రహారం, బ్రాడీపేట, తదితర ప్రాంతాల్లో గతకొన్ని రోజులుగా మున్సిపాలిటీ నుంచి కలుషిత నీరు సరఫరా అవుతోందని నగర వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సురక్షితమైన నీరు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఒకేసారి 21 మంది ఆస్పత్రికి రావడం, వారిలో ఒకరు మృతి చెందడంతో నగరంలో కలకలం రేగింది. 2018 మార్చిలో గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో డయోరియా ప్రబలి 24 మంది మరణించారు. తాగునీటి పైపులైన్‌లో డ్రైనేజీ నీరు కలవడంతో నీటి కాలుష్యం బారిన పడ్డారు. ఇందుకు బాధ్యులుగా పలువురి అధికారులను అప్పటి ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు

పూటకో మాట!

రైల్వే జోన్ కోసం ముడసర్లోవ సమీపంలో కేటాయించిన స్థలం

- విశాఖ రైల్వే జోన్‌పై బిజెపి కుంటిసాకులు
- కేటాయించిన స్థలం అనువుగా లేదని తాజాగా మరో అబద్ధం
- జోన్ నిధుల మళ్లింపులో కేంద్రం : రైల్వే ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటు చేసే విషయంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ పూటకో మాట మారుస్తున్నాయి. రైల్వేజోన్ నిర్మాణాన్ని మరింత వెనక్కినెట్టే కుయుక్తులు పన్నుతున్నాయి. రూ.160 కోట్ల డిపిఆర్ నిధులను ఎగ్గొట్టేందుకే ఈ నాటకాలంటూ రైల్వే డిఆర్‌ఎం కార్యాలయ ఉన్నతాధికారులు కేంద్రంపై పరోక్షంగా మండిపడు తున్నారు. ఈ నెల తొమ్మిదిన పార్లమెంట్‌సభ్యులు కొంతమంది విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఎందుకు ఆలస్యమవుతుందనే ప్రశ్నకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బదులిస్తూ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి ఇచ్చింది. అయితే అది ఒక చెరువు బ్యాక్ వాటర్‌లో ఉంది. ముంపు ప్రాంతం కాబట్టి కార్యాలయ నిర్మాణానికి అనువైంది కాదు. అనువైన భూమిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము కోరాం' అని చెప్పుకొచ్చారు. ఈ విషయమై ప్రస్తుతం విశాఖలో చర్చ నడుస్తోంది. 2014లో విశాఖలో జరిగిన ఎన్నికల సభలో స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీపై పూటకోమాట, రోజుకో నాటకమాడుతూ రాష్ట్ర ప్రజలను బిజెపి సర్కారు నయవంచనకు గురిచేయడంపై వాల్తేరు రైల్వేజోన్ ఉన్నతాధికారుల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. నిన్నటికి నిన్న ఇదే కేంద్ర మంత్రి వైష్ణవ్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. అసలు భూమి ఇంతవరకే తమకు అప్పగించలేదని, అక్కడ వివాదం ఉందని చెప్పగానే ఎపి ప్రభుత్వం, విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తక్షణం స్పందిస్తూ ఏనాడో భూమి చూపించామని, జాయింట్ సర్వేకు రైల్వే వాళ్లు రావడం లేదని బదులిచ్చారు. దీంతో తాజాగా మరో అబద్ధం ఆడేందుకు రైల్వే మంత్రి దిగారని శుక్రవారం నాటి ఆయన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

అసలు డిపిఆర్‌ను కేంద్రం ఆమోదించిందా ? : రైల్వే ఉన్నతాధికారులు

అసలు కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వేజోన్‌కు రూ.160 కోట్ల డిపిఆర్‌ను ఎందుకు ఇంతవరకూ ఆమోదించలేదో చెప్పాలని రైల్వే ఉన్నతాధికారులు మండిపడుతున్నారు. అటు ముడసర్లోవలో 52 ఎకరాలు, ఇటువైపు రైల్వే డిఆర్‌ఎం కార్యాలయం వెనుకభాగం వైర్‌లెస్ కాలనీలో 18 ఎకరాలు.. ఈ రెండు చోట్ల డిపిఆర్‌లో ఆమోదించబడిన భూమి రైల్వేజోన్ ప్రధాన కార్యాలయానికి సిద్ధంగా ఉందని 'రైల్వే ల్యాండ్ విభాగం' ఉన్నతాధికారులు శనివారం తెలిపారు. కేంద్రం జాప్యం వెనుక త్వరలో జరిగే ఎన్నికలకు ఆ నిధులను తమకు అవసరమైన చోటకు మళ్లించేందుకు జరుగుతున్న కుట్రగా పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశంలోనే అత్యంత అధికమైన రెవెన్యూ రూ.8500 కోట్లు తెచ్చిపెట్టిన వాల్తేరు రైల్వే డివిజన్‌ను 2014లో అధికారంలో కొచ్చిన బిజెపి ఏడాదిలోనే ఎత్తేసి ద్రోహం చేసి ఈ ప్రాంతానికి అన్యాయం చేసిందంటూ మండిపడుతున్నారు. కేవలం రూ.160 కోట్ల డిపిఆర్‌కు ఆమోదం తెలపడం లేదని, ఆ నిధులు వస్తేనే జోన్ పనులు, కేంద్రం ప్రకటించిన నూతన రాయగడ డివిజన్ పనులైనా ప్రారంభం అవుతాయని వీరంతా చెబుతున్నారు.

పాక్‌లో రాజకీయ అనిశ్చితి!

- ఇమ్రాన్ ఖాన్ పార్టీని అడ్డుకునేందుకు సైన్యం యత్నం
- తెరపైకి నవాజ్ షరీఫ్, బిలావల్ సంకీర్ణం

తేలని సీట్ల పంచాయితీ

- గుంభనంగా టిడిపి, జనసేన నేతలు
- త్వరలో మైనార్టీలతో టిడిపి ప్రత్యేక సమావేశం
- ఎన్‌డిఎలో టిడిపి చేరిక లాంఛనమే

లోపలి పేజీలో..

ఆశాల డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చలు

- పలు అంశాలపై అంగీకారం
- సత్వరమే జిఓలు ఇవ్వాలి
- ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రభుత్వంతో చర్చల వివరాలు తెలియజేస్తున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆశా వర్కర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో పలు అంశాలపై అంగీకారం కుదిరినట్లు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ తెలిపింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.పోశమ్మ, కె.ధనలక్ష్మి బాలోత్సవ్ భవన్‌లో మీడియాతో శనివారం మాట్లాడుతూ ఒప్పందం కుదిరిన అంశాలకు సంబంధించి తక్షణమే జిఓలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. శుక్రవారం రాత్రి యూనియన్ ప్రతినిధులతో ప్రభుత్వం సమావేశం జరిపినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె.నివాస్, డైరెక్టర్ గణపతి చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో పలు అంశాల అమలుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని, ప్రస్తుతం అమల్లో ఉన్న 26 రికార్డుల స్థానంలో నాలుగు రికార్డులకు సంబంధించిన ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ప్రభుత్వం పేర్కొందన్నారు. పనిచేయని సెల్ ఫోన్ల స్థానంలో కొత్తవి ఇవ్వడంతోపాటు ప్రమాద బీమా కింద రూ.6 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. వయోపరిమితిని 60నుంచి 62 సంవత్సరాలకు పెంచడంతో పాటు విధి నిర్వహణలో మరణించిన ఆశ వర్కర్స్ కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారిని తిరిగి తీసుకునే అంశాన్ని ఆయా కేసులను బట్టి పరిశీలిస్తామని ప్రభుత్వం పేర్కొందన్నారు. ఆశ వర్కర్లు మరణించిన పక్షంలో వారి మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు మిగతా 2లో

ఎంపి నియోజకవర్గాల వారీగా వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ల నియామకం

- విజయవాడ నగర అధ్యక్షునిగా మల్లాది విష్ణు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా రీజినల్ కో ఆర్డినేటర్లను వైసిపి శనివారం ప్రకటించింది. ఒంగోలు, ఉమ్మడి నెల్లూరు పార్లమెంట్ రీజినల్ కో ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గుంటూరు, నరసరావుపేట, బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గాల రీజినల్ కో ఆర్డినేటర్‌గా వి.విజయసాయిరెడ్డి, కర్నూలు, నంద్యాల పార్లమెంట్ రీజినల్ కో ఆర్డినేటర్ పి.రామసుబ్బారెడ్డి, కడప, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల రీజినల్ కో ఆర్డినేటర్‌గా కె.సురేష్‌బాబు, వీటితోపాటు ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్‌గా గుడివాడ అమర్‌నాథ్‌ను, విజయవాడ నగర పార్టీ అధ్యక్షులుగా సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణును నియమించారు.

కేంద్ర ప్రభుత్వ తరహాలో పిల్లల సంరక్షణ సెలవులు

- ఎపిజెఎసి అమరావతి మహిళా విభాగం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగినులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగినులకు కూడా రెండు సంవత్సరాల పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని ఎపిజెఎసి అమరావతి మహిళా విభాగం రాష్ట్ర చైర్మన్ పారే లక్ష్మి, ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. విజయవాడ గవర్నర్‌పేట రెవిన్యూ భవనంలో శనివారం ఎపి జెఎసి అమరావతి మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్లగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను విజయవంతంగా ప్రజలకు చేర్చిన ఉద్యోగులకు ప్రభుత్వం ఇప్పటికైనా రూ.6,700 కోట్ల బకాయిలు డిఎ, పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, వలిశెట్టి దామోదర్ హాజరయ్యారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

నారాయణ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నారాయణ కాలేజీలో లాంగ్ టర్మ్ కోచింగ్‌లో చేరిన విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మాదాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. మాదాపూర్ సిఐ మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాళహస్తికి చెందిన తోన్నేటి వినయ్(17) చంద్రనాయక్ తండాలోని నారాయణ కాలేజీ, రామానుజన్ ఐఐటీలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాడు. ఇటీవల విడుదలైన ఐఐటీ పరీక్ష ప్రాథమిక కీలో తక్కువ మార్కులు వచ్చాయి. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన వినయ్ తన రూంలో ఉరేసుకున్నాడు. గమనించిన ఇతర విద్యార్థులు ప్రిన్సిపల్‌కి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థిని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.

తేలని సీట్ల పంచాయితీ

- గుంభనంగా టిడిపి, జనసేన నేతలు
- త్వరలో మైనార్టీలతో టిడిపి ప్రత్యేక సమావేశం
- ఎన్‌డిఎలో టిడిపి చేరిక లాంఛనమే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికల సమయం గడువు దగ్గర పడుతున్నప్పటికీ టిడిపి, జనసేన సీట్ల సర్దుబాటు ఒక కొలిక్కి రాకపోవడంతో ఆయా పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ మధ్య ఇప్పటికే సీట్ల సర్దుబాటుపై రెండు ధఫాలు చర్చలు జరిగినప్పటికీ ఫైనల్‌గా ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేస్తారనే సంఖ్యపై ఇంకా ఏకాభిప్రాయం కుదిరినట్లు లేదన్న అభిప్రాయం ఇరుపార్టీల శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. దీంతో తుది ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు టిడిపి అధ్యక్షులు చంద్రబాబు, కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతో ఢిల్లీలో భేటీ కావడంతో టిడిపి ఎన్‌డిఎలో చేరిక దాదాపు ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్‌డిఎ కూటమిలో చేరితే ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంక్ దూరం అవుతుందన్న ఆందోళన ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. దీంతో త్వరలో మైనార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. శనివారం జరిగిన ఎకనమిక్ టైమ్స్ సమ్మిట్‌లో త్వరలో ఎపిలో పొత్తులపై నిర్ణయాలు ఉంటాయని అమిత్‌షా చెప్పడం గమనార్హం, ఎన్‌డిఎలోకి కొత్త మిత్రులు వస్తున్నారని ఆయన అన్నారు. 'రాష్ట్రాల్లోని పరిస్థితులను బట్టి కొందరు గతంలో ఎన్‌డిఎ నుండి బయటకు వెళ్లి ఉండవచ్చు. దానిని మేం పట్టించుకోం.' అని కూడా ఆయన చెప్పారు.

దీంతో గతంలో ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న టిడిపితో జత కట్టడం దాదాపు ఖాయమనే భావిస్తున్నారు. బిజెపికి 4 ఎంపి, 7 అసెంబ్లీ సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. ఇది ఇలా ఉంటే జనసేనకు 3 ఎంపి సీట్లు, 28 శాసనసభ సీట్లు ఇచ్చేందుకు కూడా టిడిపి సిద్ధమైనట్లు తెలిసింది. జనసేన మరికొన్ని సీట్లు కావాలని అడుగుతున్న నేపథ్యంలో ఎలా సర్దుబాటు చేయాలనే అంశంపై టిడిపి అధిష్టానం మల్లగుల్లాలు పడుతున్నట్లు చర్చ నడుస్తోంది. సీట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తి కాకపోవడం, అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో రెండు పార్టీల్లోని ద్వితీయశ్రేణి నాయకులు పొత్తులపై కామెంట్లు చేస్తుండటం ఆయా పార్టీలకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో శనివారం జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ పొత్తులకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు. జనహితానికి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికే జనసేన ప్రాధాన్యం ఇస్తోందని, విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పొత్తు పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. కాగా, బిజెపితో పాటు, ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే పార్టీలకు ఓటు వేయవద్దని వామపక్షాలు ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

ఆ హామీలు ఏమయ్యాయి?

- సిఎంకు టిడిపి పట్టభద్ర ఎమ్మెల్సీల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతిపక్ష నేతగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని టిడిపి పట్టభద్ర ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. సిఎం జగన్‌కు ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి రావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి శనివారం లేఖ రాశారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సి విడుదల, 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో యువతకు చేసిన మోసం, ద్రోహం, అన్యాయం మాత్రమే కన్పిస్తున్నాయని పేర్కొన్నారు. మాట తప్పం, మడమ తిప్పమనే నినాదంతో ప్రతిపక్షనేతగా అనేక హామీలిచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి నిరుద్యోగులను నయవంచన చేశారని విమర్శించారు. 2.30లక్షల ఉద్యోగాల భర్తీ, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సి హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్నికలకు 60 రోజుల ముందు కేవలం 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని దగా చేయటమేనని పేర్కొన్నారు.

విద్యుత్ సంస్థల్లో ఉన్న 12వేల ఖాళీ పోస్టులను భర్తీ చేయలేదని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా నోటిఫికేషన్ లేకపోవడంతో వయోపరిమితి మించిపోయి నోటిఫికేషన్‌కు అర్హత కోల్పోతున్నారని తెలిపారు. గ్రూప్-1, 2 అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కోరారు. శిక్షణ సమయం కూడా పొడిగించాలని కోరారు.

మాజీమంత్రి నారాయణ ఇంట్లో దాడులు అమానుషం : షరీఫ్

మాజీ మంత్రి, టిడిపి నేత పి నారాయణ దాడి అమానుషమని శాసనమండలి మాజీచైర్మన్ ఎంఎ షరీఫ్ పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులను వేధించడానికి వ్యవస్థల్ని ప్రభుత్వం వాడుకుంటుందని విమర్శించారు. వైసిపి పాలనలో వ్యాపారస్తులకు ఒనగూరింది ఏమీ లేదని టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ విమర్శించారు.

టిడిపి ఓట్లు తొలగింపు: వర్ల రామయ్య

తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లను ఫామ్-7తో తొలగిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు శనివారం రెండు లేఖలు రాశారు. పల్నాడు జిల్లా ఈపూరులోని ప్రతి గ్రామంలో వైసిపి నాయకులు ఫామ్-7 తప్పుడు పత్రాలు సమర్పించి తమ పార్టీకి చెందిన 246 మంది ఓట్లు తొలగించారని తెలిపారు. అర్హులైన వారి ఓట్లు తొలగించకుండా ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ప్రమాదానికి గురైన చిరుత (ఫైల్)

చికిత్స పొందుతూ చిరుత మృతి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

అనంతపురం జిల్లా పెనుగొండ దగ్గర గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిరుత శనివారం మరణించింది. తీవ్రంగా గాయపడిన చిరుతను అనంతపురం నుంచి తిరుపతికి తరలించారు. శ్రీవెంకటేశ్వర సంజీవని ఆస్పత్రి వైద్యులు చికిత్స అందించారు. అయితే ఆరోగ్యం క్షీణించడంతో చిరుత మృతి చెందింది. సెప్టోసిమిక్ షాక్, లింపోసర్‌కోమా కారణంగా చనిపోయిందని వైద్యులు గుర్తించారు. మగ చిరుతగా వైద్యులు ధృవీకరించారు.

నెలాఖరు కల్లా శిక్షణ పూర్తి

- త్వరలో ఎన్నికల షెడ్యూల్
- ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించనున్న నేపథ్యంలో అన్ని రకాల బృందాలకు శిక్షణా కార్యక్రమాలు ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనరు ముఖేష్‌కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్‌లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను మార్చి నెలలో నిర్వహించుకోవచ్చన్నారు. సచివాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సంసిద్ధతకు, ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే అమల్లోకి వచ్చే ఎన్నికల నియమావళి ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు, ఎన్నికల ఖర్చులు, మేనేజ్‌మెంట్ టీములు, ఇతర బృందాల కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఆర్‌ఓ, ఎఆర్‌ఓలు, ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలను అన్ని జిల్లాల్లో నియమించామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు

అనుగుణంగా ఓటర్లకు సౌకర్యాలు కల్పించే కేంద్రాలు, హోమ్ ఓటింగ్ బృందాలకు తగినంతమంది సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. వికలాంగులు, వయోవృద్ధులకు ఇంటి వద్ద నుంచే ఓటింగ్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో రెవిన్యూ అధికారులు, సిబ్బందితో హోమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది డేటాను సంబంధిత పోర్టల్‌లో వెంటనే ఫీడ్ చేయాలన్నారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పటిష్టంగా అమలుపరిచేందుకు సంబంధిత రెగ్యులేటరీ అథారిటీలతో సమన్వయంతో వ్యవహరిస్తూ ఉండాలని, ప్రతి అథారిటీ నుంచి తప్పనిసరిగా ఒక నోడల్ అధికారి ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఇవిఎంల నుంచి తరలించే వాహనాలతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు, ఇతర బృందాల వాహనాలకు జిపిఎస్ సౌకర్యం ఉండాలన్నారు. కమ్యూనికేషన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా కేంద్రం నుంచి బ్లాక్‌స్థాయి వరకు ఉండే అందరు అధికారులతో పటిష్టమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లు అన్నింటికీ తప్పనిసరిగా మైక్రో అబ్జర్వర్లను నియమించాలని చెప్పారు. వెబ్‌కాస్టింగ్‌తోపాటు వీడియాగ్రఫీ కవరేజ్‌లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిసరాలను కూడా చిత్రీకరించేలా చర్యలు తీసుకోవాలని ముఖేష్‌కుమార్‌మీనా అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన వీడియో గ్రాఫర్లను, జిల్లాస్థాయిలోనే సమకూర్చుకోవాలన్నారు. పలు రకాల యాప్‌ల వినియోగాన్ని విస్తృతస్థాయిలో పెంచేందుకు టెక్నాలజీ వినియోగ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, అదనపు సిఇఒలు పి.కోటేశ్వరరావు, ఎమ్‌ఎన్ హరీందర్ ప్రసాద్, జాయింట్ సిఇఒ ఎ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఇఒ కె.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో రోడ్లు 'డోలీ'యమానమే

- పదేళ్లలో రూ. వంద కోట్లే వ్యయం
- అవీ మైదాన ప్రాంతాల్లోనే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

'రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16,156 గిరిజన అవాసాల్లో 1,818 ఆవాసాలు సాధారణ జన జీవనానికి దూరంగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు రోడ్డు సౌకర్యం లేదు. అక్కడి ప్రజలు వైద్యం కోసం మైదాన ప్రాంతాలకు రావాలంటే డోలీలను వినియోగిస్తున్నారు' గత ఏడాది గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన నివేదికలోని అంశాలివి! అత్యవసర పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో డోలీ ఒక్కటే అందుబాటులో ఉన్న మార్గమని సాక్షాత్తు రాష్ట్ర ప్రభుత్వమే అంగీకరిస్తున్నప్పటికీ అక్కడ రోడ్ల నిర్మాణంపై మాత్రం శ్రద్ధ చూపడంలేదు. ఏళ్ల తరబడి నామామాత్రపు ఖర్చుతో రోడ్ల పనులను సాగదీస్తున్నారు. నాబార్డు ద్వారా వస్తున్న నిధులు ఏమౌతున్నాయో తెలియని స్థితి నెలకొంది. గత బడ్జెట్‌లో నాబార్డ్ నుంచి రూ.20 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేయాలని ప్రతిపాదించగా, అందులో కేవలం రూ.7.37 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ నిధులతో కేవలం మూడు చోట్ల 12 కిలోమీటర్ల రోడ్డు మాత్రమే వేసినట్లు చెబుతున్నారు. ఇక కొనసాగుతున్న 2023-24 ఆర్థిక సంవత్సరంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.7.26 కోట్లను మాత్రమే కేటాయించారు.

పదేళ్లలో రూ.వంద కోట్లే

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో నాబార్డ్ సహకారంతో రోడ్ల నిర్మాణానికి గత పదేళ్ల కాలంలో

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను డోలీలో తీసుకెళ్తున్న గిరిజనులు (ఫైల్)

కేవలం రూ.100 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. 2014-15 నుంచి 2018-19 మధ్య ఐదేళ్ల కాలంలో రూ.35 కోట్లు వ్యయం చేయగా, 2019-20 నుంచి ఇప్పటివరకు రూ.65 కోట్లు ఖర్చు చేసినట్లు తాజాగా రూపొందించిన నివేదికలో పేర్కొన్నారు. అంటే ఏటా పది కోట్ల కన్నా ఎక్కువ ఖర్చు చేయలేదని తేలింది. ఇందులో కూడా ఎక్కువ నిధులను మైదాన ప్రాంతాల్లోనే ఖర్చు చేసినట్లు సమాచారం.

ప్రతియేటా నివేదికలే

గిరిజన ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై ప్రతియేటా అధికారులు నివేదికలు ఇవ్వడం, సమస్యలను ప్రస్తావించడం తప్ప వాటి పరిష్కారానికి చర్యలు మాత్రం కనిపించడం లేదు. బడ్జెట్ సమయంలో నిధులను కేటాయించాల్సి ఉన్నప్పటికీ, నామమాత్రపు కేటాయింపులతో చేతులు దులిపేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. చివరకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు కూడా మారుమూల గిరిజనులు ఎదుర్కొంటున్న ఆరోగ్యం, రోడ్లు వంటి కీలక సమస్యలపై పెద్దగా దృష్టి సారించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

రూ.2,75,891 కోట్లతో తెలంగాణ ఓటాన్ ఎకౌంట్

- ఆరు గ్యారెంటీలకు రూ.53,196 కోట్లు
- రెవెన్యూ మిగులు రూ.9031కోట్లు
- ద్రవ్యలోటు రూ. 33,786కోట్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని భట్టి బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవని విమర్శించారు. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా అంకెలగారడీ లేకుండా వాస్తవ బడ్జెట్‌ను ప్రతిపాదించామని తెలిపారు. తెలంగాణ ప్రజల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే కేటాయింపులున్నాయని చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, విద్యుత్, వాణిజ్యం, హోటళ్లు, రైల్వేస్‌లో వృద్ధి రేటు తగ్గినా తయారీ రంగం, రియల్ ఎస్టేట్, మైనింగ్, క్వారీ రంగాల్లో అధిక వృద్ధి రేటు సాధించామన్నారు. త్వరలో 15 వేల మంది కానిస్టేబుళ్ల

బడ్జెట్‌ను చదువుతున్న మంత్రి భట్టి

నియామకం పూర్తి చేస్తామనీ, మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని తెలిపారు. గిగ్ వర్కర్ల సామాజిక భద్రత స్కీమ్ కింద రూ. ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

బడ్జెట్ కేటాయింపులు ఇలా..

ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు, వ్యవసాయానికి రూ.19,746 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.40,080 కోట్లు, నీటిపారుదల శాఖకు రూ.28,024 కోట్లు, ఐటీ శాఖకు రూ.774 కోట్లు, పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు, విద్యకు రూ.21,389 కోట్లు, మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు, వైద్య రంగానికి రూ.11,500 కోట్లు, ఎస్‌సి సంక్షేమం రూ.21,874 కోట్లు, బిసి సంక్షేమం రూ.8,000 కోట్లు, ఎస్‌టి సంక్షేమం రూ.13,313 కోట్లు, మైనారిటీ సంక్షేమం రూ.2,262 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు ప్రతిపాదించారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న అయోధ్యరాం

స్టీల్‌ప్లాంట్ అమ్మకం దుర్మార్గం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వేలాదిమందికి ఉపాధి కల్పిస్తూ, రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం దుర్మార్గమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1094వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్ సింటర్‌ప్లాంట్ ఉద్యోగులు, ఉక్కు విశ్రాంత ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు ఎన్ రామారావు, జె అయోధ్యరాం, డి ఆదినారాయణ మాట్లాడారు. కేంద్ర బిజెపి మోసపూరిత విధానాలపై పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ చెలిమి చేయడం తగదన్నారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వేజోన్, ఎపికి ప్రత్యేక హోదా.. ఇలా అన్నింటా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించడం ఆనందకరమన్నారు. అదే సమయంలో ఆ ఉత్పత్తులను అందించే కార్మిక వర్గానికి నేటి వరకు నూతన వేతనాలు అమలు చేయకుండా యాజమాన్యం నిరంకుశంగా ప్రవర్తించడం దారుణమన్నారు. ఉక్కు విశ్రాంతి ఉద్యోగులు తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు ఎ శ్రీనివాస్, జి బోసుబాబు, రఫీ, దీనబంధు, నారాయణరావు, గురప్ప పాల్గొన్నారు.

డిఎస్‌సిలో పిఇటి పోస్టులు కలపాలి

- 4వేల ఖాళీలను అదనంగా భర్తీ చేయాలి
- డివైఎఫ్‌ఐ, ఎపివివిపిఎస్ ధర్నా

ప్రజాశక్తి-అమరావ్గ బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డిఎస్‌సి నోటిఫికేషన్‌లో నాలుగు వేల ఖాళీ పిఇటి పోస్టులను కూడా కలిపి భర్తీ చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్‌ఐ), ఆంధ్రప్రదేశ్ వ్యాయామ ఉపాధ్యాయ పోరాట సమితి (ఎపివివిపిఎస్) డిమాండ్ చేశాయి. పిఇటి పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఇరు సంఘాల ఆధ్వర్యాన విజయవాడలోని ధర్నా చౌక్‌లో శనివారం అర్ధనగ్నంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, ఎపివివిపిఎస్ కార్యదర్శి దేవేంద్ర గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, ఆరోగ్యం ఉండాలన్న, విద్యలో రాణించాలన్న వ్యాయామ విద్య కీలకమైందని అన్నారు. అలాంటి విద్యను ప్రభుత్వం నాశనం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన 6,100 పోస్టుల డిఎస్‌సిలో ఒక్క పిఇటి పోస్టు లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వ్యాయామ విద్య పూర్తిచేసిన సుమారు 70వేల మంది అభ్యర్థులు పోస్టుల భర్తీకోసం నాలుగున్నరేళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఒక్క పోస్టు కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం వీరికి అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య 400దాటిన పాఠశాలల్లో పిడితో పాటు ఒక పిఇటిని నియమించాలని తెలిపారు. నూతన విద్యావిధానం - 2020ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ విద్యను పాతాళానికి తొక్కేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కేవలం వ్యాయామ ఉపాధ్యాయులు లేకనే విఫలమైందని విమర్శించారు. పాఠశాలలు, ఉపాధ్యాయ పోస్టులు, తెలుగు మీడియాన్ని రద్దు చేసిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ యువత రద్దు చేస్తారని హెచ్చరించారు. టెట్, డిఎస్‌సి షెడ్యూల్ గందరగోళంగా ఉందన్నారు. ఉపాధ్యాయ పోస్టుల నియామకంలో అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జివో 117ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఇటి పోస్టుల భర్తీపై ప్రభుత్వం స్పందించకపోతే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ నాగేశ్వరరావు, నాయకులు కృష్ణకాంత్, కృష్ణ, పిఇటి అభ్యర్థులు పాల్గొన్నారు.

'డిఎస్‌సి' వయోపరిమితి పెంచాలి

- సిఎంకు కెవిపిఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావ్గ బ్యూరో

డిఎస్‌సి నియామకాల్లో అభ్యర్థుల వయోపరిమితిని పెంచాలని, పేద అభ్యర్థులకు ఉచిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒ.నల్లప్ప, అంద్ర మాల్యాద్రి శనివారం లేఖ రాశారు. రాష్ట్రంలో 30వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, నోటిఫికేషన్ కేవలం 6,100 పోస్టులకే ఇచ్చారని తెలిపారు. ఐదేళ్లుగా లక్షల మంది డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్టు ప్రభుత్వ నివేదికలు తెలియజేస్తున్నాయని తెలిపారు. సకాలంలో వీటిని భర్తీచేయకపోవడంతో అనేకమంది యువతీ యువకుల వయసు పెరిగి అర్హత కోల్పోయి నిరుద్యోగులుగా మారుతున్నారని వివరించారు. వీరిలో ఎక్కువమంది దళిత, గిరిజన, వెనుకబడిన బలహీన, మైనార్టీ తరగతులకు చెందినవారు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచడంతో కొత్తగా నియామకాలు లేవన్నారు. గతంలో సాధారణ అభ్యర్థులకు 47 ఏళ్లు, రిజర్వేషన్ అభ్యర్థులకు 52 ఏళ్ల వరకు అవకాశం ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు 44, 49 వరకే ఇచ్చారని వివరించారు. కాబట్టి వయోపరిమితిని పెంచాలని కోరారు. రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగులు ప్రైవేట్ సంస్థల వద్ద లక్షల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ పొందుతున్నారని తెలిపారు. చాలా మంది పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఉచిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆ దిశగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

ఆశాల డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వనున్నట్లు తెలిపిందన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి, మెరిట్ లిస్టును ప్రకటిస్తామని చెప్పారన్నారు. వీటితో పాటు పలు అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని అధికారులు తెలిపారని ఆశ వర్కర్స్ యూనియన్ నేతలు కె.పోశమ్మ, కె.ధనలక్ష్మి వెల్లడించారు. ఏ కారణంతోనైనా మరణించిన ఆశావర్కర్స్‌కు రూ.10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి రూ.60 వేలు ఇస్తామని కమిషనరు తెలిపారని, అందుకు తాము అంగీకరించలేదని, హర్యానాలో అమలువుతున్న విధంగా రూ.2 లక్షలు బెనిఫిట్స్ ఇవ్వాలని కోరినట్లు నేతలు తెలిపారు. ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని తాము కోరినట్లు, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కమిషనరు తెలిపినట్లు యూనియన్ నేతలు పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చాలని కోరామని, ఈ సమస్యను ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఎఎన్‌ఎమ్, జిఎన్‌ఎమ్ ట్రైనింగ్ పొందిన ఆశ వర్కర్స్‌కు ఖాళీల భర్తీ సందర్భంగా ఆశా వర్కర్లకు వెయిటేజీ ఇవ్వాలని తాము కోరినప్పటికీ ప్రభుత్వం అంగీకరించలేదన్నారు. ఈనెల 26న చేపట్టనున్న ఐటిడిఎ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

డిఎస్‌సిలో పిఇటి ఖాళీలు భర్తీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిరుద్యోగులందరికీ డిఎస్‌సి ద్వారా ఉద్యోగాలు ఇస్తే స్కూళ్లలో విద్యార్థులెంతమందో క్రీడాకారులుగా తయారయ్యే అవకాశముందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమమూ జయప్రదమవుతుందని వివరించారు. లేని యెడల 'ఆడుదాం - ఆంధ్రా' ఆర్భాటంగానే మిగిలిపోతుందని వివరించారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి డిఎస్‌సిలో వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టులు ప్రకటించి, భర్తీచేయాలని కోరారు.

లాంతరు, ఉట్టిని చూపి ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ తదితరులు

కొండవీడు ఫెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల్లో ఒకటైన కొండవీడులో రెండురోజులపాటు జరిగే కొండవీడు ఫెస్ట్-2024 శనివారం ప్రారంభమైంది. వేడుకలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి ఎ.శ్యాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ ప్రారంభించారు. ఫెస్ట్ సందర్భంగా ప్రచురించిన రెండు పుస్తకాలను ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆవిష్కరించారు. హెలికాప్టర్ రైడ్, పారా మోటార్ రైడ్, హార్స్ రైడ్, కియా కింగ్ బోటింగ్, చిల్డ్రన్స్ ప్లే ఎగ్జిబిషన్, ఫ్లవర్ షో, ఫోటో ఎగ్జిబిషన్, సైతిక శిల్ప ప్రదర్శన, రాక్ క్లైమ్బింగ్‌లో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వికటించిన ఇంజక్షన్

ఏడుగురు చిన్నారులకు అస్వస్థత

చిన్నారులను పరీక్షిస్తున్న వైద్యులు.

ప్రజాశక్తి- కలెక్టరేట్ (కృష్ణా)

ఇంజక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. జలుబు, దగ్గుతో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాలుగు సంవత్సరాల్లోపు తొమ్మిది మంది చిన్నారులు చికిత్స నిమిత్తం శుక్రవారం ఆస్పత్రికి వచ్చారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో వారికి అమాక్సిన్ పొటాషియం క్లావులనేట్ ఇంజక్షన్‌ను వేశారు. గంట తర్వాత చిన్నారులు అయాన్షి, యోషిత, నాగమణికంఠ, మహమ్మద్ రేహాన్, గాయత్రీ, వర్షిత, పార్థులకు విపరీతమైన జ్వరం రావడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఏడుగురు చిన్నారులకు ప్రత్యేక వైద్యం అందించారు. చిన్నారులు కోలుకున్న తర్వాత వారిని డిశ్చార్జి చేశారు. అస్వస్థతకు గురైన చిన్నారులను సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం, సిహెచ్ జయరావు, టిడిపి నాయకులు కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ పరామర్శించారు.

చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉంది : ఆస్పత్రి సూపరింటెండెండ్

మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏడు మంది చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ కుమార్ వెల్లడించారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో వారికి అమాక్సిన్ పొటాషియం క్లావులనేట్ ఇంజక్షన్‌ను వైద్యులు వేశారని, ఆ ఇంజక్షన్ సరైన మందు అని, కాల పరిమితి లోనిదేనని చెప్పారు. చిన్నారుల ఆరోగ్యం గురించి ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూపరింటెండెంట్ తెలిపారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కష్ణయ్య.

గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-పంగులూరు (బాపట్ల జిల్లా)

రాష్ట్రాల హక్కును హరిస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా పంగులూరులోని రోటరీ క్లబ్ భవనంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ.. దేశంలో ప్రతిఏటా కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందన్నారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందక దేశవ్యాప్తంగా నాలుగు లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.

బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6,400 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల బాధితులవుతున్న అన్ని వర్గాల ప్రజలూ సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు. కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతుసంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మిమ్స్ ఉద్యోగులు, కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న వై వెంకటేశ్వరరావు

మిమ్స్ ఉద్యోగుల హక్కులు కాలరాయడం తగదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వైవి

ప్రజాశక్తి-నెల్లిమర్ల

మిమ్స్ యాజమాన్యం ఆ సంస్థ ఉద్యోగులు, కార్మికుల హక్కులు కాలరాయడం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయనగరం జిల్లా నెల్లిమర్ల వద్ద మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసన శిబిరాన్ని వెంకటేశ్వర రావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన మిమ్స్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని కోరితే సస్పెండ్, బ్లాక్ మెయిల్ చేయడం వంటి కక్ష సాధింపు చర్యలకు దిగడం సరికాదన్నారు. ఉద్యోగులకు ఏడు డిఎలు చెల్లించలేదు సరికదా నాలుగేళ్ల నుంచి వేతన ఒప్పందం చేయకపోవడం దుర్మార్గమన్నారు. యాజమాన్యం మొండి వైఖరితో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే కార్మికశాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. యాజమాన్యం మొండి పట్టుదల వీడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించి మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతివ్వాలని కోరారు. శిబిరాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి రామ్మోహన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ వెంకటేష్, డి రాము, కెవిపిఎస్ నాయకులు ఆర్ ఆనంద్ తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. శిబిరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్య నారాయణ, మిమ్స్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టివి రమణ, సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

సైన్స్‌కు ప్రాధాన్యమిస్తేనే దేశాభివృద్ధి

పిల్లల్లో శాస్త్రీయ భావాల పట్ల ఆసక్తిని పెంచాలి

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో వక్తలు

శాస్త్రీయ దృక్పథం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

దేశం అభివృద్ధి చెందాలంటే పరిశోధనలు విస్తృతంగా జరగాలని, సైన్స్‌కు ప్రాధాన్యమివ్వడంతోపాటు శాస్త్రీయ విధానాలు అవసరమని పలువురు వక్తలు తెలిపారు. జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పల్నాడు జిల్లా యడ్లపాడు మండల కేంద్రంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం ప్రారంభమయ్యాయి. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అధ్యక్షతన జరిగిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ పిల్లల్లో మానవ విలువలు, విజ్ఞానం, సామాజిక స్పృహ వంటివి పెంపొందించాలని చెప్పారు. డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ..

సైన్స్, శాస్త్రీయ భావాల పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంపొందించడానికి సైన్స్ సంబరాలు ఉపయోగపడతాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పిల్లల ఆలోచనలను అణచివేస్తున్నారని, వారిలో ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. విజ్ఞానం, వికాసం, విహార యాత్రలు పెరగాలన్నారు. ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ సైన్స్‌ను జీవితానికి అన్వయించుకోవాలని తెలిపారు. సైన్స్ పరంగా దేశం అభివృద్ధి చెందితేనే సుస్థిరాభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎవివిఎస్.స్వామి, ప్రొఫెసర్ మాలకొండయ్య, ఇస్రో సైంటిస్ట్ బి.శ్రీనివాసరావు, ఇస్రో మాజీ సైంటిస్ట్ పి.జగదీష్‌చంద్రరెడ్డి, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్.ప్రసాద్, స్కూల్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ సృజన పాల్గొన్నారు.

ముగింపు దశకు చంద్రబాబు రాజకీయ జీవితం

- లక్ష్మీపార్వతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితం ముగింపునకు చేరిందని తెలుగు అకాడమి ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. గుంటూరులోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. 1999 నుంచి ఇప్పటి వరకు పలుమార్లు బిజెపితో పొత్తు పెట్టుకుని విడిపోయారని, సిద్ధాంతాలకు భిన్నంగా అవకాశవాద రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు త్వరలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బిజెపికి టిడిపిని హోల్‌సేల్‌గా అమ్మడానికి చంద్రబాబు సిద్ధపడుతున్నారని తెలిపారు. ఒకవైపు కాంగ్రెస్ నేతలతో సంబంధాలు కొనసాగిస్తూనే మరోవైపు బిజెపితో పొత్తుకు వెంపర్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తన కుమారుడు లోకేష్‌ను ప్రజలపై బలవంతంగా రుద్దడానికి ఎంతటికైనా దిగజారడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, కేసుల నుంచి బయటపడటానికి బిజెపితో కలవాలని ఆయన తాపత్రయపడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు ఎన్ని పార్టీలతో పొత్తుపెట్టుకున్నా వైసిపికి వచ్చే నష్టం ఏమీ లేదన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న బిజెపి, వైసిపి, టిడిపి

మూడు రాజధానుల పేరిట ఆర్భాటం చివరకు రాజధాని లేకుండా చేశారు : షర్మిల

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ములగపూడిలో మాట్లాడుతున్న షర్మిల

ప్రజాశక్తి - చింతపల్లి, నర్సీపట్నం టౌన్ విలేకరులు

రాష్ట్ర ప్రజలను బిజెపి, వైసిపి, టిడిపిలు మభ్యపెడుతున్నాయని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల విమర్శించారు. అల్లూరి జిల్లా చింతపల్లిలోనూ, అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ములగపూడి గ్రామంలోనూ శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో షర్మిల మాట్లాడుతూ.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మూడు రాజధానులు అంటూ ఆర్భాటం చేసి చివరకు ఒక్క రాజధానీ కూడా లేకుండా చేశారని విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే 25 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తానని చెప్పి ఎన్నికలకు ముందు 6 వేల పోస్టులతో సరిపెట్టారన్నారు. మెగా డిఎస్‌సి పేరు చెప్పి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో నేటికీ ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నియంతల పాలనకు పాతరేయాలని ప్రజలను కోరారు. జగన్, చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బిజెపి నేతల కాళ్లు మొక్కడానికి సమయం వెచ్చించడం సిగ్గుచేటన్నారు. ప్రజల పక్షాన లేనివారిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేస్తామని, ఎపికి ప్రత్యేక హోదా వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయా చోట్ల జరిగిన సభల్లో మాజీ కేంద్ర మంత్రులు జెడి.శీలం, ఎం.పల్లంరాజు, మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి పాల్గొన్నారు.

షర్మిల కాబట్టి బాపట్ల దాటగలిగారు..

- వేరే వాళ్లయితే పరిణామాలు తీవ్రంగా ఉండేవి..
- బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల అడ్డగోలు ఆరోపణలు చేశారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మండిపడ్డారు. తమపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల వైఎస్ కుమార్తె కావడం వల్లే బాపట్ల దాటనిచ్చామని, మరో నేత అయితే పట్టణం దాటేవారు కాదన్నారు. బాపట్ల జిల్లాలోని వైసిపి కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 7న బాపట్లలో షర్మిల చేసిన వ్యాఖ్యలను కోన ఖండించారు. బాపట్ల అభివద్ధి గురించి షర్మిలకు ఏం తెలుసని మాట్లాడారో సమాధానం చెప్పాలన్నారు.

తెలుగుదేశం వాళ్లు ఇచ్చిన స్క్రిప్ట్ చదివి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిజం తెలుసుకొని షర్మిల మాట్లాడాలని సూచించారు. పెయిడ్ ఆర్టిస్టులు ఎంతమంది వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైసిపిని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మరని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నారాయణరెడ్డి, రాఘవరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, గవిని కష్ణమూర్తి, మాల్యాద్రి, జోగిరాజా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అధ్యయనంతోనే నైపుణ్యత

- సామాజిక స్పృహ, నైతిక విలువలు పెంపొందించుకోవాలి
- యువ న్యాయవాదులకు సుప్రీంకోర్టు జడ్జిల ఉద్బోధ

'ఇంపార్టెన్సు ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్' అన్న అంశంపైన ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు జడ్జి ఆశానుద్దీన్ అమానుల్లా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

న్యాయవాద వృత్తిలో రాణించాలంటే నిరంతర అధ్యయనం ద్వారానే నైపుణ్యత సాధించగలరని యువ న్యాయవాదులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఉద్బోధించారు. అనంతపురం లోని జెఎన్‌టియు ఆడిటోరియంలో యువ న్యాయవాదులకు శిక్షణ తరగతులు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఎస్‌విఎన్.భట్టి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మూడు సెషన్లుగా జరిగిన ఈ శిక్షణ తరగతుల్లో 'ఇంపార్టెన్సు ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్' అనే అంశంపై ఆశానుద్దీన్ అమానుల్లా ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలో ఉన్న వారు నైతిక విలువలను పాటించాలని సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు వేర్వేరు కాదన్నారు. ఇద్దరూ కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. సామాజిక స్పృహతోపాటు నైతిక విలువలను పాటించాలని సూచించారు. 'ఎఫెక్టివ్ కోర్టు రూమ్ అడ్వొకసి' అనే అంశంపై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రసంగిస్తూ.. న్యాయవాద వృత్తిలో రాణించాలంటే అధ్యయం ఎంతో అవసరమన్నారు. కట్ అండ్ పేస్ట్ విధానం సరికాదని హితవుపలికారు. పూర్వపు కేసుల్లో తీర్పులకు సంబంధించిన అంశాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. నిరంతరం అధ్యయనంతోనే వృత్తి నైపుణ్యత పెరుగుతుందని తెలిపారు. 'రూల్ ఆఫ్ లా అండ్ రోల్ ఆఫ్ అడ్వకేట్స్ ఇన్ బిల్డింగ్ ప్రాస్పరస్ భారత్' అన్న అంశంపై ఎస్‌విఎన్.భట్టి మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశం సుసంపన్నంగా వర్ధిల్లాలి అంటే చట్టం అందరికీ సమానం అన్న భావన కలగాల్సిన అవసరముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎపి హైకోర్టు న్యాయమూర్తులు ఆకుల వెంకట శేషసాయి, వి.దుర్గాప్రసాద్‌రావు, సురేష్‌రెడ్డి, కె.మన్మథరావు, కె.శ్రీనివాసరెడ్డి, శ్యామసుందర్, చెన్నై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ ఛైర్మన్ అండ్ అడ్వకేట్ ఎస్.ప్రభాకరన్, ఎపి స్టేట్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు, కె.రామజగదీశ్వరరావు, అనంతపురం జిల్లా జడ్జి జి.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షేక్‌సాబీ, దామెర్ల రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నా అతిథులు,నిర్వాహకులు,

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

- గోదావరి బాలోత్సవం ప్రారంభ సభలో జెసి తేజ్‌భరత్
- విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి : ఎమ్మెల్సీ ఐవి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చారిత్రక రాజమహేంద్రవరంలో జరుగుతున్న గోదావరి బాలోత్సవంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ కోరారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు జరిగే గోదావరి బాలోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. తొలుత దామెర్ల రామారావు, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటాలకు అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలోత్సవం అసోసియేట్ అధ్యక్షులు వివిఎస్.కష్ణకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో జెసి మాట్లాడారు. పిల్లల్లో దాగియున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి) మాట్లాడుతూ పిల్లలు విద్యతోపాటు, క్రీడలు, సాంస్కృతిక రంగంలోనూ రాణించాలన్నారు. పిల్లల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న గోదావరి బాలోత్సవంలో విద్యార్థుల తల్లీదండ్రులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కొత్తగూడెం చిల్డ్రన్ క్లబ్ అధ్యక్షులు వాసిరెడ్డి రమేష్‌బాబు, తిరుమల విద్యా సంస్థల అధినేత, గోదావరి బాలోత్సవం అధ్యక్షులు నున్నా తిరుమలరావు, అమరావతి బాలోత్సవం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు అరుణకుమారి, గోదావరి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి పిఎస్ఎన్.రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తులసి పాల్గొన్నారు.

పెరిగిన విదేశీ మారకం నిల్వలు

న్యూఢిల్లీ : భారత విదేశీ మారకం నిల్వల్లో పెరుగుదల నమోదయ్యింది. ఫిబ్రవరి 2తో ముగిసిన వారంలో 5.736 బిలియన్ డాలర్లు పెరిగి రికార్డు స్థాయిలో 622.469 బిలియన్లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. భారత విదేశీ మారక నిల్వలలో అతిపెద్ద వాటా విదేశీ కరెన్సీ ఆస్తులు కాగా.. ఇది 5.186 బిలియన్ డాలర్లు పెరిగి 551.331 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. బంగారం నిల్వలు 680 మిలియన్ డాలర్లు పెరిగి 48బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 అక్టోబర్‌లో భారత విదేశీ మారక నిల్వలు గరిష్ఠ స్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరుకోగా... ఆ తర్వాత కాలంలో దిగుమతుల వ్యయం పెరగడంతో 2022లో మారక నిల్వలు గణనీయంగా తగ్గాయి. తాజాగా పెరుగుదల కనబడటం విశేషం.

పేటియంకు 42 శాతం వ్యాపారులు గుడ్‌బై

న్యూఢిల్లీ : పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ విధించిన ఆంక్షలు ఆ సంస్థను అగాథంలోకి పడేస్తోంది. ముఖ్యంగా పేటియం మొబైల్ పేమెంట్ యాప్‌కు 42 శాతం మంది వ్యాపారులు గుడ్‌బై చెప్పారని రిపోర్టులు వస్తోన్నాయి. దేశంలోని కిరాణా స్టోర్లలో దాదాపు సగం పేటియంకు దూరమయ్యాయని, 42 శాతం కిరాణా వ్యాపారులు పేటియంకు బదులుగా ఇతర చెల్లింపు యాప్‌లను ఉపయోగిస్తున్నారని తమ సర్వేలో తేలిందని కిరాణ క్లబ్ తెలిపింది.

అంతేగాక 68 శాతం కిరాణా వ్యాపారులో పేటియంపై నమ్మకం సన్నగిల్లినట్లు, ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా వినియోగదారులు ఇతర మొబైల్ చెల్లింపు యాప్‌లను ఎంచుకుంటున్నారని కిరాణ క్లబ్ సిఇఒ అన్షుల్ గుప్తా పేర్కొన్నారు.

12 నుంచి పసిడి బాండ్ల జారీ

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ మరోమారు పసిడి బాండ్లను జారీ చేయనుంది. ఫిబ్రవరి 12 నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుందని ఆర్‌బిఐ వెల్లడించింది. ఒక్కో గ్రాము ధరను రూ.6,263గా నిర్ణయించినట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఇప్పటి వరకు జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను జారీ చేశారు. నాలుగో విడతలో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తున్నారు. దీంతో ఒక్కో గ్రాము రూ.6,213కు లభించనుంది. కనీసం ఒక్క గ్రాము ఒక యూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

ఈ బాండ్ పీరియడ్ 8 ఏళ్లు ముగిసిన తర్వాత అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగడానికి వీలుంది. అన్ని బ్యాంక్‌లు, తపాళ శాఖ, స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఆర్‌బిఐ సహా పలు విత్త సంస్థల్లో పసిడి బాండ్లను కొనుగోలు చేయడానికి వీలుంది.

సంపాదకీయం

అక్కచెల్లెమ్మల పోరాటం

ఆకాశంలో సగం..అవనిలో సగం...అనంతకోటి నక్షత్రాల్లో సగం అని అనేక ఉపమానాలు చెప్తాం...అవని అంతా పరివ్యాప్తమైన మహిళల గురించి. కుటుంబం కోసం వారు చేసే త్యాగం, కష్టం నిరుపమానం. మార్పు కోసం జరిగే పోరాటాల్లో, ప్రపంచ గతిని మార్చిన విప్లవాల్లో.. ఆమె పాత్ర అనంతం. ఆమె లేనిదే ఇంటా బయటా ఒక్క రోజూ గడవదు. ఆమె శ్రమ లేనిదే ఒక్క పనీ జరగదు. ఆమె చెమట చిందనిదే చెట్టు, చెలక పండదు. 'నేను చెమట బిందువుని/ కండల కొండల్లో ఉదయించే లోక బంధువుని/ గుండెలతో నాకు దోస్తీ/ నేనుండేది బాధల బస్తీ' అంటారు శేషేంద్ర శర్మ. వీధులు శుభ్రపరిచే మున్సిపల్ కార్మికులు, ఇల్లిల్లు తిరిగి ప్రజల ఆరోగ్య సమాచారాన్ని వాకబు చేసే ఆశాలు, చిన్నారుల ఆలనాపాలనా చూసే అంగన్వాడీల నుంచి ఉన్నత పదవుల్లో వుండే మహిళల వరకు అందరూ అభివృద్ధిలో భాగస్వాములే. వారి శ్రమ, తెలివి, తెగువ లేనిదే ప్రగతి చక్రం ముందుకెళ్ళదు. ఈ చిరుద్యోగుల వేతనాల్లో వ్యత్యాసం, జెండర్ వివక్ష మానవ చరితకే అవమానకరం. సమాన పనికి సమాన వేతనం వారి హక్కు. 'స్త్రీల హక్కులను ఉల్లంఘించడం అంటే మానవతావాద హక్కులను ఉల్లంఘించడమే' అంటాడు ప్రముఖ నాటక రచయిత ఇబ్సెన్. శ్రమకు తగ్గ ఫలితాన్ని డిమాండ్ చేయడం వారి హక్కు.

గ్రామాల్లో అన్నీ తామై సేవలందిస్తున్న ఆశాలు, అంగన్వాడీల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. నెల జీతం వస్తే తప్ప పూట గడవని వీరికి ఇచ్చే అరకొర వేతనాలు కూడా సమయానికి రావు. పరిపాలనలో ఏ ప్రభుత్వం ఉన్నా ఈ స్కీమ్ వర్కర్ల బతుకుల్లో ఎలాంటి మార్పు ఉండట్లేదనేది అనుభవైక సత్యం. అమ్మ కడుపులోని బిడ్డ మొదలు అవ్వ వరకు అందరికీ ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మాట తప్పం-మడమ తిప్పం అని, అక్కచెల్లెమ్మల సాధికారతే లక్ష్యమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం...అదే అక్క చెల్లెమ్మలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నది. కనీస వేతనం, సెలవులు, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు వంటి కనీస అవసరాలను డిమాండ్ చేసినా పట్టించుకోవడంలేదు. 'నా దేశంలోనే నా గొంతు పరాయిదయిపోయింది. ఇక్కడ నేను అరచిన అరుపు ఆకాశంలోకి వెళ్లి ఎక్కడో ఇరుక్కుపోతుంది. తిరిగి రానే రాదు' అంటారు గుంటూరు శేషేంద్ర శర్మ. నెలకు రూ.10 వేల లోపు ఆదాయం ఉన్న అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...ఆశాలకు, అంగన్‌వాడీలకు మాత్రం అమలు చెయ్యటంలేదు. అంతకు ముందున్న తెల్ల కార్డులతోపాటు వారి కుటుంబ సభ్యులకు అందే పెన్షన్లను సైతం రద్దు చేస్తున్నారు. ఏమంటే... మీరు ప్రభుత్వోద్యోగులు అంటున్నారు. కాని, ప్రభుత్వోద్యోగులకుండే ఏ బెనిఫిట్లు వారికి ఇవ్వడం లేదు. 'మా మొర ఆలకించండి మహాప్రభో..' అని రోడ్డెక్కినాకే సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు.

నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో మహిళల శ్రమ పాత్ర, శ్రమ దోపిడీ మరింత పెరిగింది. దానికి అతి పెద్ద ఉదాహరణ-ఆశాలు, అంగన్వాడీలే. మహిళలకు వైద్యసేవలు అందించడానికి ఆశాలు రాత్రి పగలు తేడా లేకుండా ఇల్లిల్లూ తిరుగుతుంటారు. కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్లుగా నిలబడి తమ ప్రాణాలకు తెగించి పోరాడిన ఈ మహిళామ తల్లులను అన్ని ప్రభుత్వాలూ చులకన భావంతోనే చూస్తున్నాయి. గుర్రాలతో తొక్కించినా, వాటర్ కెనాన్‌లు ప్రయోగించినా వెరవని యోధలు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు. నిరంతరం ప్రజలతో మమేకమౌతూ-ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో తలమునకలవుతున్న ఈ చిరుద్యోగుల కనీస డిమాండ్లను తీర్చడం ప్రభుత్వ ధర్మం. వీరి పట్ల అవమానకరంగా వ్యవహరించడం విజ్ఞత కాదు. 'నీ అహంకారానికి మా సహనం సలాం అన్నంతవరకే/ నీ అధికారానికి బానిసలమై మేము గులాం అన్నంతవరకే/ ఒక్కసారి తిరగబడితే నీవు తట్టుకోలేవు' అంటారో కవి. స్పందించని పాలకులపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం ఉగ్రరూపం దాల్చితే-తట్టుకోవడం ఎవరివల్లా కాదు. ఇప్పటికైనా వారి వేదనను, అసంతృప్తిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. 'ఎఱుకలేని దొరల నెన్నాళ్లు కొలిచిన/ బ్రతుకు లేదు వట్టి భ్రాంతిగాని' అన్న తెలివిడి ప్రజలకు వచ్చిన తెల్లారే ఏ ప్రభుత్వానికైనా చెల్లుచీటి రాసేస్తారు.

మహనీయుల మాట

జీవించు నీ జీవితం.
సాధించు నీ ఆశయం.
తల వంచావా అపజయమే.
ఎదిరించావా విజయం నీదే.

- శ్రీశ్రీ

బిజెపి చెలగాటంలో తెలుగు రాష్ట్రాలు

ప్రస్తుతం

తెలకపల్లి రవి

2024 ఎన్నికల సర్వేలతో దేశమంతా ఉత్కంఠ పెరుగుతున్నవేళ తెలుగు రాష్ట్రాల పరిస్థితి మరింత వేడెక్కుతున్నది. ఎ.పి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయనకన్నా ముందు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలు చేసి వచ్చారు. జగన్ ప్రధాని మోడీని కలిస్తే చంద్రబాబు హోం మంత్రి అమిత్‌షాను కలవడం పెద్ద సంచలనంగా ప్రచారమైంది. ఈ రెండు పర్యటనలపై వారి వారి హడావుడి తప్ప అవతలివైపు నుంచి ఎలాంటి అధికారిక స్పందనలు రాలేదు. ఇక తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బిఆర్‌ఎస్‌పై ప్రత్యేకించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై రోజూ నిప్పులు కక్కుతుంటే మధ్యలో బిజెపి ఉభయులపై అస్త్రాలు సంధిస్తున్నది. ప్రభుత్వం కూలిపోతుందని బిఆర్‌ఎస్ మాట్లాడుతుంటే ఆ పార్టీనే కూలిపోతుందని కాంగ్రెస్ వ్యాఖ్యానిస్తున్నది. ఎ.పి లో పార్టీల ఎంఎల్‌ఎలు, ఎంపిలు అటూ ఇటూ మారుతుంటే తెలంగాణలో కాంగ్రెస్ బిఆర్‌ఎస్ నుంచి ఒక ఎంపీని చేర్చుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవడం రేవంత్‌కు అనివార్యమైన అవసరమనే భావన బలంగా వ్యాపిస్తుంటే ఎ.పి లో చంద్రబాబు నాయుడుకు ఇది ఆఖరి పరీక్ష అన్న వాతావరణం నెలకొన్నది. మరోవైపు జగన్ ప్రజల్లో పెరిగిన అసంతృప్తి అధిగమించి మరోసారి గద్దె కాపాడు కోవడమెలాగనే వ్యూహాల్లో మునిగివున్నారు. చంద్రబాబు 'రా కదిలిరా...' అంటూ సభలు పెడుతుంటే జగన్ 'సిద్ధం' సభలతో యుద్ధం ప్రకటిస్తున్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్న జనసేనాని పవన్ కళ్యాణ్ శాసనసభలోకి ప్రవేశించడమే లక్ష్యంగా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పీఠం స్వీకరించిన వైఎస్ షర్మిల బిజెపి మత రాజకీయాలను ఖండిస్తున్నా అన్నయ్యతో తనకున్న కుటుంబ విభేదాలపై చేసిన వ్యాఖ్యలతోనే విస్తృత ప్రచారం పొందుతున్నారు. వీటికి తోడు రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా ప్రాజెక్టుల నిర్వహణ రాజకీయంగా కెసిఆర్ జగన్ స్నేహం, తెలుగుదేశం రేవంత్ మంత్రుల మధ్య మైత్రి వంటివి అదనపు అంశాలుగా తయారైనాయి. వీటన్నిటి మధ్యనా వెలువడుతున్న వివిధ సర్వేలు రకరకాల అంచనాలతో ప్రజలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

చంద్రబాబు విన్యాసాలు, జగన్ సంబంధాలు

బిజెపితో మళ్లీ జట్టు కట్టడం, దాని నాయకత్వంలో చేరడం కోసం చంద్రబాబు నాయుడు చాలా కాలంగా తలుపులు తెరుచుకుని కూచునే వున్నారు. 2018లో ఎన్నికల ముందు ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీకి ఒప్పుకున్న చంద్రబాబు చివరలో బిజెపి నుంచి విడిపోవడం, ఎన్‌డిఎ నుంచి బయటకు రావడం కేవలం ప్రజలను నమ్మించడానికేనని అందరికీ తెలుసు. అందుకే ఆ క్రీడలు ఆయన ఓటమిని ఆపలేకపోయాయి. ఎన్నికల అనంతరం ఎన్నడూ ఆయన గానీ ఆ పార్టీ గాని బిజెపిపై పల్లెత్తు విమర్శ చేయలేదు. ఇక ప్యాకేజీని పాచిపోయిన లడ్డుగా అభివర్ణించి ఎన్నికల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకుని చేగువేరా బొమ్మతో ఊరేగిన పవన్ కళ్యాణ్ ఫలితాల తర్వాత నేరుగా బిజెపి కూటమిలో దూరడమే గాక నేరుగా సంఘ పరివార్ భావజాలాన్ని కీర్తించడం మొదలుపెట్టారు. మోడీ, అమిత్‌షాలే అద్భుత నాయకులుగా అనుక్షణం విధేయత ప్రకటిస్తూ వచ్చారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా చూడాలని అందుకు అందరనీ కలుపుతానని టిడిపితో పొత్తు పెట్టుకున్నారు. ఈ ఉభయులు కూడా రాష్ట్ర సమస్యలపై కేంద్రం నుంచి సాధించుకోవలసినవి వదలిపెట్టి కేవలం రాష్ట్ర ప్రభుత్వమే తప్పు చేస్తుందన్న పాట ఎత్తుకున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్ కూడా రాష్ట్రానికి రావలసిన ఆర్థిక సహాయం, విభజన సమస్యల కోసం పట్టుపట్టవలసింది పోయి మోడీకి వంత పాడటం విధానంగా చేసుకున్నారు. ఆయనకు పూర్తి మెజార్టీ వుంది గనక మనమేం చేయలేమని చేతులెత్తేశారు. ఈ విధంగా మూడు ప్రాంతీయ పార్టీలూ మోడీ ప్రదక్షిణాలలో మునిగితేలడంతో ఎ.పి ప్రయోజనాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. జగన్ తన మీదున్న కేసుల కారణంగా మోడీకి లొంగిపోయారని అందరూ భావిస్తూ వచ్చారు. అయితే గత ఏడాది చివరలో చంద్రబాబును కూడా జగన్ ప్రభుత్వం అనేక కేసులలో కోర్టుకెక్కించడంతో ఆయన కూడా అదే స్థితిలో పడిపోయారనే భావం ప్రజల్లో వచ్చింది. అంతేగాని దేశంలో మతతత్వ రాజకీయాలు, రాష్ట్రాల హక్కులపై దాడి, వనరుల కోత, పౌర హక్కులపై భావ ప్రకటనా స్వేచ్ఛపై వేటు వేయడం వంటి రాజకీయ అంశాలేవీ ఈ మూడు పార్టీల ఎజెండాలో లేకపోగా పరస్పర దూషణలే సర్వస్వంగా రాష్ట్ర వ్యవహారాలు నడిచాయి. రాష్ట్రానికి విభజన హామీలు నెరవేర్చని కేంద్రం కొత్తగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వంటి దారుణాలకు తెగబడింది. అమరావతి రాజధానికి నాలుగు పైసలు విదిల్చి చేతులు దులుపుకుంది. పోలవరం నత్తనడకకూ ఆటంకాలు కల్పించింది. ఇక రెవెన్యూ లోటు భర్తీ వెవనకబడిన ప్రాంతాల నిధులు వంటివి ఎండమావు లయ్యాయి. ఇంత జరుగుతున్నా మూడు పార్టీలు పోటీపడ మోడీని మోశాయి తప్ప నిలదీసింది లేదు. వైసిపి, టిడిపి పార్లమెంటులో పోటీపడి కేంద్రానికి అనుకూలంగా ఓటు వేస్తూవచ్చాయి. అదనంగా తెలుగుదేశం అధినేత పొత్తు కోసం తలకిందులుగా తపస్సు చేసినంత పనిచేశారు.

బలంలేని బిజెపికి దాసోహం

బిజెపికి నిజానికి గత ఎన్నికల్లో 0.96 శాతం అంటే ఒక శాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయి. అదే నోటాకు 1.5 శాతం ఓట్లు వచ్చాయి. అలాంటి బిజెపితో పొత్తు ఎందుకంటే ఎన్నికలు సజావుగా జరిపించుకోవడానికి ఓట్లు వేయించుకోవడానికి అని సమర్థన వినిపిస్తున్నారు. జగన్‌ను గద్దె దించాలంటే ఇదే మార్గమని టిడిపి, జనసేన అదేపనిగా వాదించాయి. వాస్తవానికి ఈ రెండు పార్టీలు 2014లోనూ బజెపితో కలసి పనిచేశాయి. కాకుంటే అప్పటికి మోడీ ప్రధాని కారు. జనసేన ఎన్నికల్లో పోటీ కూడా లేకుండా బలపర్చింది. 1996లో 13 రోజుల్లో దిగిపోవలసి వచ్చిన వాజ్‌పేయి సర్కారు 1998లో కొనసాగ గలిగిందంటే టిడిపి ప్లేటు ఫిరాయించి ఆ పంచన చేరడమే కారణం. ఆ విధంగా దేశంలో బిజెపి సర్కారు రావడానికి దక్షిణ భారతంలో కాలూనడానికి తొలి కారకుడు చంద్రబాబే. అప్పుడు జగన్ కాదు కదా, వాళ్ల నాన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా అధికారంలో లేరు. కనుక చంద్రబాబుకు సంబంధించినంతవరకూ అధికారంలోకి రావడం తప్ప మరో విధానమేదీ లేదు. అందుకోసం ఎవరితోనైనా కలవడానికి ఆయన సిద్ధమే. ఈ కారణంగానే యు టర్న్ ముద్ర పడింది. ఈ విషయంలో ఆయనతో పోటీ పడగలిగింది బీహార్ సి.ఎం నితీశ్ కుమార్ ఒక్కరే! ఇక మోడీని కలసి రాజకీయం మొదలెట్టిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని అనుక్షణం పొగిడి పరవశిస్తుంటారు. కనుకనే ఉభయులూ తొలి ఎన్‌డిఎలోనే సభ్యులయ్యారు. తర్వాత కొన్నిసార్లు అటూ ఇటూ తిరిగినా మళ్లీ ఆ గూటికే చేరారు. వైసిపి విషయానికి వస్తే కేంద్రంతో సత్సంబంధాలు అనే మంత్రమే వినిపిస్తుంది. 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తేవడం వంటి గొప్పలు అధికారంలోకి వచ్చాక ఆవిరైపోయాయి. ఏతావాతా ఎ.పి కాస్త బిజెపి గా మార్చేందుకు కారకులైనారు. తానుగా ఆ పార్టీ ఒక్క స్థానం కూడా గెలవలేకపోయినా దాంతో పొత్తు పెట్టుకోవడం తమ విద్యుక్త ధర్మమైనట్టు, దాంతో గెలుపు గ్యారంటీ అయినట్టు రెచ్చిపోతున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ అదో జైత్రయాత్రగా చిత్రిస్తుంది అనుకూల మీడియా. బాబు అరెస్టు తర్వాత లోకేశ్ ఢిల్లీలో పడిగాపులు కాసిన తీరు దేశమంతా చూసింది. కనక ఈ పొత్తు రాజకీయ వర్గాలకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదు. బాబు చర్చల తర్వాత ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసిన జగన్ రాష్ట్ర సమస్యలతో పాటు రాజకీయాలు కూడా చర్చించి వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా టిడిపి గతంలోనూ ఇప్పుడూ కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నదనేది వైసిపి ప్రధాన ఆరోపణ. షర్మిల వెనక కూడా టిడిపియే వుందంటారు. ఇవన్నీ వారి అభియోగాలు. మీకు వ్యతిరేకమైన కాంగ్రెస్‌ను తెలంగాణలో, ఎ.పి లో టిడిపి పరోక్షంగా ఎగదోస్తున్నదని జగన్ ఫిర్యాదు చేస్తే క్రైస్తవాన్ని అనుసరించే జగన్ హిందూత్వ వ్యతిరేకి అన్నది టిడిపి సంకేతం. ఇవి బిజెపికి తెలియనివని వీరి భ్రమ. అన్నీ తెలిసినా అవకాశవాదంతోనూ అవతలివారిని దెబ్బతీయడం కోసమూ బిజెపి ద్వంద్వ క్రీడ ఆడుతుందనేది అసలు విషయం. అది తెలిసీ తమ జుట్టుతోపాటు రాష్ట్ర భవిష్యత్తును కూడా మోడీ ముందు సమర్పణం చేయడం రాజకీయ దివాళాకోరుతనం. నిజం చెప్పాలంటే టిడిపితో జరిగిన చర్చలను బిజెపి అధికారికంగా ధృవీకరించడం లేదు కూడా. వారే వెళ్లారు వచ్చారన్న రీతిలో అమిత్ షా మాట్లాడుతున్నారు. టిడిపి లోనే ఒక వర్గం బలంగా వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు మాత్రం చివరి ఛాన్సు బిజెపి తో చేతులు కలపడానికే నిర్ణయించుకున్నారు.

> కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తేవడం వంటి గొప్పలు వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆవిరైపోయాయి. ఏతావాతా ఇద్దరూ ఎ.పి కాస్త బిజెపి గా మార్చేందుకు కారకులైనారు. తానుగా ఆ పార్టీ ఒక్క స్థానం కూడా గెలవలేకపోయినా దాంతో పొత్తు పెట్టుకోవడం తమ విద్యుక్త ధర్మమైనట్టు, దాంతో గెలుపు గ్యారంటీ అయినట్టు రెచ్చిపోతున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ అదో జైత్రయాత్రగా చిత్రిస్తుంది అనుకూల మీడియా. బాబు చర్చల తర్వాత ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసిన జగన్ రాష్ట్ర సమస్యలతో పాటు రాజకీయాలు కూడా చర్చించి వచ్చారు. మీకు వ్యతిరేకమైన కాంగ్రెస్‌ను తెలంగాణలో ఎ.పి లో టిడిపి పరోక్షంగా ఎగదోస్తున్నదని జగన్ ఫిర్యాదు చేస్తే క్రైస్తవాన్ని అనుసరించే జగన్ హిందూత్వ వ్యతిరేకి అన్నది టిడిపి సంకేతం. ఇవి బిజెపికి తెలియనివని వీరి భ్రమ. అన్నీ తెలిసినా అవకాశవాదంతోనూ అవతలివారిని దెబ్బతీయడం కోసమూ బిజెపి ద్వంద్వ క్రీడ ఆడుతుందనేది అసలు విషయం. అది తెలిసీ తమ జుట్టుతోపాటు రాష్ట్ర భవిష్యత్తును కూడా మోడీ ముందు సమర్పణం చేయడం రాజకీయ దివాళాకోరుతనం.

ఎ.పి, తెలంగాణ భవిష్యత్తు చిత్రం

తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్య ఇదే విధంగా బిజెపి రాజకీయం నడిపిస్తున్నది. పరస్పర వివాదాలే ముఖ్యమన్నట్టు వ్యవహరిస్తున్న ఆ రెండు పార్టీలూ బిజెపి ముప్పును విస్మరిస్తున్నాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రి గనక రేవంత్ రెడ్డి అప్పుడప్పుడు బిజెపి పేరు ప్రస్తావిస్తున్నా దాడి మొత్తం బిఆర్‌ఎస్ పైనే. ఇక ఆ మధ్య బిజెపిని చీల్చిచెండాడిన ఆ పార్టీ కూడా ఇప్పుడు పూర్తిగా కాంగ్రెస్‌పైనే గురిపెట్టింది. కొన్నిసార్లు బిజెపి భాష కూడా మాట్లాడుతున్నది. కాంగ్రెస్ కూడా బిజెపి వ్యతిరేకంగా రాజకీయ పోరాటం ప్రధానమన్నట్టు వ్యవహరిస్తున్న సంకేతాలు లేవు. ఎన్నికల్లోనూ ఇతరత్రా వామపక్షాలతో కలసి పోరాడదామంటున్న రేవంత్ రెడ్డి ఆచరణలో చర్యలు చేపట్టవలసే వుంది. మళ్లీ ఎ.పి కి వస్తే టిడిపి, జనసేన, వామపక్షాలు కలిస్తే బావుంటుందని ఆశలు వెలిబుచ్చిన సిపిఐ కూడా వాస్తవాలు చూశాక దూరం కావడం అనివార్యమైంది. ఈ మూడు పార్టీల కూటమి టిడిపికి మరణశాసనం అని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు విమర్శించాయంటే ఆశ్చర్యం లేదు. దీంతో కేవలం వైసిపి, టిడిపి మధ్యనే గిరిటీలు కొడుతున్న ఎ.పి రాజకీయ రంగంలో గుణాత్మకమైన మార్పు వచ్చిందని చెప్పాలి. నిజానికి ఈ వారం ఢిల్లీలో ఈ శక్తులే విశాఖ ఉక్కుపై, ప్రత్యేక హోదాపై పోరాటం ప్రారంభించాయి కూడా. ఈ క్రమంలోనే వైసిపి, టిడిపి, జనసేన గాక ఇతర లౌకిక పార్టీలను సంఘాలను కలుపుకుని పోరాడాలని కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిర్ణయించాయి. బిజెపి, టిడిపి కూటమిని ఓడించేందుకు, ప్రజా వ్యతిరేక వైసిపి సర్కారుపై పోరాడేందుకు 20వ తేదీన సదస్సు జరుపుతున్నాయి. ఈ ప్రయత్నాలన్నీ ఫలప్రదం కావాలనీ, ఎ.పి ప్రయోజనాలు సాధించేవరకూ పోరాటం కొనసాగాలనీ ఆశిద్దాం. ఎన్నికలలో వైసిపి, టిడిపి, బిజెపి, జనసేనలకు తగిన పాఠం చెబితేనే అది సాధ్యమవుతుంది. తెలంగాణలోనూ ప్రజల తీర్పు సార్థకం కావాలంటే కాంగ్రెస్ పార్టీ మరింత సమగ్రమైన విధానంతో లౌకిక శక్తుల వేదికను కూడగట్టవలసి వుంటుంది. ★

నిజం..నిజం...డార్విన్ సిద్ధాంతం

సందర్భం

కట్టా సత్యప్రసాద్

> ఇంత వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఆ సిద్ధాంతం అసలు ఏం చెప్పింది? సైన్సులో ఏ ఒక్క సిద్ధాంతమూ చవిచూడని శతృత్వం దీనిపైనే ఎందుకు? దగ్గర సంబంధం ఉండే జాతుల నుండి కొత్త జాతులు ఆవిర్భవిస్తాయని చెప్పింది. జీవించే క్రమంలో నెలకొన్న పరిస్థితులతో సరిపెట్టుకుంటూ జీవులు మార్పు చెందుతాయనీ, ఆ మార్పులు దీర్ఘ కాలంలో కొత్త జాతి ఏర్పడటానికి దోహదం చేస్తాయనీ చెప్పాడు. ఇందులో ప్రకృతి ఎంపిక (నేచురల్ సెలక్షన్) కీలకంగా పనిజేస్తుందని సూత్రీకరించాడు. దీనిలో ఏ అతీత శక్తుల ప్రమేయం అవసరం ఉండదనీ, ఇది కేవలం భౌతిక ప్రక్రియ మాత్రమేననీ, ఆధారాలతో తేల్చి చెప్పాడు.



డార్విన్ జీవపరిణామ సిద్ధాంతమంటే ఎందుకింత వ్యతిరేకత? ఉండదా మరి? అనాదిగా నిర్మించుకున్న సౌధాలు కుప్పకూలుతుంటే! యుగాలుగా చలాయిస్తున్న ఆధిపత్యానికి బీటలు వారుతుంటే! ఉండదా మరి అక్కసు! అదేమిటి? డార్విన్ సిద్ధాంతం వెలుగు చూసీచూడక ముందే ఎందుకంత ఉలికిపాటు? ఎప్పుడో పందొమ్మిదో శతాబ్దపు 30వ దశకంలో బీగిల్ నౌకపై ప్రకృతి పరిశీలకుడుగా సేకరించిన ఆధారాలతో 1859లో 'జాతుల పుట్టుక' పుస్తకం రాశాడు. అందులోనే జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విడుదలైన తొలి రోజే 1250 కాపీలు అమ్ముడయ్యాయి. ఒకవైపు ఊహించని స్పందన, మరోవైపు ఊహకందని దాడి. ఏడాది తిరగకుండానే వేడి వేడి చర్చలు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నాచురల్ హిస్టరీ మ్యూజియం హాలులో 1860లో జరిగిన చర్చ ఇందుకు మచ్చుతునక. ఇదే చరిత్రలో ప్రసిద్ధికెక్కిన హక్సలే-విల్బర్ పోర్స్‌ల సంవాదం. ఒక విధంగా చెప్పాలంటే డార్విన్ సిద్ధాంతానికదే తొలి పబ్లిక్ ప్రతిస్పందన. వెయ్యి మంది సభ్యులతో హాలు కిటకిటలాడింది. విల్బర్ పోర్స్ తీవ్ర స్థాయిలో డార్విన్‌పై విరుచుకుపడ్డాడు. ఆ సభలకు డార్విన్ హాజరు కావలసి ఉంది. అనారోగ్యంతో రాలేకపోయాడు. ఆ సభలోనే ఉన్న థామస్ హెన్రీ హక్సలే ఆ లోటును భర్తీ చేశాడు. చర్చ వేడెక్కి వ్యక్తిగత విమర్శల స్థాయికి చేరుకుంది. హక్సలేను ఎగతాళి చేస్తూ 'నీవు కోతివా? నీ తాతలు కోతులా? అమ్మ తరపునుండా? అయ్య తరపునుండా?' అని విల్బర్ పోర్స్ రెచ్చగొట్టాడు. హక్సలేను వెక్కిరిస్తూ సభలో నవ్వులు, అరుపులు. ఆ గందరగోళం మధ్య నుండి హక్సలే నిబ్బరంగా లేచాడు జవాబిచ్చేందుకు. ఆయన మాటలు వినడానికి నిశ్శబ్దం చెవులిచ్చింది. తన శక్తియుక్తులనూ, మేధస్సునూ, వైజ్ఞానిక చర్చల్లో ఎదుటివారిని అవమానించడానికి, ఎగతాళి చేయడానికి వినియోగించే మనిషికంటే నా తాతలు, నేను కోతులకు వారసుడిగా ఉండటానికే ఇష్టపడతాము' అని ధీటైన జవాబునిచ్చాడు. నాటి కోతి ప్రహసనం నుండి నిన్న మొన్నటి మన మంత్రుల కోతి ముచ్చట్ల వరకూ పరిణామ సిద్ధాంతంపై అలుపెరగని దాడి. ఆ సిద్ధాంతం వెలుగు చూసి 165 ఏళ్లయినా ఇంకా జనం నోళ్లలో నానుతుందంటే దాని శక్తి, ప్రాసంగికత ఎంతటిదో అర్థమవుతుంది.

ఇంత వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఆ సిద్ధాంతం అసలు ఏం చెప్పింది? సైన్సులో ఏ ఒక్క సిద్ధాంతమూ చవిచూడని శతృత్వం దీనిపైనే ఎందుకు? దగ్గర సంబంధం ఉండే జాతుల నుండి కొత్త జాతులు ఆవిర్భవిస్తాయని చెప్పింది. జీవించే క్రమంలో నెలకొన్న పరిస్థితులతో సరిపెట్టుకుంటూ జీవులు మార్పు చెందుతాయనీ, ఆ మార్పులు దీర్ఘ కాలంలో కొత్త జాతి ఏర్పడటానికి దోహదం చేస్తాయనీ చెప్పాడు. ఇందులో ప్రకృతి ఎంపిక (నేచురల్ సెలక్షన్) కీలకంగా పనిజేస్తుందని సూత్రీకరించాడు. దీనిలో ఏ అతీత శక్తుల ప్రమేయం అవసరం ఉండదనీ, ఇది కేవలం భౌతిక ప్రక్రియ మాత్రమేననీ, ఆధారాలతో తేల్చి చెప్పాడు.

ఇదే సృష్టివాదులకు కంటగింపు అయింది. ప్రతి జాతి అవసరమైన ప్రత్యేక లక్షణాలతో సృష్టించబడిందనీ. అది మార్పు చెందదనేది వారి ప్రచారం, నమ్మకం. డార్విన్ సిద్ధాంత వెలుగులో ఈ నమ్మకం దూదిపింజలా తేలిపోతుంటే చూస్తూ ఊరుకుంటుందా మతం. అప్పటికి అందుబాటులో ఉన్న వైజ్ఞానిక ఆధారాలతో తన దార్శనికతను జోడించి అనంత జీవవైవిధ్యానికి కారణం జీవులు పరిణామం చెందడమేనని సిద్ధాంతీకరించాడు. పరిణామమే నిజమైతే మార్పు చెందే క్రమంలో ఉన్న మధ్యంతర జీవులేవి? కొత్త జాతులనేవి ప్రకృతిలో సహజంగా ఏర్పడటం సాధ్యమా? ఇలాంటి అనేక ప్రశ్నలకు డార్విన్ కాలంలో రుజువులు చూపటం సాధ్యం కాలేదు. పరిణామానికి రుజువు దొరక లేదంటే సృష్టి జరిగిందనే వాదన కూడ సరైంది కాదు.

డార్విన్ తదనంతర కాలంలో జీవ పరిణామ సిద్ధాంతాన్ని రుజువు చేసే ఎన్నో ఆధారాలు లభ్యమయ్యాయి. డార్విన్ సైతం ఊహించనంతటి కచ్చితమైన శిలాజ నిదర్శనాలు దొరికాయి. నీటిలో నివసించే చేపలు నేలపై జీవనానికి అనుకూలమైన మార్పులతో ఉన్న మధ్యంతర శిలాజాలు ఇటీవలి కాలంలో వెలుగు చూశాయి. 2004లో నీల్ షుబిన్ కనిపెట్టిన తిక్తాలిక్ అనే చేప శిలాజం...చేపరెక్కలు కాళ్ళుగా మారే క్రమాన్ని వెల్లడించింది. శిలాజ నిదర్శనాలతో పాటు ఆధునిక జన్యుశాస్త్ర అధ్యయనాలు జీవపరిణామాన్ని ఎంతగానో బలపరుస్తున్నాయి. సూక్ష్మజీవి నుండి తిమింగలం, మనిషి వరకు అన్ని జీవుల్లోనూ దండలో దారంలా డిఎన్ఎ కీలకంగా ఉండటమనేదే అతి పెద్ద రుజువు. జీవుల మనుగడకు అవసరమైన ప్రోటీన్లుగాని, వాటి తయారీ యాంత్రికంగాని జీవులన్నింటిలోనూ ఒకే విధంగా ఉండటం దేనిని సూచిస్తున్నది? అన్ని ప్రోటీన్లలోనూ అవే 20 అమైనో ఆమ్లాలు ఉండటం హైస్కూలు విద్యార్థులకు సైతం తెలిసిన సత్యమే. కేంద్రక ఆమ్లాలు, మైటోకాండ్రియా, సైట్‌క్రోమ్‌సి, కంటి కటకాల ఆల్ఫా క్రిస్టలిన్...ఇలా ఏ జీవాణువైనా క్రమానుగత సారూప్యతను చూపటం... ఒకే మూలం నుండి శాఖలుగా విడిపోయిన పరిణామ వృక్షాన్ని తలపిస్తాము. జీనోమ్ విజ్ఞానం మరింత కచ్చితంగా వివిధ జీవుల మధ్య సంబంధాన్ని ఆవిష్కరిస్తున్నది. జీవుల సమిష్టి వారసత్వం పిండాభివృద్ధికి కారణమైన జన్యువుల్లో సైతం కనబడుతుంది. ఉదాహరణకు పిండంలో కళ్లు ఏర్పడటాన్ని ప్రేరేపించే జన్యువు పాక్స్ 6, నత్తల నుండి వెన్నెముక జంతువులన్నింటిలోనూ ఒకే పాత్ర పోషించడం జీవపరిణామానికి తిరుగులేని సాక్ష్యం.

జీవపరిణామ సిద్ధాంతం, ఊహాజనితం కాదు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, నిగ్గుదేలిన సిద్ధాంతం. జరిగిన, జరుగుతున్న ఒక వాస్తవానికిది సిద్ధాంత రూపం. సైన్సు ఇచ్చిన జవాబు. డార్విన్ పుట్టిన రోజు ఫిబ్రవరి 12న ప్రపంచం 'డార్విన్ దినోత్సవం'గా జరుపుకొంటున్నది. సత్యాన్వేషులు, సైన్సు సైనికులూ ఇందులో పాల్గొని నేటి సమాజానికి ఈ సిద్ధాంత ప్రాసంగికతను తెలియజేస్తారు.

(ఫిబ్రవరి 12 ప్రపంచ డార్విన్ సిద్ధాంత దినోత్సవం)

అభిప్రాయం

వైజ్ఞానిక రంగంలోనూ లింగ వివక్ష!

ఉన్నత విద్యలో మహిళలు అద్భుతమైన పురోగతిని సాధించినప్పటికీ, శాస్త్ర, సాంకేతిక రంగాలలో వారు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆందోళనకరం. 2016 నుంచి ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 11న సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలలో మహిళలు, బాలికలు కీలక పాత్ర పోషించాలని వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఈ రోజు గుర్తుచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (ఎస్.టి.ఇ.ఎమ్) రంగాలు జాతీయ ఆర్థిక వ్యవస్థలకు చాలా కీలకమైనవిగా పరిగణించ బడుతున్నాయి. అయినా ఇప్పటివరకు చాలా దేశాలు ఈ రంగాలలో లింగ సమానత్వాన్ని సాధించలేదు. మహిళలు సాధారణంగా మగవారితో పోల్చితే పరిశోధన గ్రాంట్లు పొందడంలో వెనుక ఉన్నారు. మొత్తం పరిశోధకులలో 33.3 శాతం మహిళలు ప్రాతినిధ్యం వహిస్తుండగా, జాతీయ సైన్స్ అకాడమీలలో 12 శాతం మంది మాత్రమే మహిళలున్నారు. కృత్రిమ మేధస్సు వంటి అత్యాధునిక రంగాలలో, ఐదుగురు నిపుణులలో ఒకరు మాత్రమే (22 శాతం) మహిళలున్నారు. మహిళలు ఇప్పటికీ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 28 శాతం, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేటిక్స్ గ్రాడ్యుయేట్లలో 40 శాతం మాత్రమే ఉన్నారు. ఈ వివక్షత సమాజంలో అసమానతులకు దారి తీస్తుంది. సమాజాభివృద్ధికి ఆటంకంగా నిలుస్తుంది. కావున మహిళలు, బాలికలను విజ్ఞాన శాస్త్రంలో పాల్గొనడానికి ప్రోత్సహించడానికి కృషి చేయాలి. సంస్కృతి పేరుతో మహిళలు, బాలికలు వైజ్ఞానిక రంగానికి దూరంగా నెడుతున్నారు. సమాజంలో ఈ ధోరణి మారాలి. ప్రభుత్వ విధానాల్లోనూ వారికి పెద్ద పీట వేయాలి. అప్పుడే ఆశించిన పురోగతి సాధ్యం.

- సంపతి రమేష్ మహారాజ్,
సెల్ : 7989579428

కవిత్వం

'నమో' నీతి

మసీదు కూలిస్తే
భారత రత్న
అనుకూల తీర్పు ఇస్తే
రాజ్య సభ
ఇది దేశభక్తి,

ప్రశ్నిస్తే హత్య
అడిగితే జైలు
వ్యతిరేకిస్తే
దర్యాప్తు సంస్థల దాడులు
ఇది కూడా దేశ భక్తే,
ఇదే
'నమో' నీతి.

- ఎ. అజ శర్మ

ఎన్నికల్లేని సహకార సొసైటీలు

- త్రీమెన్ కమిటీలతోనే కాలం
- రైతులకు సక్రమంగా అందని రుణాలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సహకార సంఘాలు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గత ఆరేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా అధికార పార్టీకి చెందిన నాయకులతోనే త్రీ మేన్ కమిటీలు వేయగా వాటిని పొడిగిస్తూ కొనసాగిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 299 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్) ఉన్నాయి. 2013 ఎన్నికల నాటికి దాదాపు 4 లక్షల మంది సభ్యులు, సుమారు 2.5 లక్షల మంది ఓటర్లున్నారు. 2013, డిసెంబరులో కొన్ని, 2014, జనవరి, ఫిబ్రవరిలో మరికొన్ని సంఘాలకు ఎన్నికలు జరిగాయి. అయిదేళ్లకొకసారి జరగాల్సిన ఎన్నికలను వైసీపీ ప్రభుత్వం త్రిమేన్ కమిటీ పేరిట పాలకవర్గాలు నియమించింది.

ఆరేళ్లుగా ఎన్నికలు లేవు

గత టిడిపి ప్రభుత్వం వీటికి 2013 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించగా 2018తో పదవీ కాలం ముగిసింది. దీంతో పాత పాలకవర్గాలనే ఒక సంవత్సరం పాటు కొనసాగించింది. 2019 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా జనరల్ ఎలక్షన్స్ తెరమీదకు రావడంతో సొసైటీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. అప్పటి నుంచి త్రిమేన్ కమిటీలు కొనసాగుతుండగా ఈ నెల 31 తో పలు కమిటీల గడువు ముగియనుంది. మరో 6 నెలలు పాటు పాత కమిటీలనే పొడిగిస్తూ ఈ నెలాఖరులోగా ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని కాకినాడ జిల్లా సహకార అధికారి దుర్గా ప్రసాద్ తెలిపారు. మూడేళ్ల క్రితమే ఎన్నికల కోసం కసరత్తు చేసినా ప్రక్రియ ఆగింది. 2020లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన సమయంలోనే నిర్వహిస్తారని అంతా ఊహించారు. సొసైటీల వారీగా ఓటర్ల జాబితాలు కూడా సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినా ఎన్నికలు జరగలేదు. అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పాలకవర్గాలను రద్దు చేసి 2019 ఆగస్టులో త్రిసభ్య కమిటీలను తెర పైకితెచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వీటి పదవీ కాలాన్ని పొడిగిస్తూనే ఉన్నారు. మరోసారి ఆరు నెలలు పదవీ కాలాన్ని పొడిగించనున్న నేపథ్యంలో ఇప్పట్లో ఎన్నికలు ఉండే అవకాశం లేదు. ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి. ఆ ఎన్నికల తర్వాత ఏర్పడే నూతన ప్రభుత్వమైనా సహకార ఎన్నికలు ప్రక్రియను పూర్తి చేయాలని రైతాంగం ఎదురుచూస్తోంది.

భూమి ఉన్న రైతులు, కౌలు రైతులు సొసైటీల్లో సభ్యత్వం కలిగి ఉన్నారు. వీరికి స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు, వాణిజ్య యంత్రాలను సంఘాలు అందజేస్తుంటాయి. రైతుల భూముల తనఖాపై కార్యదర్శులు రుణాలను అందిస్తారు. అయితే గత ఆరేళ్లుగా రెగ్యులర్ పాలకవర్గాలు లేకపోవడంతో తమకు సేవలు సక్రమంగా అందడం లేదని రైతులు వాపోతున్నారు. లక్ష్యాలు చేరుకోవడంలో వెనుకబడిపోతున్నాయి. రావాల్సిన బకాయిలు సక్రమంగా వసూలు కావడం లేదు. దీంతో సహకార సంఘాలు అభివద్ధి నానాటికీ కుంటుపడుతోంది. ఎన్నికలు జరపాలని సహకార సంఘాల ప్రతినిధులు గతంలో హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించాలని గతంలో హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించినా పట్టనట్లే వ్యవహరిస్తోంది.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవానిపురం, విజయవాడ-520012.

వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

2) **దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా:** 1) **శ్రీ వెంకట దుర్గా మల్లీశ్వరి బాడీ బిల్డింగ్ వర్క్స్**, బ్లాక్ నెం:2, ఫ్లాట్ నెం:98, 1వ క్రాస్, 3వ రోడ్, జవహర్ ఆటో నగర్, వార్డు-9, కృష్ణా జిల్లా, విజయవాడ-520007. **ఇక్కడా కూడా:** ఫ్లాట్ నెం: 102, గ్రౌండ్ ఫ్లోర్, సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, డోర్ నెం.2-205/4 దగ్గర, ఫ్లాట్ నెం:16, 17, విజయవాడ-520007. 2) **తుమ్మల తేజస్వి**, డోర్ నెం.2-443/931, ఫ్లాట్ నెం.:102, సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, కానూరు బిఎస్ఎన్ఎల్ ఇంజనీరింగ్ కాలనీ, కృష్ణా జిల్లా, విజయవాడ-520007. 3) **సురేష్ దుద్యాల**, డోర్ నెం.2-443/931, ఫ్లాట్ నెం.:102, సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, కానూరు బిఎస్ఎన్ఎల్ ఇంజనీరింగ్ కాలనీ, కృష్ణా జిల్లా, విజయవాడ-520007. **ఖాతా నెం.లు: 7736740-16819594,** మొత్తం బకాయి మొత్తం: రూ.56,12,293/- (రూ. యాభై ఆరు లక్షల పన్నెండు వేల రెండు వందల తొంభై మూడు మాత్రమే) 19.06.2023 నాటికి, **పూర్తి బాకీపడిన మొత్తం: 19.06.2023** నాటికి **రూ.56,12,293/-** (రూపాయలు యాభైఆరులక్షల పన్నెండువేల రెండువందల తొంభైమూడు మాత్రమే), పూర్తిగా చెల్లింపుచేయు తేది నాటికి తదుపరి వడ్డీ/ఇన్సిడెంటల్ వ్యయాల/ ఖర్చులతో.
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి: - నిల్

స్థిరాస్తుల వివరాలు:
సెక్యూరిటీల షెడ్యూలు-1: గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102, సాయి శ్రీనివాస్ అపార్ట్‌మెంట్స్, డోర్ నెం.2-205/4 దగ్గర, ఫ్లాట్ నెం: 16,17 విజయవాడ-520007. **ఉత్తరం:** ఫ్లాట్ నెం.15 69.0 అడుగులు, **దక్షిణం:** ఇతరులకు కంచెర్ల లక్ష్మయ్య & ఇతరులు విక్రయించిన ఆస్తి 75.9 అ.లు, **తూర్పు:** 30అ.ల వెడల్పురోడ్డు 76.3 అడుగులు, **పడమర:** ఉమ్మడి నరసింహం ఇతరులకు విక్రయించిన ఆస్తి 73.3అ.లు.
సెక్యూరిటీల షెడ్యూలు-2: ఏ-షెడ్యూల్‌లోగల 100చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1330చ.అ.ల ఉమ్మడి ఏరియాగల ప్లింత్ ఏరియాతో సాయి శ్రీనివాసం యొక్క పేరు& శీర్షిక క్రింద గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102 (ట్రిపుల్ బెడ్‌రూమ్). **సరిహద్దులు: ఉత్తరం:** మెట్లు మరియు ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.48,69,840/-	Rs.4,86,984/-	Rs.1,00,000/-	14-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	13-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) **5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో** వెబ్‌సైట్: **https://www.bankeauctions.com Mobile APP** ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: **https://www.bankeauctions.com** (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను **https://www.bankeauctions.com** లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"** వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమర్పించే సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డర్/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేస్తోంది (వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) నింపిన తర్వాత & తగినసంతకం చేయడం కూడా అవసరం. లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను రూపొందించడం, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రాలను సమర్పించడం, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై శిక్షణ/ప్రదర్శన మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం.301, గుర్గావ్, హార్యానా, పిన్-122015,** ఇ-మెయిల్ ఐడి: **support@bankeauctions.com**, **సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126**, సేల్స్ విచారణలు: **sales@bankeauctions.com, 7291981129.**
3) ఆసక్తిగల బిడ్డరుదారులు వేలం కోసం వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కోసం/ఆమె కోసం వేలం వేస్తున్నట్లు వ్రాతపూర్వకంగా ఒక ప్రకటన ఇవ్వాలి. అధీకృత వ్యక్తికి అనుమతి లేదు.
4) ఆసక్తిగల బిడ్డరుదారులు మేనేజర్, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.-4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012** నుండి టెండర్ ఫారాలను పొందవచ్చు.
5) ఆసక్తిగల బిడ్డరుదారులు టెండర్ రూపంలో **అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి సూచించిన సీల్డ్ ఎన్‌వలప్‌లలో, రిజర్వ్ ధరలో 10% ధరావత్తును టెండర్-కమ్-వేలం అమ్మకం కోసం **13-03-2024 సా.6.00గంటలకు** లేదా అంతకు ముందు "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన పే ఆర్డర్ డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు తమ బిడ్లను మాత్రమే సమర్పించాలి.
6) ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాలు, కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.-4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన భవానిపురం, విజయవాడ-520012-చింతపల్లి సతీష్ (9000249815)** వారిని సంప్రదించండి. ఆస్తులు **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** విక్రయించబడును.
7) సీల్డ్ టెండర్లు ఉద్దేశించిన బిడ్డరుదారుల సమక్షంలో **14-03-2024న ఉ.11.00గం.లకు** తెరవబడతాయి. టెండర్-కమ్-వేలం అమ్మకం దీని ద్వారా తెలియజేయబడుతుంది. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా ఇది ఉంటుంది, అయితే, అధీకృత అధికారి తన స్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్ కోటా కోరుకునే ఆసక్తిగల బిడ్డర్లలో బహిరంగ వేలం నిర్వహించవచ్చు, అటువంటి సంఘటన, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి అమ్మకం ఇవ్వబడుతుంది. అయితే, ఈ అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
8) విజయవంతమైన బిడ్డర్‌దారు అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన ధరావత్తుతో సహా) వెంటనే అదే రోజున చెల్లించాలి లేదా అమ్మకం పూర్తయిన తర్వాత వచ్చే పనిదినం తరువాత కాకుండా మరియు నిర్ధారణ తేదీ నుండి 15 రోజుల్లోపు 75% బకాయి మొత్తం చెల్లించాలి. అమ్మకం, విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. అది ఎట్టి పరిస్థితుల్లో తిరిగిచెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ అయితే, పైన పేర్కొన్న విధంగా మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లించడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడుతుంది మరియు అమ్మకాన్ని పూర్తి చేయడానికి అర్హులు.
9) అమ్మకపు ధృవీకరణ పత్రం అధీకృత అధికారి జారీ చేయబడుతుంది విజయవంతమైన కొనుగోలుదారు వారి పేరున ఇక్కడ నిర్దేశించిన సమయ పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే.
10) విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
11) విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్టి ఏదైనా చెల్లించాలి.
12) టెండర్ లేదా బిడ్ ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు అమ్మకం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏదైనా నిబంధనలు మరియు షరతులు మార్చు అధికారం కూడా ఉంది.

ప్రదేశం: విజయవాడ, తేది: 08-02-2024 — సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవానిపురం, విజయవాడ-520012.

వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

2) **దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా:** 1) **మెసర్స్ ఆంధ్రా ఆటో ఎలక్ట్రికల్స్**, డోర్ నెం.18-5-35, 1వ లేన్, అహ్మద్ నగర్, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. మరియు **ఇక్కడ కూడా:** షేక్ జరీనా సుల్తానా, డోర్ నెం.5-59-25, డి.నెం.21/18 కోబాల్‌పేట్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 2) **షేక్ జరీనా సుల్తానా**, డి.నెం.5-59-24, 4వ లేన్, కోబాల్‌పేట్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 3) **ఎం.ముయిద్ షరీఫ్**, డి.నెం.5-59-24, 4వ లేన్, కోబాల్‌పేట్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 4) **షాహెనాజ్ బేగం షేక్**, డి.నెం.5-59-24, 4వ లేన్, కోబాల్‌పేట్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 5) **మహమ్మద్ అస్లాం షరీఫ్**, డోర్ నెం.5-59-24, 4వ లేన్, కోబల్ పెట్, మసీదు ఎదురుగా, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం: 7626399-13876498-13876538-912347, పూర్తి బాకీపడిన మొత్తం: 11.08.2023** నాటికి **రూ.35,16,242/-** (రూపాయలు ముప్పైఐదు లక్షల పదహారువేల రెండు వందల నలభై రెండు మాత్రమే), పూర్తిగా చెల్లింపుచేయు తేది నాటికి తదుపరి వడ్డీ/ఇన్సిడెంటల్ వ్యయాల/ ఖర్చులతో.
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి: - నిల్

స్థిరాస్తుల వివరాలు:
కోబాల్‌పేట్, 4వ లైన్, మసీద్ ఎదురుగా, గుంటూరు నగరం, గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు జిల్లా ఆఫీసులోని ఖాళీ సైటుతో 98.3/9చ.గ.లు లేదా 82.18చ.మీ.ల విస్తీర్ణపు గుంటూరు సిటి, డోర్ నెం.21/బిలోని మొత్తం. ఖాళీ సైటుతో 98.3/9చ.గ.లు లేదా 82.18చ.మీ.ల విస్తీర్ణం ఈ సరిహద్దుల మధ్య: **సరిహద్దులు:** ఉత్తరం: 24అ.ల వెడల్పు రోడ్డు, 15.00, దక్షిణం: పి.బి.భాస్కరరావుకు చెందిన ఆస్తి-16.6", తూర్పు: రెహన పర్వీన్‌కు చెందిన ఆస్తి-60.00", పడమర: జైబున్నీసా బీబీకు చెందిన ఆస్తి-60.00".

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.52,62,780/-	Rs.5,26,278/-	Rs.1,00,000/-	14-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	13-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauctions.com Mobile APP ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauctions.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. ...

ప్రదేశం: గుంటూరు, తేది: 08-02-2024 — సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

అమెరికాలో ప్రవాస భారతీయులపై పెరుగుతున్న దాడులు

- తాజా దాడిలో భారత సంతతి వ్యాపారవేత్త మృతి

వాషింగ్టన్ (అమెరికా) : అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులను, భారత సంతతికి చెందినవారిని లక్ష్యంగా చేసుకొని ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోతున్నాయి. వరుసగా ఈ దాడులు చోటుచేసుకోవడం, పలువురు భారత సంతతికి చెందినవారు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా మరో ఘటన చోటుచేసుకుంది. వీధి గొడవలో గుర్తు తెలియని దుండగుడి చేతిలో భారత సంతతికి చెందిన ఓ వ్యాపారవేత్త మతి చెందారు. ఈ నెల 2న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు వివిధ కారణాలతో ఆరుగురు చనిపోయారు.

తాజా దాడి ఘటన ఈ నెల 2న అర్ధరాత్రి 2 గంటల సమయంలో చోటుచేసుకుంది. వాషింగ్టన్‌లోని జపాన్ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చి వీధిలో నడుచుకుంటూ వెళుతున్న ఇండో అమెరికన్ వివేక్‌తో గుర్తు తెలియని దుండగుడు వాగ్వాదానికి దిగాడు. వెంటనే దాడి చేశాడు. వివేక్‌ను కిందపడేసి ఆపై పేవ్‌మెంట్‌కేసి తలను బాదాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేసరికి బాధితుడు స్పృహ కోల్పోయిపడి వున్నాడు. తీవ్రంగా గాయపడిన వివేక్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ గురువారం మరణించాడు. మతుడిని వర్జీనియాకు చెందిన భారత సంతతి యువకుడు వివేక్ తనేజాగా (41) గుర్తించారు. ఈ ఘటన వెనక కారణాలు తెలియరాలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతవారం చికాగోలో హైదరాబాద్ యువకుడి సయ్యద్ ముజాహిర్ అలీపై దాడిచేసి దుండగులు దోచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలయ్యింది. అలాగే, తెలంగాణకు చెందిన శ్రేయాస్ రెడ్డి బెనిగెర్ (19)తో పాటు నీల్ ఆచార్య, వివేక్ సైనీ (25), అకుల్ ధావన్, సమీర్ కమాథ్‌లు కూడా వేర్వేరు కారణాలతో మతి చెందారు. అమెరికాలో భారతీయుల వరుస మరణాలపై భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి స్పందించారు. చదువుకునేందుకు, సురక్షితంగా ఉండేందుకు భారతీయ విద్యార్థులకు అమెరికా ఉత్తమమైనదని చెప్పారు. దీనిపై భరోసా కలిగించేందుకు అమెరికా ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు.

న్యూయార్క్ కోర్టు జడ్జిగా భారతీయుడు

- తొలి దక్షిణాసియా వ్యక్తిగా రికార్డ్..!

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షులు జోయ్ బైడెన్ న్యూయార్క్ లోని అమెరికా తూర్పు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా భారత సంతతికి చెందిన సంకేత్ జయేశ్ బల్సారా (46)ను నియమించినట్లు శ్వేతసౌధం ప్రకటించింది. సంకేత్ 2017 నుంచి ఇదే కోర్టులో వివిధ హోదాల్లో సేవలందించారు. ఇప్పుడాయన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. న్యాయమూర్తి పదవిని చేపట్టిన తొలి దక్షిణాసియా సంతతి వ్యక్తిగా సంకేత్ రికార్డులకెక్కారు. న్యూయార్క్‌లోని డిస్ట్రిక్ట్ కోర్టులో పనిచేస్తున్న సంకేత్.. సెక్యూరిటీలు, కాంట్రాక్టులు, దివాలా, నియంత్రణ విషయాలలో నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. అతని తల్లిదండ్రులు 50 సంవత్సరాల క్రితం భారతదేశం నుంచి ఇక్కడకు వలస వచ్చి స్థిరపడ్డారు. సంకేత్ న్యూ రోషెల్‌లో జన్మించారు. అతని తండ్రి ఇంజనీర్‌గా పనిచేశారు. తల్లి నర్సుగా పనిచేస్తున్నారు. సంకేత్ 2002లో హార్వర్డ్ లా స్కూల్ నుండి జేడీ, 1998లో హార్వర్డ్ కళాశాల నుండి ఏబీ పట్టా పొందారు. ప్రస్తుతం సంకేత్ తన భార్య క్రిస్టీన్ డెలోరెంజోతోపాటు లాంగ్ ఐలాండ్ సిటీలో నివాసముంటున్నారు.

తుపాకీ పేలి.. రైల్వే కానిస్టేబుల్ దుర్మరణం

ఛత్తీస్‌గఢ్ : సర్వీసు తుపాకీ పేలిన ఘటనలో ఓ రైల్వే కానిస్టేబుల్ మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనలో మరో ప్రయాణికుడు కూడా గాయపడ్డారు. దినేశ్ చంద్ర (30) అనే కానిస్టేబుల్ ఎస్-2 కోచ్ నుంచి కిందకు దిగుతుండగా తుపాకీ పేలింది. తూటా నేరుగా ఛాతిలోకి దూసుకుపోవడంతో అతడు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. సమీపంలోనే పైబెర్తుపై నిద్రిస్తున్న మహ్మద్ డానిష్ అనే ప్రయాణికునికి కూడా తూటా తగిలి గాయమైంది. బాధితులిద్దరినీ ఆసుపత్రికి తరలించగా కానిస్టేబుల్ చికిత్స పొందుతూ కన్నుమూశారు. ప్రయాణికుడికి చికిత్స కొనసాగుతుంది. దినేశ్ స్వస్థలం రాజస్థాన్. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని అధికారులు చెప్పారు.

ఇటుక బట్టీలో విషాదం

- కలుషిత ఆహారం తిని 19 మందికి అస్వస్థత
- ఇద్దరు వలస కార్మికులు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇటుక బట్టీలో కలుషిత ఆహారం తిని ఒడిషాకు చెందిన ఇద్దరు వలస కార్మికులు ప్రాణం కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లాలో శనివారం జరిగింది. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలోని ఎమ్ఎస్ఆర్ ఇటుక బట్టీలో ఒడిషా రాష్ట్రానికి చెందిన దాదాపు 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరూ ఇటుక బట్టీ వద్దనే నివాసముంటున్నారు. కాగా శుక్రవారం తిన్న ఆహారం వికటించగా 19 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 15 మంది కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇద్దరు కార్మికులు చంద్రశేఖర బారిహా, లలిత మాజి మృతిచెందారు.మరో నలుగురికి పరిస్థితి విషమంగా ఉంది. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో మిగతా 13 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవానిపురం, విజయవాడ-520012.

వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

2) **దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా:** 1) **వెంకటేశ్వర డిపార్ట్‌మెంట్ స్టోర్స్**, డి.నెం.5-6-59/106/2, తమ్మిన కృష్ణవీధి, విజయవాడ-520007, ఆంధ్రప్రదేశ్, 2) **లింగమల్లు వెంకటేశ్వర్లు** (మరణించారు వీరి చట్టబద్ధమైన వారసుల ద్వారా) ఎ) **లింగమల్లు హైమవతి** (చట్టబద్ధమైన వారసులు), డి.నెం.5-6-59/106/2, తమ్మిన కృష్ణవీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబాడిత, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్, బి) **లింగమల్లు నాగ వెంకట సాయి కుమార్ (చట్టబద్ధమైన వారసులు)** డి.నెం.5-6-59/106/2, తమ్మిన కృష్ణవీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబాడిత, విజయవాడ-520002, ఆంధ్ర ప్రదేశ్, సి) **పూటుకూరి నాగ వెంకటలక్ష్మి సుప్రియ (చటబద్ధమైన వారసులు) పూటుకూరి నాగ వెంకట రామకృష్ణ**, డి.నెం. 4-24-1/ఏ, ముక్కా అప్పారావు వీధి, లంబాడితపేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001. 3) **లింగమల్లు హైమావతి**, డి.నెం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబాడిత, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం.:- 3574184-2230322, పూర్తి బాకీపడిన మొత్తం: 18.10.2023** నాటికి **రూ.32,94,083/-** (రూపాయలు ముప్పైరెండులక్ష తొంభైనాలుగువేల ఎనభైమూడు మాత్రమే), పూర్తిగా చెల్లింపుచేయు తేది నాటికి తదుపరి వడ్డీ/ఇన్సిడెంటల్ వ్యయాల/ ఖర్చులతో.
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:- నిల్

స్థిరాస్తుల వివరాలు:
కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా విజయవాడ, విద్యాధరపురం, ఆర్.ఎస్.నెం.143, మున్సిపల్ వార్డు నెం.30, పాత అసెస్‌మెంట్ నెం.38268/20ఏ, కొత్త అసెస్‌మెంట్ నం.34464, డోర్ నెం.5-6-59/106/2 కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుల ఆర్‌సిసి బిల్డింగ్‌తో 160.00చ.గ.లు లేదా 133.78చ.మీ.ల విస్తీర్ణం. **సరిహద్దులు: ఉత్తరం:** డి.ఎల్.నరసింహం ఆస్తి 24-8 అ.లు, **దక్షిణం:** 33-0 అ.ల వెడల్పురోడ్డు 24-8 అ.లు, **తూర్పు**: కొచ్చెర్ల హనుమాచారి ఆస్తి 58-6 అ.లు, **పడమర:** కె.చంద్ ఆస్తి 58-6 అ.లు.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.1,32,42,120/-	Rs.13,24,212/-	Rs.1,00,000/-	14-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	13-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauctions.com Mobile APP ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauctions.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. ...

ప్రదేశం: విజయవాడ, తేది: 08-02-2024 — సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవానిపురం, విజయవాడ-520012.

వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

2) **దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా:** 1) **శ్రీ దుర్గా కేబుల్ అండ్ స్టార్ నెట్‌వర్క్**, 13/37, కొండపల్లి, రామాలయం పక్కన, విజయవాడ-521228, ఆంధ్రప్రదేశ్, **ఇక్కడ కూడా:** ఆర్‌ఎస్ నెం.284/1, ప్లాట్ నెం.19 &18, డోర్ నెం.32-121/1, కొండపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ-520003 మరియు మెసర్స్ శ్రీ దుర్గా కేబుల్ మరియు స్టార్ నెట్ వర్క్స్, డోర్ నెం: 12-4/1, మెయిన్ రోడ్, కెనరా బ్యాంక్ దగ్గర, కొండపల్లి, విజయవాడ-521228, ఆంధ్రప్రదేశ్, 2) **సీరం భార్గవి**, 42-52-22, పెద్ద మజిద్ రోడ్, బ్లాక్ నెం.52, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015, ఆంధ్రప్రదేశ్, 3) **ఎస్ దుర్గా భవాని**, 32-120/1, బొమ్మల కాలనీ, ఖిల్లా రోడ్, కొండపల్లి, విజయవాడ-521228, ఆంధ్రప్రదేశ్, 4) **సీరం లక్ష్మణ్ కుమార్**, డి.నెం:32-120/1, ఖిల్లా రోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, విజయవాడ-521228, ఆంధ్రప్రదేశ్, 5) **పోత్తిన కార్తీక్ కుమార్**, 42-52-22, బ్లాక్‌నెం.2, పెద్ద మజిద్‌రోడ్, సింగ్‌నగర్, విజయవాడ-520015, ఆంధ్రప్రదేశ్, 6) **సీరం భార్గవి**, డోర్ నెం:32-120/1, ఖిల్లారోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, విజయవాడ-521228, ఆంధ్రప్రదేశ్, 7) **పోత్తిన కార్తీక్ కుమార్**, డోర్ నెం:32-120/1, ఖిల్లారోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, విజయవాడ-521228, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం.: 6076079-15393536, పూర్తి బాకీపడిన మొత్తం: 11.08.2023** నాటికి **రూ.1,12,37,538/-** (రూపాయలు ఒకకోటి పన్నెండులక్షల ముప్పైఏడువేల ఐదువందల ముప్పైఎనిమిది మాత్రమే), పూర్తిగా చెల్లింపుచేయు తేది నాటికి తదుపరి వడ్డీ/ఇన్సిడెంటల్ వ్యయాల/ ఖర్చులతో.
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:- నిల్

స్థిరాస్తుల వివరాలు (సెక్యూరిటీల షెడ్యూలు-1):
కొండపల్లి ఖిల్లా రోడ్డు, కొండపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లాలోని సర్వే నెంబరు 284/1, డోర్ నెం.32-120/1 లోగల 310చ.గ.లు లేదా 259.191చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.18లోని గ్రౌండ్, మొదటి డ్యూప్లెక్స్ ఇల్లు మరియు రెండవ అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం భాగం మరియు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు ఇబ్రహీంపట్నం మరియు రిజిస్ట్రేషన్ జిల్లా విజయవాడ పరిధిలోపు సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం.35 కూచిపూడి రత్న కుమారి ఆస్తి 45-0అ.లు, **దక్షిణం**: ప్లాట్ నెం.17 కొత్తపల్లి వెంకట నాగ శ్రీరామ కిరణ్ ఆస్తి 62-0అ.లు, **తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, 45-0అ.లు, **పడమర:** ప్లాట్ నెం.19 నల్లూరి పార్వతి ఆస్తి 62-0'అడుగులు.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.1,15,61,760/-	Rs.11,56,176/-	Rs.1,00,000/-	14-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	13-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauctions.com Mobile APP ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauctions.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. ...

ప్రదేశం: కొండపల్లి, తేది: 09-02-2024 — సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుట్టాయగూడెంలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పొరుగు సేవల ఉద్యోగాలకు (అవుట్ సోర్సింగ్) ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడునని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఉద్యోగ ప్రకటన ద్వారా రికార్డ్ అసిస్టెంట్ (విద్యార్హత ఇంటర్మీడియట్ పాస్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి), ఆఫీస్ సబార్డినేట్(విద్యార్హత ఎస్ఎస్‌సి పాస్) ఖాళీలను ఆప్కాస్ ద్వారా నియమిస్తారన్నారు. ఈ ఉద్యోగాలకు ఆసక్తిగల 18 సంవత్సరాల నిండిన వారు తమ అప్లికేషన్‌లను ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుట్టాయగూడెంలో సమర్పించాలని తెలియజేశారు.

తమ్ముడిని హతమార్చిన అన్న

ప్రజాశక్తి - పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా)

ఆస్తి కోసం సోదరుడిని అతి కిరాతకంగా హతమార్చిన సంఘటన పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని గడివలసకు చెందిన కోరాడ జోగేశ్వరరావు (44), కోరాడ నర్సింహులు అన్నదమ్ముల పిల్లలు. ఈ రెండు కుటుంబాల మధ్య గత ఐదారేళ్లుగా భూతగాదాలు జరుగుతున్నాయి. దీంతో వీరి మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కోరాడ జోగేశ్వరరావు శనివారం సాయంత్రం తన పొలంలో పనులు చేసుకుంటు న్నాడు. ఒంటరిగా ఉన్న జోగేశ్వరరావును అదును చూసుకొని నర్సింహులు అతని పీక, మర్మాంగాలను కొడవలితో కోయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే నర్సింహులు స్థానిక పోలీసులకు లొంగిపో యాడు. నిందితుడు నర్సింహులుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఈ సంఘటనలో ఉన్నట్టుగా భావిస్తూ పోలీసులు ఆరా తీసుకున్నారు. జోగేశ్వరరావు భార్య గౌరమ్మ, కుమార్తె గుణావతి, కుమారుడు లీలా ప్రసాద్ ఉన్నారు. సంఘటనా స్థలాన్ని పార్వతీపురం ఎఎస్‌పి సునీల్ షరోన్, సాలూరు సిఐ బాలకృష్ణ, పాచిపెంట ఎస్ఐ పి.నారాయణరావు, సిబ్బంది, డాగ్‌స్క్వాడ్ చేరుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు సిహెచ్‌సికి తరలించారు.

18న ఆర్ఎ పోస్టుల భర్తీకి రాతపరీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల 18న తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో రెండు రికార్డు అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుల కోసం 2019 జూలై 16న నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అయితే అప్పట్లో కోవిడ్ కారణంగా రాత పరీక్షను వాయిదా వేసినట్లు తెలిపారు. ఆ పరీక్షను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ గోకవరం బస్టాండ్ సమీపంలోని రాజమహేంద్రి మహిళల డిగ్రీ, పిజి. కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కోసం షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా హాల్ టికెట్లను పంపించామని, దరఖాస్తులో తెలిపిన చిరునామాల్లో అభ్యర్థులు లేకపోవడం, ఇతర కారణాల వల్ల హాల్ టికెట్లు తిరిగి సంస్థకు వచ్చినట్లు తెలిపారు.

కోర్టు ఆదేశాలూ బేఖాతరు

- ఉత్తరాఖండ్ అధికారుల అమానుషం
- మసీదు, మదర్సా కూల్చివేత
- హింసాకాండలో ఐదుగురు మృతి

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెండు రోజుల క్రితం నగరంలోని బన్‌భూల్‌పురా ప్రాంతంలో ఉన్న మదర్సాను, మసీదును కూల్చివేశారు. ఆక్రమణల తొలగింపు పేరుతో అధికారులు ఈ చర్యకు తెగబడ్డారు. ఈ కార్పొరేషన్ ప్రస్తుతం బిజెపి పాలనలో ఉంది. కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు పోలీసులతో ఘర్షణకు దిగారు. పలుచోట్ల అల్లర్లు చెలరేగాయని, రాళ్లు రువ్విన ఘటనలు జరిగాయని సామాజిక మాధ్యమాలలో వార్తలు వస్తున్నాయి. ఘర్షణల నేపథ్యంలో నగరంలో కర్ఫ్యూ విధించారు. కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేశారు. హింసాకాండలో ఐదుగురు చనిపోయారని ఉత్తరాఖండ్ డిజిపి అభినవ్ కుమార్ తెలిపారు. మూడోరోజు కూడా ఉద్రిక్తతలు కొనసాగాయి.

బన్‌భూల్‌పురాలోని కంపెనీ బాగ్ ప్రాంతంలో 2002లో మరియం మసీదును, అబ్దుల్ రజాక్ జకారియా మదర్సాను నిర్మించారు. ప్రస్తుతం అబ్దుల్ మాలిక్, ఆయన భార్య సఫియా మాలిక్ వీటి బాధ్యతలు చూస్తున్నారు. అయితే ప్రజావసరాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ భూమిలో మసీదును, మదర్సాను నిర్మించారని హల్ద్వానీ మున్సిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ చెబుతున్నారు. ఈ రెండింటినీ కూల్చివేయాలంటూ జనవరి 30న అబ్దుల్ మాలిక్‌కు నోటీసు జారీ చేశామని ఆయన చెప్పారు. అయితే దీనిపై సఫియా మాలిక్ ఈ నెల 6న ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. మసీదును, మదర్సాను 1937లో లీజుకు ఇచ్చారని, 1994లో తన కుటుంబానికి విక్రయించారని ఆమె వివరించారు. మత కట్టడాల కూల్చివేతలపై స్టే ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. మదర్సాను పేద ప్రజల కోసం నడుపుతున్నామని తెలిపారు. ఈ నెల 8న దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం 14వ తేదీకి విచారణను వాయిదా వేసింది. ఆ రోజు ఇరు పక్షాలు హాజరు కావాలని ఆదేశించింది.

కోర్టు ఆదేశానికి ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ, అధికారులు వక్ర భాష్యం చెప్పారు. కూల్చివేతలపై కోర్టు స్టే ఇవ్వలేదని అన్నారు. న్యాయస్థానం ఆదేశాలతోనే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ అధికారులు తదుపరి విచారణ తేదీ వరకూ కూడా ఆగకుండా మసీదు, మదర్సాలను కూల్చివేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. కాగా కార్పొరేషన్ అధికారులు నిబంధనలు పాటించలేదని, నోటీసు ఇవ్వడం కానీ తమ వాదన విన్పించేందుకు సమయం ఇవ్వడం కానీ చేయలేదని మాలిక్ న్యాయవాది అహ్రరహ్ చెప్పారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే పేరిట
గట్టు గుటకాయస్వాహా..!

- చింతలపూడి ఎత్తిపోతల కాల్వగట్టుపై యథేచ్ఛగా తవ్వకాలు
- కొండలు, గుట్టలు సైతం మాయం
- పట్టించుకోని అధికారులు
- స్థానిక అవసరాలకు తవ్వితే కేసులు
- లబోదిబోమంటున్న ప్రజలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పేరుతో ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలంలో ఎక్కడబడితే అక్కడ అడ్డూఅదుపు లేకుండా కాంట్రాక్టుదారులు యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తూ మట్టిని తరలిస్తున్నారు. హైవే రోడ్డు నిర్మాణం పేరుతో కొండలను పిండి చేస్తున్నారు. గుట్టలను తొలిచేస్తున్నారు. అవి చాలదన్నట్లు చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టిని ఏకంగా నెల రోజుల్లో మాయం చేశారు. ఇదేమని స్థానికులు అడిగితే అనుమతులున్నాయని చెబుతుండటం గమనార్హం. కాలువ గట్టు మట్టి తవ్వకం, తరలింపునకు అనుమతులు ఇస్తారా, ఇస్తే ఎవరిచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొండలు, గుట్టలతోపాటు చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టి తవ్వకాలు చేయడం వల్ల స్థానిక అవసరాలకు రానున్న రోజుల్లో మట్టి దొరికే పరిస్థితి లేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మండలంలోని ముత్యాలమ్మపేట నుండి టి.నరసాపురం సమీపం నుండి బొర్రంపాలెం మీదుగా జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఈ హైవే నిర్మాణానికి మట్టి తవ్వకాలకు జిల్లా అధికారులు అనుమతులు ఇచ్చారంటూ గ్రీన్‌ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్లు జెసిబిలతో కొండలు, గుట్టలు, చెరువులు ఇలా ఒకటేమిటి, ఎక్కబడితే అక్కడ తవ్వకాలు సాగించేశారు. ఇప్పుడు ఏకంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టి కూడా తవ్వేస్తున్నారు. దీంతో క్రమంగా గట్టు మాయమవుతోంది. ఇలా తవ్వకాలు చేస్తూ పోతే చివరకు గ్రామాల్లో ఇంటి అవసరాలకు మట్టి దొరికే అవకాశం ఉండదని పలువురు వాపోతున్నారు.

స్థానికులు తవ్వితే కేసులు.. కాంట్రాక్టర్లకు అనుమతులు..!

ప్రస్తుతం గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల కోసం తవ్వకాలు చేస్తున్న కొండలు గుట్టలు, చెరువుల్లో స్థానికులు ఇంటి అవసరాలకు పునాదిలోకి, స్థలం అభివృద్ధికి మట్టి తోలుకుంటే వారిపై అధికారులు కేసులు పెట్టేవారని, ఇప్పుడు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టి కూడా తవ్వేస్తే ఎలాగని, దీనికి అనుమతులు ఎలా ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి మట్టి తవ్వకాలు నివారించాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా మట్టి దొరికే విధంగా చూడాలని, గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎక్కడో ఒకచోట మాత్రమే అనుమతులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

పత్తి రైతుల నిరసన

- రోడ్డుపై వేసి ఆందోళన
- క్వింటాకు రూ.2000 బోనస్ ప్రకటించాలని డిమాండ్

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పత్తికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసనకు దిగారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా పెద్దవడుగూరుమండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు పైన పత్తిని పారవేసి నిరసన తెలిపారు. మద్దతు ధర రూ.7020కి అదనంగా క్వింటాల్‌కు రూ. రెండువేలు బోనస్ ప్రకటించి రూ.9020తో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ.. జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా పత్తి సాగు విస్తీర్ణం బాగా పెరిగిందన్నారు. గత ఖరీఫ్‌లో సుమారు 80 వేల ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందన్నారు. రెండు సంవత్సరాల ముందు పత్తి ధర బాగా ఉండటంతో ఈ సారి కూడా ఈ పంట సాగుపై రైతులు దృష్టి సారించారన్నారు.

పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా ధరలు పతనం అయ్యాయన్నారు. ప్రభుత్వం కూడా మద్దతు ధరతో పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇళ్లలోనే పత్తిని నిల్వ చేశారు. అప్పులు చేసి పంటను సాగు చేసిన రైతులు వాటిని తీర్చేందుకు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇదే సమయంలో దళారులు సిండికేట్ అయ్యి క్వింటా రూ.5 నుంచి రూ.6వేల మధ్యలోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో రైతులకు పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు పడిపోవడంతో గత రెండు సంవత్సరాలుగా సాగు అయిన పత్తి పంటను రైతులు ఇళ్లల్లోనే నిల్వ చేసుకున్నారన్నారు.

ఎప్పుడు ధర వస్తుందా అని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మద్దతు ధరతో పంటను కొనుగోలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాటలు ఆచరణలో కన్పించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్వింటా పత్తిని రూ.9020కి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తి రైతులు నాగరాజు, నాగేశ్వర, వెంకట్రామిరెడ్డి, ముని, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

BEFORE HON'BLE DISTRICT JUDGE, COMMERCIAL COURT, BENGALURU DISTRICT, BENGALURU, AT BENGALURU (CCH-90)

Com. O.S.No. 842/2023

BETWEEN : Bank of India, A body corporate constituted Under Banking Companies (Acquisition & Transfer of Undertakings) Act 1970 Having Head Office, at Star House, Plot No.C.5.G - Block, Bandra Kurla Complex, Bandra (East), Mumbai-400051 & having a branch office amongst other places at Rajarajeshwari Nagar Branch, # 127, 9th Main Road, Ideal Homes Layout, Near Nimishamba Temple, Rajarajeshwari Nagar Bangalore-560098.

Represented by its Authorised Signatory and Senior Branch Manager, Mr. Srikanth Golabavi S/o Sri. Pandappa, Aged about 39 years.

...Plaintiff

And: M/s. VIRAT MOTORS, Represented by its Authorized Signatories, Smt. K. Dhanalakshmi, Sri B. Vijay Kumar, Sri Karunesha, Sri P. Raja

...Defendants

SUMMONS DEFENDANTS

1) **M/s. VIRAT MOTORS** Represented by its Authorized Signatories, Smt. K. Dhanalakshmi, Sri B. Vijay Kumar, Sri Karunesha, Sri P. Raja, # 250/6, RK Lake View Layout, Near Hebbagodi Bust Stop, Hosur Main Road, Bengaluru - 560099.

2) **Smt. K. Dhanalakshmi,** W/o. Sri.B. Vijay Kumar, Aged about 36 Years, S-03, HEXAGON SUBHADRA, 2nd Floor, 1st Main, Nayandahalli South Layout, Bengaluru-560039.

3) **Sri B. Vijay Kumar,** S/o. Sri K. Bhaskar, Aged about 43 Years, S-03, HEXAGON SUBHADRA, 2nd Floor, 1st Main, Nayandahalli South Layout, Bengaluru - 560039.

4) **Sri K. Karunesha,** S/o. Sri. Veerappa, Aged about 24 Years, # 63, Rama Mandira Road, Channasandra Colony, Uttarahalli, Kengeri Main Road, Rajarajeshwarinagar, Bengaluru - 560098.

5) **Sri. P. Raja,** S/o. Sri Palanati Ranga Rao, Aged about 24 Years, # 28-147, ST Colony, Geetha Mandir Road, Kondapalli, Krishna District, Andhra Pradesh - 521228. ...Defendants

WHEREAS, the plaintiff has instituted a suit for recovery of Rs.12,12,356.38 P.s to the Plaintiff along with interest at presently 11.85% pa with monthly rests and such other reliefs.

Please take notice that you are hereby summoned to appear before this Hon'ble Court in person or by a Pleader/s on **05.03.2024** Before The Hon'ble District Judge, Commercial Court, Bengaluru District, Bengaluru **at 11.00 a.m.** to answer the same, failing which the plaint will be disposed ex-parte and determined in your absence.

Given under my hand and seal of this Court 9th day of Feb 2024 at Bengaluru.

By Order of the Court, Sheristedar, City Civil Court, Bengaluru.

Advocate for Plaintiff : Gowri Pradeep No. 69, Shree Nilaya, 8th Main, S.K.Layout, Jnanajyothi Nagar, Bangalore-56.

వడ్డీ వ్యాపారి కుచ్చుటోపి

- రూ.3,30,52,000తో పరారీ
- నిందితునిపై బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - దేవనకొండ (కర్నూలు)

ఓ వడ్డీ వ్యాపారి రైతులకు కుచ్చుటోపి పెట్టాడు. ఏకంగా రూ.3,30,52,000లతో పరారయ్యాడు. నిందితునిపై బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... దేవనకొండ మండలం బండగట్టు గ్రామానికి చెందిన చంద్ర అనే వ్యక్తి మూడేళ్లుగా కోడుమూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో అటెండర్‌గా పని చేస్తున్నట్లు నమ్మబలికాడు. రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను రెన్యువల్ చేయిస్తూ బ్యాంకు మేనేజర్‌తో అనుకూలంగా ఉండేవాడు. వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ రైతుల వద్ద నమ్మకం పొందాడు. రెండు, మూడుసార్లు బ్యాంకు మేనేజర్‌ను కూడా గ్రామానికి తీసుకువచ్చి సమావేశాలు ఏర్పాటు చేశాడు. పంట రుణాల రెన్యువల్, బ్యాంకు లావాదేవీలు తదితర వాటిని వసూలు చేసేలా గ్రామస్తులకు నమ్మకం కలిగించాడు. ఈ మేరకు గ్రామానికి చెందిన 25 మంది రైతులతో లక్షలాది రూపాయలు తీసుకొని వారం, నెల వడ్డీలు చెల్లిస్తూ వచ్చాడు. ఈ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని 25 మంది రైతులతో రూ.3,30,52,000 వసూలు చేసి కుచ్చు టోపీ పెట్టి గత రెండు రోజుల నుంచి అదృశ్యమయ్యాడు. గ్రామానికి చెందిన రైతులు స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈనెల 5న గ్రామీణ బ్యాంకు మేనేజర్ బదిలీ అయినట్లు రైతులు తెలిపారు. బదిలీ అయిన రెండో రోజే చంద్ర అదృశ్యమయ్యాడని, బ్యాంకు సిబ్బందికి కూడా ఈ వ్యవహారంలో ఏమైనా హస్తముందా? అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమను మోసగించిన చంద్రను తక్షణమే అరెస్టు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

వైసిపి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత : పృథ్వీరాజ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని సినీ నటుడు పృథ్వీరాజ్ తెలిపారు. శనివారం నంద్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపిలో ఏ జిల్లాకు వెళ్లినా, గ్రామానికి వెళ్లినా నిశ్శబ్ద వాతావరణం, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్రంలో 136 అసెంబ్లీ, 21 ఎంపి స్థానాలను టిడిపి, జనసేన కూటమి గెలుచుకోబోతుందని జోస్యం చెప్పారు.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్ పేట, విజయవాడ-520002.
BRCC Dept.: e-mail id: brcc@apcob.org

ఖాతాదారులకు ముఖ్య గమనిక

ఆప్కాబ్ గవర్నరుపేట బ్రాంచి యొక్క ప్రియమైన ఖాతాదారులారా, 27-29-28, ఎన్ టీ ఆర్ సహకార భవన్, గవర్నరుపేటలో ఉన్న మా శాఖను ఏప్రిల్ 12, 2024 నుండి కింద ఇవ్వబడిన చిరునామాలో ఉన్న కొత్త ప్రాంగణానికి మార్చబడుతోంది. డోర్ నెం. 29-2-50 & 29-2-50/1, రామ మందిరం వీధి, ఓల్డ్ ఆంధ్ర హాస్పిటల్ దగ్గర, గవర్నరుపేట, విజయవాడ-520002. కావున మీరు లాకరు, తదితర సేవలను 12 ఏప్రిల్ 2024 తర్వాత కొత్త ప్రాంగణంలో కొనసాగించాలని కోరుకుంటున్నాము. మరిన్ని వివరాల కోసం దయచేసి బ్రాంచి మేనేజరును సంప్రదించగలరు.
ఇ-మెయిల్: br_vijayawada@apcob.org మొబైల్: 95817 14280, ఫోన్: 0866-2579523
తేది: 11.02.2024 సం/- డిప్యూటీ జనరల్ మేనేజర్ (BOD)

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచి ఆఫీసు: 50-96-5, ప్లాట్ నం.175, సీతంధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింది ప్రకారం).

ఏదైతే, క్రింది సంతకందారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ప్రతినిధియైన దీని అధీకృత అధికారి ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (డబ్ల్యు), ముంబయి-400013, వద్ద దాని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, విద్యా టవర్స్, అంజలి టాకీస్ ఎదురుగా, అరుండల్‌పేట్, నర్సారావుపేట్-522601, ఆం.ప్ర. వద్ద కలిగియుండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఋణగ్రహీతలను ఆహ్వానిస్తూ తేది: 29.10.2023 నాటి డిమాండ్ నోటీసు జారీచేయుట జరిగింది. ఋణగ్రహీతలు: **1. శ్రీ ఇప్పల అయ్యప్ప రెడ్డి** (దరఖాస్తుదారు) తండ్రి వెంకట రెడ్డి ఇప్పల, కూరట్లపల్లి గ్రామం, బల్లికురవ మండలం, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా-522601. మరియు: ఫ్లాట్ నం.201, డోర్ నం. 168, జగన్నాథ దేవి టవర్స్, ఎన్‌జిఓ కాలనీ, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా-522601. **2. శ్రీ ఇప్పల అచ్చిరెడ్డి,** (సహ-అభ్యర్థి), తండ్రి వెంకట రెడ్డి ఇప్పల, ఇ.నం.4-51, కూకట్లపల్లి గ్రామం, బల్లికురవ మండలం, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా-522601. **3. శ్రీ వెంకట రెడ్డి ఇప్పల,** (సహ-అభ్యర్థి), తండ్రి వెంకట సుబ్బారెడ్డి ఇప్పల, ఇ.నం.4-51, కూకట్లపల్లి గ్రామం, బల్లికురవ మండలం, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా-522601. **4. శ్రీ మారెళ్ల బాలిరెడ్డి,** (హామీదారు), తండ్రి వెంకట రెడ్డి మారెళ్ల, ఇ.నం.1, అన్నవరప్పాడు గ్రామం, రొంపిచెర్ల మండలం, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా.

అనువారిని సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **29.10.2023** నుండి తదుపరి వడ్డీ& డిఫాల్టి విషయంలో పెనల్ వడ్డీ, ఛార్జీలు, ఖర్చులు మొ॥వాటితో **రూ.39,89,161.46 పై.లు (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఒక వంద అరవై ఒకటి మరియు నలభై ఆరు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఋణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఋణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు ఆర్డినెన్స్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **06.02.2024న స్వాధీనంచేసుకున్నారు.**

ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు **26.10.2023** నాటికిగల మొత్తాలు **రూ.39,89,161.46 పై.లు (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఒక వంద అరవై ఒకటి మరియు నలభై ఆరు పైసలు మాత్రమే)**లను మరియు దానిపై వడ్డీ, ఖర్చులతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఇప్పల అయ్యప్ప రెడ్డి పేరున ఉన్న అన్నవరప్పాడు గ్రామం, రొంపిచెర్ల మండలం, నర్సారావుపేట్ సబ్-రిజిస్ట్రేషన్, నర్సారావుపేట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లా లో డోర్ నం.68/2 మరియు 73/9గల మెట్టభూమి (950చ.అ.ల ఆర్‌సిసి (గ్రౌండ్ ఫ్లోర్) యొక్క 222.22చ.గ.లు. సరిహద్దులు: తూర్పు: మారెల్ల వెంకట రెడ్డి సైటు-25", దక్షిణం: మారెల్ల భాస్కర్ రెడ్డి ఇల్లు-80", పడమర: బాజారు-25", ఉత్తరం: పల్లెల పెద్ద నాగిరెడ్డి& ఇతరులు-80".

తేది: 09.02.2024 అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఎడ్లపాడు బ్రాంచి (19221)
డోర్ నెం.4-53/1, ఆంధ్రాబ్యాంక్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్డు, ఎడ్లపాడు-522233. ఫోన్: 08647-276108

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులుకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులు** నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు రావలసిన దిగువ పేర్కొనబడిన మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎడ్లపాడు బ్రాంచి** యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన **ది.28-02-2024 తేదీన** విక్రయించబడును. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు బయానాలను దిగువ పేర్కొనబడిన ఆస్తుల దగ్గర పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): 1) శ్రీ నాగభిరు శ్రీరామమూర్తి, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.6-78/1, మెయిన్‌రోడ్డు, ఎడ్లపాడు, గుంటూరు-522233. **2) శ్రీమతి నాగభిరు కృష్ణకుమారి, భర్త: శ్రీరామమూర్తి,** డి.నెం.6-78/1, మెయిన్‌రోడ్డు, ఎడ్లపాడు, గుంటూరు-522233. **హామీదారు: శ్రీ ముత్తవరపు కృష్ణమూర్తి, తండ్రి: వెంకటరావు,** మెయిన్‌రోడ్డు, ఎడ్లపాడు, గుంటూరు-522233. **బకాయిసొమ్ము: ది.16-07-2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.10,44,000/- (అక్షరాల పది లక్షల నలభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.**

స్థిరాస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా, ఎడ్లపాడు గ్రామము మరియు మండలం, సొసైటీ బ్యాంక్ దగ్గర, డి.నెం. 298/2, 321/2 నందు **శ్రీ నాగభిరు శ్రీరామమూర్తి, తండ్రి: వెంకటేశ్వర్లుకు చెందిన** 202.60 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి గల్లీ, 100 లింకులు; **పడమర:** పోపూరి హనుమయ్య స్థలము, 113 లింకులు; **ఉత్తరం:** నాగభిరు పుష్పవతి స్థలము, 85 లింకులు; **దక్షిణం:** 20 లింకుల వెడల్పుగల బజారు, 85 లింకులు **(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు 04-05-2012 తేదీగల రిజిష్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.2940/2012)**

రిజర్వుధర: రూ.15,84,000/- బయానా: రూ.1,58,000/- బిడ్ పెంపుదల: రూ.15,800/-

ఇ-వేలం తేది మరియు సమయం : 28-02-2024, మ॥ 12-00 గం॥ల నుండి సా॥ 5-00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత స్వీయ పొడిగింపులతో) ఇ వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా www.unionbankofindia.co.in / https://www.ibapi.in నందు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

తేది : 08-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఎడ్లపాడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179
రిజిష్టర్డు ఆఫీసు: 4/470ఏ (ఓల్డ్), డబ్ల్యు/638/ఏ (న్యూ), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిషూర్, కేరళ-680567
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కూర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. **ఫోన్ నెం.**022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా ఋణగ్రహీతలు మరియు సహ-ఋణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. ఋణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	ఋణగ్రహీత/ సహ-ఋణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	పగిడిపల్లి వెంకటస్వామి పగిడిపల్లి నాగమల్లేశ్వరి పగిడిపల్లి శ్రీనివాసరావు /NLAP0031001309/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.99/18, డోర్ నెం.4/206 దగ్గర, యాదవ బజార్, పాతూర్ రోడ్, తిరువూరు నగర పంచాయతీ, తిరువూరు మండలం, డిగ్రీ కళాశాల దగ్గర, పి.ఓ. తిరువూరు బజార్, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్: 521235	20-11-2023 Rs. 12,93,285/-	05-02-2024

తేది: 11 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా ప్రకటన

రెఫరెన్స్: ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్-రూల్ (1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నం.54 ఆఫ్ 2002) క్రింద దిగువ ఇవ్వబడిన దాని సదరు తేదీలలో జారీచేయబడిన డిమాండ్ నోటీసు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, మీరు ఋణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరించిన తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. మీరు ఋణగ్రహీత అందరు, నిర్ణీత సమయంలోగా సదరు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందియున్నందున, **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** షార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) యొక్క నియమాల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తుంది మరియు దాని క్రింద, ఇందు దిగువ పేర్కొన్నట్లుగా సెక్యూర్డ్ అసెట్స్‌ను **స్వాధీనం చేసుకుంటుంది.**

క్ర. సం.	ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/ హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ.లలో)	స్వాధీనతా తేది
1	పెదపూడి వెంకట సుజాతా లక్ష్మి, కీ॥శే॥ పెదపూడి సత్యనారాయణ, కీ॥శే॥పెదపూడి సత్యనారణ యొక్క ఇతర చట్టబద్ధ ప్రతినిధులు	ఫ్లాట్ నం.1, ఆర్.ఎస్.నం.163/1, మాపిల్ ట్రీ, రాజులకాలనీ, ఎన్.హెచ్.16, విజయవాడ రోడ్, బాపులపాడు గ్రామం& పంచాయతీ, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆం.ప్ర.-521105.	04-12-2023	21,75,656	07-02-2024

ఋణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఋణగ్రహీత/ హామీదారు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు పై పేర్కొన్న తేదీన సదరు రూల్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. **ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సర్వజనులను** ఇందుమూలంగా హెచ్చరించడమేమగా, పై పేర్కొన్న ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌తోకాని దాని భాగంలోగాని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌**కు బకాయి మొత్తాలను దానిపై వడ్డీని పూర్తిగా చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై ఋణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 11.02.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

రోదసీ రంగంలో అంతర్జాతీయ కేంద్రంగా భారత్

- ఇస్రో చైర్మన్ సోమనాథ్



తిరువనంతపురం : రాకెట్‌లు, అంతరిక్ష నౌకలను రూపొందించి, ప్రయోగించేందుకు బహుళజాతి కంపెనీలకు భారత్ అంతర్జాతీయ కేంద్రంగా మారగల సత్తా వుందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించి బోయింగ్ వంటి కంపెనీలతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇక్కడ మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ (ఎంబిఐఎఫ్ఎల్-24) కార్యక్రమంలో మాజీ ఇస్రో ఇంజనీర్, అవార్డు పొందిన రచయిత వి.జె.జేమ్స్‌తో మాట్లాడుతూ సోమనాథ్ పై వ్యాఖ్యలు చేశారు. భారత్ నుండే రాకెట్‌లు రూపొందించి, ఎందుకు ప్రారంభించరాదు? అంటే దానికోసం ఇక్కడ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధిపరచాల్సిన అవసరం వుందన్నారు. చంద్రయాన్, ఆదిత్య మిషన్‌ల మాదిరిగా శాస్త్రీయ పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించే మరిన్ని మిషన్‌లు చేపట్టాలని ఇస్రో భావిస్తోందని చెప్పారు. 2040కల్లా చంద్రుని ఉపరితలంపై భారతీయ భూమి వుండాలన్నారు. ఆ దార్శనికత, లక్ష్య సాధన దిశగా ఇప్పుడు తాము పని చేస్తున్నామని చెప్పారు.

తమిళ జాలర్లపై దాడులు, అరెస్టుపై ప్రధానికి స్టాలిన్ లేఖ

చెన్నై : కొంతకాలంగా శ్రీలంక జలాల్లో వేటకు వెళ్లిన తమిళ జాలర్లను అరెస్టు చేయడం.. వారిపై దాడులకు జరుగుతుండడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. దీనిపై ఆయన ప్రధాని మోడీకి లేఖ రాశారు. మత్స్యకారులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం దౌత్యపరమైన చర్చలను వేగవంతం చేయాలని కోరారు. గతేడాది శ్రీలంక అధికారులు 243 మందిని అరెస్టు చేశారని.. 37 పడవలను స్వాధీనం చేసుకున్నారని స్టాలిన్ గుర్తు చేశారు. ఇటీవల 12 పడవలు సహా 88 మందిని అదుపులోకి తీసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని తరాలుగా చేపల వేటకు ఈ జలాలను ఉపయోగిస్తున్నారు. దాడుల కారణంగా వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మత్స్యకారులు సహా అధికారులు స్వాధీనం చేసుకున్న బోట్లను విడిపించేలా శ్రీలంకతో దౌత్యపరంగా చర్చించాలి. స్వాధీనం చేసుకున్న పడవలను అక్కడి ప్రభుత్వం జాతీయం చేయడం వల్ల వాటిని వెనక్కి తెచ్చుకునేందుకు వీలు పడడం లేదు. దీంతో జాలర్ల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నాయి" అని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు.

27 చోట్ల ఎన్ఐఎ సోదాలు

తమిళనాడులో ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) సోదాలు కొనసాగుతున్నాయి. శనివారం తెల్లవారుజాము నుండి రాష్ట్రంలోని 8 జిల్లాల్లో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. కోయంబత్తూరు, చెన్నై, తిరుచ్చి సహా 27 ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు చేస్తున్నారు. ఎనిమిది మండలాల్లో ఎన్ఐఏ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. కాగా, 2019 కోయంబత్తూరు కారు పేలుడు కేసుకు సంబంధించి కీలమైన సమాచారం మేరకు ఎన్ఐఏ తనిఖీలు నిర్వహిస్తోంది.

కెనడాలో రోడ్డు ప్రమాదం: ముగ్గురు భారతీయుల మృతి

న్యూఢిల్లీ : కెనడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతి చెందారు. గ్రేటర్ టొరంటోని బ్రాంప్టన్ పట్టణంలో గురువారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగినట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. మరణించిన వారిని రితిక్ ఛబ్రా(23), అతని తమ్ముడు రోహన్(22), గౌరవ్ ఫాస్గే(24)గా గుర్తించారు. ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురూ బ్రాంప్టన్‌లోని ఓ అపార్ట్‌మెంటులో ఉంటున్నట్టు వెల్లడించారు. ఛబ్రా సోదరులు చండీగఢ్‌కు చెందినవారు కాగా.. ఫాస్గే పూణేకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు.

ఇజ్రాయిల్ క్రెడిట్ రేటింగ్స్‌ను తగ్గించిన మూడీస్

జెరూసలేం : ఇజ్రాయిల్ ప్రభుత్వ క్రెడిట్ రేటింగ్స్‌ను మొట్టమొదటిసారిగా మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ శుక్రవారం రాత్రి తగ్గించింది. ఈ మేరకు ఇజ్రాయిల్ ప్రభుత్వ కాన్ టివి న్యూస్ వెల్లడించింది. ఇప్పటివరకు ఎ వన్‌గా వున్న రేటింగ్‌ను ఎ టు కి తగ్గించింది. 'సుస్థిరమైన' స్థాయి నుండి 'నెగిటివ్' స్థాయికి మార్చింది. హమస్‌పై యుద్ధాన్ని ప్రారంభించిన 12 రోజులకు అంటే అక్టోబరు 19న ఇజ్రాయిల్ ఎ వన్ క్రెడిట్ రేటింగ్‌ను తగ్గించేందుకు సమీక్ష కోసం పెట్టినట్లు మూడీస్ తెలిపింది. అనూహ్యమైన, హింసాత్మక ఘర్షణగా ఆ సైనిక చర్యను వ్యాఖ్యానించింది. సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధం, వాటి పర్యవసానాలన్నీ ఇజ్రాయిల్‌కు రాజకీయ ముప్పును కలిగించే అవకాశాలు ఎక్కువున్నాయని అదే ఈ రేటింగ్స్ తగ్గించడానికి ప్రధాన కారణమని మూడీస్ పేర్కొంది. ఈ యుద్ధం వల్ల ఇజ్రాయిల్ ప్రభుత్వ, శాసన సంస్థలు బలహీనపడతాయని, ఆర్థిక బలం కూడా తగ్గుతుందని తెలిపింది. ఇజ్రాయిల్ ప్రభుత్వ రుణాలు అధ్వాన్న స్థితిలో వున్నాయని పేర్కొంది. కాగా దీనిపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తీవ్రంగా స్పందిస్తూ, ఇజ్రాయిల్ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వుందని స్పష్టం చేశారు. ఇలా రేటింగ్స్ తగ్గడమన్నది ఆర్థిక వ్యవస్థకు సంబంధం లేదని అన్నారు. ఈ యుద్ధంలో విజయం సాధిస్తే మళ్లీ ఈ రేటింగ్ పెరుగుతుందని, తాము విజయం సాధిస్తామని చెప్పారు.

బిజెపి నయవంచనకు పరాకాష్ట

- చరణ్‌సింగ్, స్వామినాథన్‌ల ఆశయాల అమలేది ?
- కనీస మద్దతు ధర ఇవ్వకుండా మోసగిస్తున్న మోడీ సర్కార్
- ఆశయాలు నెరవేర్చకుండా అవార్డులివ్వడమంటే అవహేళన చేయడమే
- ఎఐకెఎస్, ఎస్‌కెఎం విమర్శ

న్యూఢిల్లీ : చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించడం బిజెపి ప్రభుత్వ నయ వంచనకు పరాకాష్ట అని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)లు విమర్శించాయి. వారి ఆశయాలకు సమాధి కడుతూ, ఇప్పుడు వారికి అవార్డులు ప్రకటించారని, ఇది హేళన చేయడమేనని విమర్శించాయి. గత పదేళ్ళుగా ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను కప్పి పుచ్చుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారంటూ మోడీ ప్రభుత్వంపై ఎఐకెఎస్, ఎస్‌కెఎం నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలె ఒక ప్రకటన జారీ చేశారు.

మోడీ ప్రభుత్వ పాలనలో 2020-21లో మూడు వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైతాంగం ఏడాది పొడవునా సాగించిన పోరాటం సందర్భంగా దేశంలోని పలు ప్రాంతాల్లో 750 మందికి పైగా రైతులు

అమరులయ్యారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆ ప్రకటన పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీ ఇచ్చినా ఇప్పటికీ అందులోని చాలా కుటుంబాల వారికి ఎలాంటి నష్టపరిహారం దక్కలేదని అన్నారు. ఫ్యూడల్ వ్యతిరేక రైతు నేతగా అందరికీ చిరపరిచితులైన చౌదరి చరణ్ సింగ్ స్వంత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖెరీలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్యకు కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తేని ప్రత్యక్షంగా బాధ్యులైనా దాని గురించి పట్టించుకోకుండా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు పడాల్సిన విషయమని విమర్శించారు. అంతకన్నా అధ్వాన్నమైన విషయమేమంటే, హత్య చేసినందుకు జైలు కెళ్ళాల్సిన ఆ మంత్రి ఇంకా మోడీ కేబినెట్‌లో వున్నారని అన్నారు.

గత పదేళ్ళ మోడీ పాలనలోనే లక్ష మందికి పైగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎన్‌సిఆర్‌బి డేటా ద్వారా వెల్లడవుతోంది. సమగ్ర ఉత్పత్తి వ్యయం సి2 ప్లస్ 50 శాతానికి ఒకటిన్నర రెట్లు చొప్పున కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలంటూ డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతాంగ కమిషన్ (ఎన్‌సిఎఫ్) చేసిన అత్యంత ముఖ్యమైన సిఫార్సును అమలు చేయడానికి ఈ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించడమే ఇంతటి మానవ విషాదానికి ప్రధాన కారణంగా వుంది.

50శాతం నికర లాభానికి హామీ కల్పించడం ద్వారా వ్యవసాయంలో లాభదాయకతను పెంచుతామంటూ 2014 ఎన్నికల ప్రణాళికలో బిజెపి హామీ ఇచ్చింది. ఆ సమయంలో ఎన్నికల ప్రచారంలో 400కి పైగా సభల్లో మోడీ ఇదే హామీ ఇచ్చారు. కానీ అధికారానికి వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వం చేసిందేమిటి? ఆహార ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధరగా ఉపకరణాల వ్యయం ప్లస్ 50శాతం ఇవ్వాలంటే సాధ్యపడదని 2015 ఫిబ్రవరి 15న సుప్రీం కోర్టులో అఫిడవిట్ అందచేసింది. దీనివల్ల మార్కెట్ అతలాకుతలమవుతుందని పేర్కొంది. అప్పటి నుండి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల్లో వేటినీ అమలు చేయడానికి తిరస్కరిస్తూనే వుందని ఆ ప్రకటన విమర్శించింది.

రైతు రుణాలను రద్దు చేస్తామంటూ ఆనాడు ఎన్నికల హామీ ఇచ్చారు, కానీ ఈ పదేళ్ళలో ఒక్క రూపాయి కూడా రద్దు చేయలేదన్నారు. కానీ మరోపక్క తన ఆశ్రితులైన కార్పొరేట్లకు చెందిన 15లక్షల కోట్ల రూపాయిల రుణాలను మాత్రం రద్దు చేశారని రైతు నేతలు విమర్శించారు.

చరణ్ సింగ్, స్వామినాథన్‌లు తమ జీవితాంతం చేసిన కృషికి, ఆలోచనా ధోరణికి పూర్తి విరుద్ధంగా ఈనాడు మోడీ ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి పంథా కొనసాగుతోందని ఎఐకెఎస్, ఎస్‌కెఎం విమర్శించాయి. ఇప్పటికే ఈ పంథా, వైఖరి భారత వ్యవసాయ రంగం, రైతాంగం నాశనమవడానికి దారి తీశాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త బూటకపు విధానాన్ని, నయ వంచనను రైతాంగం తెలుసుకోవాలని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఓడించడం ద్వారా తమ ఆగ్రహాన్ని ప్రదర్శించాలని ఆ ప్రకటన పిలుపిచ్చింది. ఈ నెల 16న జరగబోయే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరింది.

జర్నలిస్టుపై బిజెపి కార్యకర్తల దాడి

న్యూఢిల్లీ : బిజెపి నేత ఎల్‌కె అద్వానీకి కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడాన్ని విమర్శిస్తూ వ్యాఖ్యలు చేసిన ఒక పాత్రికేయుడిపై సంఘ్ పరివార్ మూకలు దాడికి పాల్పడాయి. ఈ నెల 4న ప్రముఖ జర్నలిస్టు నిఖిల్ వాగ్లే అద్వానీకి భారత రత్న ప్రకటించడంపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందిస్తూ 'అల్లర్లుకు పాల్పడిన ఒక వ్యక్తి..అల్లర్లకు పాల్పడిన మరొక వ్యక్తికి పురస్కారం ప్రకటించారు' అని పేర్కొన్నారు. దీంతో అప్పటినుంచి అతనిపై సంఘ్ పరివార్ మూకలు తీవ్రస్థాయిలో ట్రోలింగ్ చేశాయి. తాజాగా శుక్రవారం రాత్రి పూనెలో బిజెపి కార్యకర్తలు అతని కారుపై దాడి చేశారు. కారు అద్దాల్ని పగలగొట్టారు. ఈ మేరకు ఆయన దాడికి సంబంధించి శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇప్పటివరకు ఆరు దాడులను ఎదుర్కొన్నాను. నిన్న రాత్రి జరిగిన దాడి అత్యంత దారుణం. రాళ్ల కర్రలు, హాకీ స్టిక్‌లు, రాడ్‌లు, గుడ్లు, సిరా ఇలా ఏవి పడితే వాటన్నింటినీ వాడారు. కేవలం అరగంటలో నాలుసార్లు నన్ను వెంబడించి చుట్టుముట్టారు. ఈ దాడి పోలీసుల అండతోనే జరిగింది.' అని ఆయన పోస్టులో ఏర్కొన్నారు. పూలే- అంబేద్కర్ ఆశీస్సులతోనే నిన్న మనమందరం బతికామని నా నమ్మకం అని ఎక్స్‌లో పేర్కొన్నారు. బిజెపి కార్యకర్తల దాడులకు తాను ఏమాత్రం భయపడిపోనని వాగ్లే స్పష్టం చేశారు. 'ఫాసిజాన్ని ఓడించేందుకు మహారాష్ట్రను గెలిపిస్తాం. ఇలాంటి పిరికిదాడులకు భయపడే సంస్కృతి మనకు లేదు. ఈ దేశం హిందూ పాకిస్తాన్‌గా మారకుండా ఉండాలంటే మళ్లీ నా ప్రాణాలను పణంగా పెడతాను' అని వాగ్లే వ్యాఖ్యానించారు. మరోవైపు అద్వానీకిచ్చిన భారతరత్న అవార్డుకు సంబంధించి వాగ్లే మోడీపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిజెపి సీనియర్ నేత సునీల్ దేవధర్ శుక్రవారం విశ్రాంబాగ్ పోలీస్‌స్టేషన్‌లో వాగ్లేపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 153 ఎ (వివిధ సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం, 500 (పరువునష్టం కోసం శిక్ష), 505 (బహిరంగ దుశ్చర్యలకు దారితీసే ప్రకటనలు) కింద వాగ్లేపై బిజెపి నేత సునీల్ కేసు నమోదు చేశారు. నిఖిల్ వాగ్లేపై బిజెపి కార్యకర్తలు తీవ్రంగా దాడికి పాల్పడటాన్ని ఎన్‌సిపి (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ) ఎంపి సుప్రియా సూలే తీవ్రంగా ఖండించారు. బిజెపికి అల్లర్లు చేయడానికి లైసెన్స్ ఎవరు ఇచ్చారు అని ఆమె ప్రశ్నించారు. శివసేన (యుబిటి) నాయకుడు సంజయ్ రౌత్ కూడా ఈ దాడిని ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న బిజెపి కార్యకర్త ఎవరైనా సరే వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

పంజాబ్-హర్యానా సరిహద్దు మూసివేత

- 13న 'ఢిల్లీ ఛలో'కు రైతుల పిలుపు

అంబాలా/పాటియాలా : ఓ వైపు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న 'ఢిల్లీ ఛలో' కార్యక్రమానికి రైతులు సన్నద్ధమవుతుంటే మరోవైపు దానిని అడ్డుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దును మూసివేశారు. అంబాలా, పాటియాలా పోలీసులు తమ తమ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వాహనాలను వేర్వేరు మార్గాల్లో పంపుతున్నారు. కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అంబాలాలోని శంభూ టోల్‌ప్లాజా సమీపంలో వాహనాలను ఆపేందుకు వీలుగా సిమెంట్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ఉన్న పాటియాలా-శంభూ సరిహద్దు వద్ద వాహనాల రాకపోకలను ఇప్పటికే నిలిపివేశారు. శంభూ నుండి అంబాల వెళ్లే వాహనాలను కూడా అడ్డుకుంటున్నారు. నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాల్లో నిరసనలకు రైతులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఢిల్లీ-నోయిడా సరిహద్దులో గురువారం పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు భారీగా మోహరించి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతుల నిరసన నేపథ్యంలో ముగ్గురు మంత్రులతో కూడిన బృందం చండీఘర్‌లో రైతు సంఘాల నేతలతో చర్చలు జరిపింది.

ఎన్నికలకు ముందే సిఎఎ అమలు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని 2019 డిసెంబరులో పార్లమెంట్ ఆమోదించిన విషయం తెలిసిందే. టైమ్స్ మీడియా గ్రూప్ న్యూఢిల్లీలో శనివారం నిర్వహించిన 'ఇటి నౌ గ్లోబల్ సమ్మిట్-2024'లో ఆయన మాట్లాడారు. కొన్ని దేశాల్లో మైనారిటీలు వేధింపులకు గురవుతున్నారని, ఆ దేశాల నుండి వలస వచ్చే శరణార్థులను ఆహ్వానిస్తామని, వారికి భారత పౌరసత్వం కల్పిస్తామని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ నిలబెట్టుకోలేకపోయిందని అమిత్ షా పేర్కొన్నారు. తాము ఇప్పుడు ఆ హామీనే నెరవేరుస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

2014 డిసెంబర్ 31వ తేదీకి ముందు బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుండి వలస వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, క్రైస్తవులు సహా ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేందుకు 2019లో మోడీ ప్రభుత్వం సిఎఎను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

400కు పైగా స్థానాల్లో ఎన్‌డిఎ..

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 400 పైగా స్థానాల్లో ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని, బిజెపి ఒక్కటే 370 స్థానాలను కైవసం చేసుకుంటుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని వ్యాఖ్యానించారు. తాము మరోసారి ప్రతిపక్ష స్థానంలో కూర్చోవాల్సి ఉంటుందన్న వాస్తవాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ఇప్పటికే గుర్తించాయని చెప్పారు. రాజ్యాంగంలోని 370వ అధికరణను రద్దు చేశామని, అందువల్ల రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎన్‌డిఎను ఆదరిస్తారన్న నమ్మకం తమకుందని చెప్పారు.

17వ లోక్‌సభ తీరు తెన్నులు

- 222 బిల్లులు ఆమోదం
- 1,354 గంటల పాటు భేటీ
- 387 గంటల సమయం వృథా
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

17వ లోక్‌సభ పని ఉత్పాదకత దాదాపు 97 శాతం జరిగిందని, ఇది గత 5 లోక్‌సభలలో అత్యధికమని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అన్నారు. జనవరి 31న ప్రారంభమైన 17వ లోక్‌సభ 15వ సెషన్ శనివారం ముగిసింది. దీంతో 17వ లోక్‌సభ కూడా ముగిసినట్టైంది. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ 2019 జూన్ 17న 17వ లోక్‌సభ మొదటి సమావేశం ప్రారంభమైందని, ఈ లోక్‌సభలో 543 మంది సభ్యులలో 540 మంది సభ్యులు సభలో చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు. 17వ లోక్‌సభలో మహిళలకు అత్యధిక ప్రాతినిధ్యం ఉందని, సభా కార్యకలాపాలలో వారు చురుకుగా పాల్గొన్నారని అన్నారు. మొత్తం 15 సెషన్ ల్లో 274 సిట్టింగ్ లు జరగగా, 1,354 గంటలపాటు జరిగాయని అన్నారు. సభ నిర్ణీత సమయం కంటే 345 గంటల పాటు అదనంగా జరిగిందని, ఈ లోక్‌సభలో అంతరాయాలతో మొత్తం 387 గంటల సమయం వృథా అయిందని అన్నారు. ఐదేళ్లలో 222 బిల్లులు ఆమోదించామని, ఈ క్రమంలో 202 బిల్లులు ప్రవేశపెట్టగా 11 బిల్లులను ప్రభుత్వం వెనక్కి తీసుకుందని తెలిపారు.నారీ శక్తి వందన్ బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, ఇండియన్ జ్యుడీషియల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ బిల్లు, ఇండియన్ సివిల్ సెక్యూరిటీ కోడ్, సోషల్ సెక్యూరిటీ కోడ్, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, ముస్లిం మహిళలు (వివాహాలపై హక్కుల పరిరక్షణ) బిల్లు, వినియోగదారుల రక్షణ బిల్లు, ప్రత్యక్ష పన్ను వివాదాలు ట్రస్ట్ బిల్లు, లేబర్ కోడ్స్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ మొదలైన అనేక చారిత్రాత్మక బిల్లులు ఆమోదించాయని అన్నారు.

లోక్‌సభలో 4,663 స్టార్ ప్రశ్నలు జాబితా అయ్యాయని, అందులో 1,116 ప్రశ్నలకు మౌఖిక సమాధానాలు ఇచ్చారని అన్నారు. అదే సమయంలో, 55,889 అన్ స్టార్ ప్రశ్నలు కూడా అడిగారు. సభలో లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారని అన్నారు.

ఈ లోక్‌సభలో 729 ప్రైవేట్ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. సంబంధిత మంత్రులు 26,750 పేపర్లను టేబుల్‌పై పెట్టారని అన్నారు. జీరో అవర్ కింద 5,568 అంశాలు లేవనెత్తగా, రూల్ 377 కింద 4,869 అంశాలను లేవనెత్తారని తెలిపారు. 18 జూలై 2019న జీరో అవర్‌లో ఒకే రోజు మొత్తం 161 అంశాలు లేవనెత్తాయని, 17వ లోక్‌సభ మొదటి సెషన్‌లో జీరో అవర్‌లో 1,066 అంశాలు లేవనెత్తడం రికార్డు అని అన్నారు.

లోక్‌సభలో వివిధ అంశాలపై మంత్రులు 534 ప్రకటనలు చేశారని, రూల్ 193 కింద 12 అంశాలపై స్వల్పకాలిక చర్చలు జరిగాయని అన్నారు. ఈ లోక్‌సభలో పార్లమెంటరీ కమిటీలు మొత్తం 691 నివేదికలను సమర్పించాయని, పార్లమెంటరీ కమిటీల సిఫార్సుల్లో 69 శాతానికి పైగా ప్రభుత్వం ఆమోదించిందని అన్నారు. లోక్‌సభలో దాదాపు రూ. 875 కోట్ల ఆదా జరిగిందని, ఇది సచివాలయ బడ్జెట్‌లో 23 శాతమని బిర్లా పేర్కొన్నారు. ఈ లోక్‌సభలో ఈ క్యాంటీన్ సబ్సిడీ పూర్తిగా రద్దు చేశామని, సుమారు రూ.15 కోట్లు ఆదా అవుతుందని అన్నారు. రాజ్యాంగ పరిషత్‌లో ముఖద్వారం లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు లోక్‌సభ టీవీ, రాజ్యసభ టీవీలను విలీనం చేయడం వల్ల కోట్ల ఆదా అయ్యాయని అన్నారు. 16 దేశాలకు చెందిన పార్లమెంటరీ ప్రతినిధులు ఇండియాకు చేరుకున్నారని. అంతేకాకుండా దేశం నుంచి 42 మంది ప్రతినిధులు విదేశాలకు వెళ్లారని అన్నారు.

పాక్‌లో రాజకీయ అనిశ్చితి !

ఇమ్రాన్ ఖాన్ పార్టీని అడ్డుకునేందుకు సైన్యం యత్నం

తెరపైకి నవాజ్ షరీఫ్, బిలావల్ సంకీర్ణం

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. నేరుగా ఎన్నికలు నిర్వహించిన 264 పార్లమెంటు స్థానాలకు గాను 256 స్థానాల ఫలితాలు ఇప్పటివరకు వెల్లడి కాగా, ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పిటిఐ బలపరిచిన ఇండిపెండెంటు అభ్యర్థులు 93 స్థానాలు గెలుచుకున్నారు. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్తాన్ ముస్లిం లీగ (ఎన్) కు 73 స్థానాలు రాగా, బిలావల్ జర్దారీ భుట్టో సారథ్యంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)కి 54 స్థానాలు దక్కాయి. ఇతర చిన్న పార్టీలకు 36 స్థానాలు లభించాయి. సర్వశక్తివంతమైన సైన్యాన్ని ఎదిరించి అనూహ్య విజయం సాధించిన ఇమ్రాన్ ఖాన్ బలపరిచిన ఇండిపెండెంట్లు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశాలు అన్వేషిస్తున్నారు. యుద్ధాల్లో ఓడినా, ఎన్నికల్లో ఎన్నడూ ఓడని పాక్ సైన్యం ఇప్పుడు ఇమ్రాన్‌కు అధికారం దక్కకుండా చూసేందుకు నవాజ్ షరీఫ్, బిలావల్ జర్దారీ భుట్టోతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడేలా పావులు కదుపుతోంది. అనిశ్చితిని తొలగించేందుకు విభేదాలను పక్కన పెట్టి ఆ రెండు పార్టీలు చేతులు కలపాలని సైన్యం కోరింది. దీనికి ఆ రెండు పార్టీలు అంగీకరించినట్లు తెలిసింది. ఎన్నికల్లో సైన్యం దన్నుతో పెద్దయెత్తున రిగ్గింగ్, అక్రమాలు, ఫలితాల తారుమారు వంటి అవకతవకలు చోటు చేసుకున్నాయని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. విదేశీ పరిశీలకులు కూడా ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

లండన్ ప్లాన్ ఫెయిల్ : ఇమ్రాన్

ఎన్నికల ఫలితాలు తారుమారవుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో పిటిఐ మద్దతుదారులు పెషావర్‌లోని తాత్కాలిక ఎన్నికల కమిషన్ కార్యాలయం వెలుపల నిరసనలకు దిగారు. మొబైల్ సర్వీసులను నిషేధించడం సిగ్గు చేటైన విషయమని పిటిఐ విమర్శించింది. అర్ధరాత్రికల్లా మొత్తం ఫలితాలు ప్రకటించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించింది. ఫలితాలను సకాలంలో ప్రకటించే రాజ్యాంగబద్ధమైన పాత్రను నిర్వర్తించడంలో పాక్ ఎన్నికల కమిషన్ విఫలమైందని విమర్శించింది. కేంద్రంలోనూ, పంజాబ్, ఖైబర్ ప్రావిన్స్‌ల్లో తామే ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. జైలు నుండే పిటిఐ వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఎఐ వాయిస్‌తో చేసిన విజయోత్సవ ప్రసంగం ఆడియో క్లిప్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. నవాజ్ షరీఫ్ అమలు చేయాలనుకున్న లండన్ ప్లాన్ విఫలమైందని వ్యాఖ్యానించారు. పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రజాస్వామ్య ప్రక్రియలో క్రియాశీలంగా పాల్గొన్నారని అన్నారు.

దర్యాప్తుకు అమెరికా, బ్రిటన్, ఇయు విజ్ఞప్తి

పాక్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు, మోసం జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మొత్తంగా ఆ ఎన్నికల ప్రక్రియపై దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం వుందని అమెరికా, బ్రిటన్, యురోపియన్ యూనియన్‌లు పిలుపిచ్చాయి. పాక్‌లో పరిస్థితుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.

ఓటు బ్యాంకు కోసమే 'రత్నాలు'

- సీతారాం ఏచూరి

తిరువనంతపురం : దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న'ను కూడా బిజెపి ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటు అని సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. తిరువనంతపురంలో 'అయోధ్య తదనంతరం భారతదేశం' పేరిట మలయాళ మీడియా సంస్థ 'మాతృభూమి' శనివారం నిర్వహించిన సాహిత్యోత్సవ సెమినార్‌లో ఏచూరి ప్రసంగించారు. ఓటు బ్యాంకు కోసమే ఒకే ఏడాది, అందునా ఎన్నికల వేళ పలువురికి 'భారతరత్న' పురస్కారాన్ని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, ఇది అత్యున్నత పురస్కారాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకుర్‌కు మోడీ ప్రభుత్వం భారత రత్న ప్రకటించగా..జెడియు నేత, ఆ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎన్‌డిఎ పంచన చేరిపోయారని ఏచూరి తెలిపారు. ఇప్పుడు జయంత్ సింగ్‌కు చెందిన ఆర్‌ఎల్‌డిని ఎన్‌డిఎలోకి లాగేందుకే ఆయన తాత అయిన చరణ్ సింగ్‌కు భారతరత్నను మోడీ సర్కార్ ప్రకటించిందని పేర్కొన్నారు. కీర్తిశేషులు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా ఈ ఏడాది భారతరత్న ప్రకటించారని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేలా చారిత్రాత్మక సమ్మె చేపట్టిన వ్యవసాయదారుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకే ఈ ఎత్తుగడను మోడీ సర్కార్ వేసిందని ఏచూరి పేర్కొన్నారు. హిందూత్వ అనేది కేవలం ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి రాజకీయ కార్యక్రమం తప్ప మరొకటి కాదన్నారు. అందువల్ల అయోధ్యలో ప్రాణప్రతిష్ట కార్యక్రమం దేశ చరిత్రలో ఎటువంటి పరిస్థితుల్లోనూ మైలురాయి కాబోదన్నారు. అయోధ్య ఆలయం ప్రారంభం అనంతరం కూడా భారత్ ఎప్పటిలాగే ఉంటుందని తెలిపారు.

జెఎన్‌యు విద్యార్థి సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని అడ్డుకునేందుకు యత్నిస్తున్న ఎబివివి కార్యకర్తలు

జెఎన్‌యులో రెచ్చిపోయిన ఎబివిపి కార్యకర్తలు

- ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులపై దాడి - పలువురికి గాయాలు

న్యూఢిల్లీ: జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో బిజెపి అనుబంధ విద్యార్థి సంఘం ఎబివిపి మరోమారు కండకావరాన్ని ప్రదర్శించింది. గుర్తింపు విద్యార్థి సంఘం ఎన్నికల ముందు శుక్రవారం సాయంత్రం యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తుండగా.. మారణాయుధాలతో సమావేశ మందిరంలోకి చొచ్చుకొచ్చిన ఎబివిపి కార్యకర్తలు విచక్షణరాహిత్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో ఎస్‌ఎఫ్‌ఐ నేత, జెఎన్‌యు అధ్యక్షులు ఐషి ఘోష్‌తో సహా పలువురు గాయపడ్డారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, పరిశోధక విద్యార్థి ఉన్మేష్ తలపై తీవ్ర గాయమైంది. ఎన్నికలు జరిగితే ఘోర పరాజయం తప్పదన్న భయంతోనే క్యాంపస్‌లో ఎబివిపి, కాషాయ మూకలు హింసకు తెరలేపారని ఎస్‌ఎఫ్‌ఐ తదితర సంఘాల నాయకులు విమర్శించారు. ఈ హింసాకాండ నేపథ్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేసినట్లు ఐషి ఘోష్ తెలిపారు. ఛండీగఢ్ మేయర్ ఎన్నికల తరహాలో ఇక్కడ విద్యార్థి గుర్తింపు సంఘ ఎన్నికలను కూడా రిగ్గింగ్ చేసేందుకు ఎబివిపి ప్రయత్నిస్తోందన్నారు. కాగా, ఢిల్లీ యూనివర్సిటీలో శుక్రవారం రాత్రి ఎఐఎస్ఎ నిర్వహించిన కార్యక్రమంలోనూ ఎబివిపి కార్యకర్తలు విద్యార్థులపైనా, ఉపాధ్యాయులపైనా దాడులకు పాల్పడింది.

ఎంపిగా జైరాం రమేష్ అనర్హుడు !

- ఆగ్రహంతో ఊగిపోయిన చైర్మన్ ధన్‌కర్

న్యూఢిల్లీ : ఆర్‌ఎల్‌డి చీఫ్ జయంత్ సింగ్‌పై వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్‌పై రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో వుండేందుకు కూడా 'మీకు అర్హత లేదు' అంటూ తీవ్రంగా మందలించారు. తన తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారత రత్న పురస్కారం ప్రకటించడంపై సభలో మాట్లాడేందుకు జయంత్ సింగ్‌ను అనుమతించాలని ధన్‌కర్ నిర్ణయించడంపై కాంగ్రెస్ తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. వాస్తవానికి ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం జయంత్ మాట్లాడేందుకు వీల్లేదు. దీంతో ప్రతిపక్షాలు అభ్యంతరం తెలిపాయి. ఫలితంగా పాలక, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్యుద్ధం చోటు చేసుకుంది. సభలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో జైరాం రమేష్ ఏవో వ్యాఖ్యలు చేశారు. జయంత్‌పై చేసిన వ్యాఖ్యలకు రమేష్‌ను ఉద్దేశిస్తూ సభా చైర్మన్ హెచ్చరించారు. "జయంత్‌తో జైరాం రమేష్ ఏమన్నారో నేను విన్నాను. శ్మశానంలో కూడా పండగ చేసుకోగల వ్యక్తి మీరు (రమేష్)" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఏ నిబంధన కింద జయంత్‌కు అవకాశం ఇచ్చారో చెప్పాలని ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కోరారు. భారతరత్నతో నేతలను గౌరవించడంపై చర్చే లేదన్నారు. ఒకవేళ ఎవరైనా మాట్లాడాలనుకుంటనే ఏ నిబందన కింద అనుమతించారో కూడా చెప్పాలన్నారు. తమకు కూడా అవకాశం ఇవ్వాలన్నారు. కాగా ఖర్గే లేవనెత్తిన అభ్యంతరాల పట్ల ధన్‌కర్ అసంతృప్తి వ్యకం చేశారు. చరణ్ సింగ్‌ను, ఆయన వారసత్వాన్ని అవమానిస్తున్నారని ధన్‌కర్ అన్నారు.

పంజాబ్‌లోనూ ఇంటి వద్దకే రేషన్

- లాంఛనంగా ప్రారంభించిన కేజ్రీవాల్, భగవంత్ మాన్

ఖన్నా (పంజాబ్) : ఇంటి వద్దకే రేషన్ సరుకులను సరఫరా చేసే కార్యాక్రమానికి తాజాగా పంజాబ్ శ్రీకారం చుట్టింది. 'ఘర్ ఘర్ ముఫ్త్ రేషన్' పేరిట చేపట్టిన ఈ కార్యాక్రమాన్ని ఆమాద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్..పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్‌తో కలిసి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖన్నాలో నిర్వహించిన బహిరంగ సభలో భగవంత్ సింగ్ మాన్ మాట్లాడుతూ 'ఇంటి వద్దకే రేషన్' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది పైగా వినియోగదారులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. కొత్త పథకం ద్వారా నాణ్యమైన గోదుమ పిండి, బియ్యం ఇంటి వద్దకే సరఫరా అవుతాయని తెలిపారు. ఆప్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు నాణ్యమైన వైద్య, విద్యా సేవలందిస్తున్నామని, యువతకు ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, ప్రజలకు ఉచిత విద్యుత్ కూడా అందుతోందని పంజాబ్ ధేదీప్యమానంగా వెలుగులు విరజిమ్ముతోందని గొప్పలు చెప్పారు. దీనంతటికీ కారణం తమ అధినేత కేజ్రీవాల్ అందిస్తున్న మార్గదర్శనమేనన్నారు. జివికె పవర్ ప్రయివేటు కంపెనీ నుంచి విద్యుత్ ఉత్పత్తి సంస్థ గోయింద్వాల్ పవర్ ప్లాంట్‌ను కొనుగోలు చేయడం ద్వారా ఆప్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను తమకు నచ్చినవారికి కారుచౌకగా అమ్మేశాయని ఆయన విమర్శించారు.

పంజాబ్‌లో అన్ని స్థానాల్లోనూ ఆప్ అభ్యర్థుల పోటీ

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాల్లోనూ, అలాగే ఛండీగఢ్‌లో ఒక స్థానంలోనూ పోటీ చేస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. రెండేళ్ల కిందట ప్రజల ఆశీస్సులతో పంజాబ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని, 117 అసెంబ్లీ స్థానాల్లో 92 చోట్ల విజయాన్ని కట్టబెట్టారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

మీ కోసం

ఆకు కూరలను సూర్యరశ్మి తగలని ప్రదేశంలో ఉంచాలి. సూర్యరశ్మి తగిలితే ఆకుకూరలో ఉండే కెరోటిన్ అనే పోషక పదార్థం నశిస్తుంది.

జీవన సౌరభం

పని చెయ్యాలనుకునే వారికి దారి దొరుకుతుంది. చెయ్యొద్దనుకునే వారికి సాకు దొరుకుతుంది.

పిల్లల్లారా, వినండి!

ఎల్లలన్ని దాటి ఖ్యాతి రావలెనన్న
కల్లలాడకండి పిల్లలార! మీరు
చల్లనైన నవ్వు రువ్వుతూ ఉండాలి
ఎల్ల వేళలందు సహనమును చూపాలి

తల్లిదండ్రులకు గౌరవమునివ్వాలి
గిల్లికజ్జాలకు దూరముగ ఉండాలి
మెల్లిగా మధురముగ మాట్లాడాలి
తల్లి భారతి రుణము తీర్చుకోవాలి

లిల్లీ పువ్వుల మొక్కను పెంచాలి
ఢిల్లీ విశేషాలన్నీ తెలుసుకోవాలి
పల్లీలు, బెల్లమును కలిపి తినాలి
ఉల్లీ, వెల్లుల్లీ వంటలలో చేర్చాలి

ఇల్లు విలువ తెలిసి మసలుకోవాలి

ముల్లు లాగ మాటలతో గుచ్చకుండ
రెల్లుపూల మృదుగుణము చూపాలి
విల్లులాగ ఒళ్ళు వంచి కష్టించాలి

పిల్లలార! తెలిసి మసలుకొనుడు!
ఎల్లవేళలా చెలిమి నిలుపుకొనుడు!!

- గుడిపూడి రాధికారాణి,
94949 42583.



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న పండ్ల పేర్లను ఆంగ్ల అక్షరాలతో పక్కనే ఉన్న గళ్లల్లో నింపండి. 10వ నంబరు వేసిన పండు పేరు మీరు రాయకుండానే వచ్చేస్తుంది. చూడండి.

నేను గీసిన బొమ్మ

బుడుమూరు. వైనవి,
8వ తరగతి, కేంద్రీయ విద్యాలయ నెం1,
శ్రీ విజయ్ నగర్, విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'మనసున మనసై ...

'మనసున మనసై బ్రతుకున బ్రతుకై
మనసున మనసై బ్రతుకున బ్రతుకై
తోడొకరుండిన్న అదే భాగ్యము అదే స్వర్గము'

భార్యాభర్తల దాంపత్య జీవితాన్ని తెలియజేస్తూ 'డాక్టర్ చక్రవర్తి' సినిమాలో శ్రీశ్రీ రాసిన పాటను ఘంటసాల వెంకటేశ్వరరావు ఎంతో చక్కగా స్వరపర్చారు. పెళ్లి అనేది భార్యాభర్తల మధ్య ఒక పటిష్టమైన బంధం. ఈ బంధం ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, తోడూ నీడగా ఉంటూ సాగిపోవాలని, అంతకుమించిన సంపదా, సంతోషమూ మరొకటి ఉండవని ఈ పాట ద్వారా తెలియజెప్పారు.

నేడు ప్రపంచ వివాహ దినోత్సవం

మనం కన్నవాళ్లు, మనల్ని కన్నవాళ్లూ శాశ్వతంగా మన దగ్గరే ఉండరు. భార్య లేదా భర్త మాత్రమే కష్టసుఖాల్లో తోడుంటారు. నిత్యం తోడుంటారు. అప్పుడప్పుడు మనస్పర్థలు వచ్చినా కలిసి చర్చించుకోవాలి. సజావుగా పరిష్కరించుకోవాలి. 'నేనున్నానని.. నీకేం కాదని' అనే భరోసా పరస్పం ఇచ్చి పుచ్చుకోవాలి.

జీవితంలో కష్టాలు, సుఖాలు వస్తూ పోతూ ఉంటాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా... భార్య భర్త ఇరువురు పరస్పరం సాయం చేసుకుంటూ ముందుకు సాగుతుంటే పిల్లలు, ఆయా కుటుంబాలు ఎంతో సంతోషదాయకంగా ముందుకు సాగుతుంటాయి.

ప్రతిఒక్కరూ తమ జీవితానికి ఎలాంటి ఒడిదుడుకులు రాకుండా, భవిష్యత్తులో తోడుగా ఉంటారనే భావనతో 'పెళ్లి' అనే ప్రక్రియ ద్వారా కుటుంబ వ్యవస్థలోకి అడుగు పెడతారు. ఏ పద్ధతిలో పెళ్లి జరిగినా ఇద్దరు కలిసి జీవించటమే దాని సారాంశం. భార్యాభర్తలు ఇద్దరూ పరస్పర సహకారంతో గౌరవ భావంతో కొనసాగిస్తే జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చు. ప్రేమించి పెళ్లి చేసుకోవటం ఒక తంతు అయితే, పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లు మరో తంతుగా సాగుతుంటాయి. ఇవి కాకుండా ఆచారాల పేరుతోనూ, మతాలపేరుతోనూ, కులాలవారీగా కూడా వివిధ పద్ధతుల్లో వివాహ క్రతువులు జరుగుతుంటాయి. నేడు పెళ్లిళ్ల ట్రెండ్ ప్రపంచ వ్యాప్తంగా మారిపోయింది. ఉద్యోగమో, వ్యాపారమో, ఇతరత్రా వృత్తుల్లోనో, పని ప్రదేశాల్లో ఏర్పడిన పరిచయాలతో కూడా పెళ్లిళ్లు జరుగుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడివారైనా ఎక్కడివారినైనా ఇష్టపడి పెళ్లి చేసుకుంటుండటం తెలిసిందే.

కుటుంబ వ్యవస్థ బలోపేతానికి దోహదం

వివాహంతో ప్రతి మనిషికీ కొత్త జీవితం ఏర్పడుతుంది. భిన్న కుటుంబ నేపథ్యాలకు చెందిన ఇద్దరు ఒక్కటిగా చేరి సరికొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. వేర్వేరు నేపథ్యాల వల్ల, వేర్వేరు అవగాహనల వల్ల ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం, అభిరుచీ ఉండొచ్చు. అది చాలా సహజం. ఒకే జంటగా బతుకుతున్నప్పుడు ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకోవాలి. ఒకరి ఇష్టాఇష్టాలను మరొకరు పట్టించుకోవాలి. ఒకరి మాటే చెల్లుబాటు కావాలనుకోవటం సమాన భాగస్వామ్యం అవదు. పనుల్లోనూ ఒకరికొకరు సాయంగా సాగిపోవాలి.

అనవసర గొడవలకు పోతే చేదు జ్ఞాపకాలే మిగులుతాయి. ట్రెండ్‌ల పేరుతో సర్దుకుపోయే తత్వాన్ని మరిచిపోయి మనుషులను దూరం చేసుకోవద్దు. సినిమాల ప్రభావం, పెరుగుతున్న వినిమయ సంస్కృతి ప్రభావంలో పడకుండా జాగత్తగా ఉండాలి. చదువు, హోదా, సౌకర్యాలు, పేరుతో ఆలోచనల్లో మార్పులు సహజమే. అనుమానాలు, కలతలు, మనస్పర్థలు వచ్చినా నిరంతరం చర్చించుకుంటుంటే అన్నీ సర్దుకుపోతాయి. అప్పుడే ఎలాంటి భార్యాభర్తలు జీవితాంతం తోడునీడగా సాగిపోతారు.

దాంపత్య బంధం నిలబడాలంటే...

పెళ్లి తంతు ఏ విధంగా జరిగినా ఆ బంధం కలకాలం నిలబడాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..

- పరస్పర గౌరవం అవసరం
- ఇంటి పనుల్లో, బయటి పనుల్లో భాగస్వామ్యం కావాలి.
- సమస్యలపై చర్చించుకుని పరిష్కరించుకోవాలి.
- ఇద్దరూ సమానం అనే భావన పెంపొందించుకోవాలి.
- పిల్లలతో సఖ్యతగా మెలగాలి. సామరస్యం కూర్చుని మాట్లాడుకోవాలి.
- ఒకరికోసం ఒకరు తగిన సమయాన్ని కేటాయించుకోవాలి.
- మిగతా కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడపాలి.
- ఇరు కుటుంబాల వారితోనూ మంచిగా మెలగాలి.
- ఆర్థిక విషయాల్లో దాపరికం లేకుండా ఉండాలి.
- ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా వ్యవహరించాలి.
- సామాజిక సేవలోనూ, బాధ్యతల్లోనూ కలిసి పాలుపంచుకోవాలి.
- చుట్టూ ఉన్న ప్రపంచం పట్ల ఉన్న ఉమ్మడి అవగాహన కూడా భాగస్వామ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది.
- మానవ సంబంధాలకు విలువనివ్వాలి.

ఈ జాగ్రత్తలు కూడా అవసరమే...

- సంసారంలో ఆలూమగల మధ్య అలకలు సహజమే.
- గొడవపడితే ఇంటి వాతావరణమే మారిపోతుంది
- చిర్రుబుర్రులాడితే వాటి ఉద్వేగాలు, ఇతర పనులపై ప్రభావం చూపిస్తాయి
- ఒకరిపై ఒకరి ఆంక్షలు, ఆజమాయిషీ వద్దు అలుసుగా మాట్లాడొద్దు
- సామరస్యంగా మాట్లాడుకుంటే సమస్యలకు సర్దుబాట్లతో సరి!
- సమస్యలేమైనా కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం దొరుకుతుంది.
- అభిప్రాయాలు స్పష్టంగా, సూటిగా చెప్పాలి. కోపతాపాలకు లోనయితే, అసలు విషయాలు పక్కకి పోతాయి.
- లోపాలు గుర్తిస్తే సర్దుబాటు చేసే ప్రయత్నాలు మేలు

సితార పేరుతో మోసాలు చేస్తున్నారు

మహేశ్‌బాబు కూతురు సితార పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నట్లుకు పోలీసులు ఫిర్యాదు అందింది. నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ లింకులను ప్రజలకు పంపుతున్నట్లు మహేశ్ బాబు టీమ్ గుర్తించింది. అలాంటి వాటిని ఎవరూ నమ్మొద్దని వారు తెలిపారు. సితారకు ఉన్న ఏకైక ఇన్‌స్టాగ్రామ్ లింక్‌ను అక్కడ చేర్చుతూ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా సెలబ్రిటీల పేరుతో అనుమానస్పద లింకులు వస్తే అందరూ అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ తెలిపింది. ఈ అంశాన్ని తాజాగా నమ్రత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక నోట్ ద్వారా విడుదల చేశారు. మహేష్ బాబు టీమ్ ఫిర్యాదుతో సైబరాబాద్ పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. అనుమానస్పద నోటిఫికేషన్‌కు స్పందించవద్దని అభిమానులకు మహేష్ టీమ్ సూచించింది.

భూతద్ధం భాస్కర్ నారాయణ

శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ' పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదల చేశారు. ఈ సినిమాలో రాశి సింగ్ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. ఈ సందర్భంగా శివ కందుకూరి మాట్లాడుతూ, 'ఈ సినిమా ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా అని ఎదురుచూస్తున్నాం, త్వరలో సినిమా విడుదలవుతుంది. ఈ సినిమా చేసినందుకు నాకు చాలా గర్వంగా వుంది' అని చెప్పారు.

'చౌర్య పాఠం'తో నిర్మాతగా ...

దర్శకుడు త్రినాధరావు నక్కిన నిర్మాతగా ఓ సినిమా తెరకెక్కించారు. నక్కిన నెరేటివ్స్ బ్యానర్‌పై నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో ఇంద్ర రామ్ కథానాయకుడిగా ఈ సినిమా లాంచ్ అయింది. క్రైమ్ కామెడీ డ్రామాగా 'చౌర్య పాఠం' పేరుతో ఇది రూపొందుతోంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టీజర్‌ని శనివారం విడుదల చేశారు. సినిమాటోగ్రాఫర్, ఈగల్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి కథను అందించారు. నిఖిల్ గొల్లమారి వినోదభరితంగా రూపొందించారు. పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటించగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

మిథున్ చక్రవర్తికి తీవ్ర అస్వస్థత

బాలీవుడ్ హీరో మిథున్ చక్రవర్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఛాతీలో నొప్పి రావటంతో కుటుంబ సభ్యులు ఆయన్ను శనివారం ఉదయం కోల్‌కతాలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఐసియులో ఉంచిన వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 73 సంవత్సరాల మిథున్‌చక్రవర్తి గత కొన్ని దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో రాణిస్తున్నారు. 1982లో వచ్చిన 'డిస్కో డ్యాన్సర్'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన బెంగాలీ, హిందీ, ఒడిశా, భోజ్‌పురి, తమిళ్, కన్నడ, పంజాబీ వంటి భాషల్లో సుమారుగా 350 సినిమాల్లో నటించారు. తెలుగులో 'గోపాల గోపాల' సినిమాలో స్వామీజీగా నటించారు. ఇటీవలే ఆయన్ను కేంద్రప్రభుత్వం 'పద్మభూషణ్' పురస్కారంతో సత్కరించింది.

14న 9 సినిమాల రీ రిలీజ్

ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈనెల 14న గతంలో విడుదలైన తొమ్మిది సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. ఆ సినిమాలు ఇవీ : కోలీవుడ్ హీరో సూర్య, గౌతమ్ వాసుదేవ్ మేనన్ కాంబినేషన్‌లో వచ్చిన 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' 2008లో విడుదలైన సూపర్‌హిట్ మూవీగా నిలిచింది. సూర్య డ్యూయల్‌రోల్‌లో మెప్పించారు. సిద్ధార్థ్, శాలిని నటించిన 'ఓయ్'. 2009లో విడుదలైన ఈ సినిమా మంచి లవ్‌స్టోరీగా పేరు తెచ్చుకుంది.

దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించి 2022లో వచ్చిన పాన్ ఇండియా మూవీ 'సీతారామం'. ఎమోషనల్ లవ్ స్టోరీగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కించారు. 1998లో కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'తొలిప్రేమ'. పవన్‌కళ్యాణ్ హీరోగానూ, కీర్తిరెడ్డి హీరోయిన్‌గానూ నటించారు. అప్పట్లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.

సిద్ధార్థ్, త్రిష జంటగా నటించిన 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 12 ఏళ్ల క్రితం శర్వానంద్, అంజలి జై కాంబినేషన్‌లో వచ్చిన జర్నీ సినిమాలు కూడా ఈనెల 14న రీ రిలీజ్ కానున్నాయి. బాలీవుడ్‌లోనూ దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే, దిల్ సో పాగల్ హై, మొహబ్బతే వంటి హిట్ సినిమాలు రీ రిలీజ్ కానున్నాయి.

ఫైనల్లోనూ చెలరేగాలి

- నేడు ఆస్ట్రేలియాతో టైటిల్‌కై ఢీ
- ఐసిసి(అండర్-19) ప్రపంచకప్
- మధ్యాహ్నం 1.30గం॥లకు

జొహన్నెస్‌బర్గ్: ఐసిసి(అండర్-19) వన్డే ప్రపంచకప్‌ను అత్యధికసార్లు నెగ్గిన టీమిండియా యువ జట్టు మరో టైటిల్‌పై కన్నేసింది. ఈ టైటిల్‌ను రికార్డుస్థాయిలో ఐదుసార్లు ముద్దాడిన భారత్ 6వ సారి కప్‌ను చేజిక్కించుకొనేందుకు అడుగు దూరంలో నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్.. ఈ టోర్నమెంట్‌లో ఓటమి ఎరుగని విజయాలతో ఫైనల్లోకి దూసుకొచ్చింది. టోర్నమెంట్‌లో ఆడిన ఆరు మ్యాచుల్లోనూ సంచలన విజయాలను నమోదు చేసుకుంది. లీగ్‌లో భారీ విజయాలతో ప్రత్యర్ధి జట్లను చిత్తుచేసిన టీమిండియా.. సూపర్-6లో ఆడిన రెండు మ్యాచుల్లోనూ అదే ప్రదర్శనను కనబర్చింది. దీంతో ఈసారి కప్‌ను చేజిక్కించుకోవడం ఖాయం అనుకున్న దశలో సెమీస్‌లో భారత్‌కు అసలు పరీక్ష ఎదురైంది. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో హోరాహోరీగా సాగిన సెమీస్‌లో తొలుత ఓటమి కోరల్లో నిలిచి ఆ తర్వాత అద్భుత విజయాన్ని అందుకుంది. 245 ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 32పరుగులకే 4 ప్రధాన వికెట్లు కోల్పోయి ఓటమి అంచుల్లో నిలిచినా.. కెప్టెన్ ఉదయ్ సహారన్, సచిన్ ధాస్ కలిసి భారత్‌ను గెలిపించడంలో కీలకపాత్ర పోషించారు. అదే ప్రతిభను ఫైనల్లోనూ కనబరిస్తే మరోసారి ఈ టైటిల్‌ను చేజిక్కించుకోవడం ఖాయం.

ఇక ఆస్ట్రేలియా యువజట్టు విషయానికొస్తే.. సెమీస్‌లో పటిష్ట పాకిస్తాన్‌పై వికెట్ తేడాతో నెగ్గి ఆ జట్టు ఫైనల్లోకి దూసుకొచ్చింది. 1988, 2010లలో టైటిల్‌ను చేజిక్కించుకున్న ఆసీస్.. 2018, 2012లలో రన్నరప్‌గా నిలిచింది. 2018 చివరిసారిగా ఫైనల్‌కు చేరిన ఆసీస్... భారత్ చేతిలో 8వికెట్ల తేడాతో ఓడింది. ఆ జట్టుకు ఈ టైటిల్ 2010నుంచి అందని ద్రాక్షలా ఉంది. ఈసారి టోర్నమెంట్‌లో గ్రూప్-సిలో ఆసీస్.. ఓటమి ఎరుగక ఫైనల్‌కు చేరింది. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య నేడు జరిగే ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయం.

జట్లు(అంచనా)..

భారత్(అండర్-19)జట్టు: ఉదయ్ సహారన్(కెప్టెన్), ఆదర్ష్ సింగ్, కులకర్ణి, ముషీర్ ఖాన్, ప్రియాన్షు, సచిన్ ధాస్, అవనీశ్(వికెట్ కీపర్), మురుగన్ అభిషేక్, రాజ్ లింబని, నమన్ తివారి, సౌమీ పాండే.

ఆస్ట్రేలియా(అండర్-19)జట్టు: హ్యూజ్ వెబ్జెన్(కెప్టెన్), హారీ డిక్సన్, సామ్ కొంస్టాస్, హర్జాస్ సింగ్, రియాన్ హిక్స్(వికెట్ కీపర్), ఓలీవర్, చాంప్‌బెల్, మెక్‌మిల్లన్, టామ్ స్ట్రక్కర్, బీర్డ్‌మన్, కల్లమ్ విల్డేర్.

రాహుల్, జడేజా ఫిట్‌నెస్ సాధిస్తేనే..

- శ్రేయస్, ఆవేశ్, సౌరభ్ ఔట్..
- ఇంగ్లండ్‌తో మూడు టెస్టులకు జట్టును ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టుల్లో ఆడే జట్టును బిసిసిఐ సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టులకు దూరమైన కోహ్లి.. సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. గాయంతో శ్రేయస్ అయ్యర్‌తో పాటు ఇషాన్ కిషన్, మహమ్మద్ షమీ పేర్లను పరిగణనలోకి తీసుకోలేదు. అవేశ్ ఖాన్, సౌరభ్ కుమార్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా తిరిగి జట్టులోకి వచ్చినా.. వారు మూడోటెస్ట్ ప్రారంభం నాటికి ఫిట్‌నెస్ సాధిస్తేనే చోటు దక్కనుంది. వీరి విషయంలో తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదని, ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే వారిద్దరిని తుది జట్టులో ఆడించే అవకా శాలు ఉంటాయని, బిసిసిఐ వైద్య బృందం నుంచి నివేదికలు రావాల్సి ఉందని స్పష్టం చేసింది. ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్-ఇంగ్లండ్ 1-1తో సమంగా ఉన్న సంగతి తెలిసిందే. మూడో టెస్టు రాజ్ కోట్ వేదికగా ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానుంది. నాలుగో టెస్టు ఫిబ్రవరి 23 నుంచి రాంచీలో, ఐదో టెస్ట్ మార్చి 7న ధర్మశాలలో జరగనున్నాయి.

ఆకాశ్ దీప్

ఆకాశ్‌కు చోటు..

ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన అనధికార టెస్ట్‌లో రాణించిన పేసర్ ఆకాశ్ దీప్‌కు టీమిండియాలో చోటు దక్కింది. బెంగాల్‌కు చెందిన 27ఏళ్ల ఆకాశ్.. కేరళతో రంజీమ్యాచ్ సందర్భంగా అతడు జాతీయ జట్టుకు ఎంపికైన విషయం తెలిసింది. 2019-20 సీజన్‌లో ఆకాశ్ అద్భుత ప్రదర్శనతో బెంగాల్ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించడంతో బెంగాల్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ శుభ్‌మోయ్ దాస్ అతడు తప్పక జాతీయ జట్టుకు ఎంపిక అవుతాడని అప్పట్లోనే తెలిపారు.

జట్టు : రోహిత్(కెప్టెన్), బుమ్రా(వైస్ కెప్టెన్), జైస్వాల్, గిల్, కెఎల్ రాహుల్, పటీదార్, సర్ఫరాజ్, ధృవ్ జురెల్, కెఎస్ భరత్(వికెట్ కీపర్లు), అశ్విన్, జడేజా, అక్షర్, సుందర్, కుల్దీప్, సిరాజ్, ముకేశ్, ఆకాశ్ దీప్.

ఆంధ్రకు ఆధిక్యత

ఉత్తరప్రదేశ్‌తో రంజీట్రోఫీ మ్యాచ్

విశాఖపట్నం: ఉత్తరప్రదేశ్‌తో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఓవర్‌నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 235పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జట్టు 261పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఉత్తరప్రదేశ్ జట్టును తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 198పరుగులకే ఆలౌట్ చేసింది. శశికాంత్‌కు ఐదు, నితీశ్ కుమార్‌కు రెండు వికెట్లు దక్కాయి. దీంతో ఆంధ్రజట్టుకు 70పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 19పరుగులు చేసింది. దీంతో ఆంధ్రజట్టుకు ఇప్పటికే 82పరుగుల ఆధిక్యత లభించింది. ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యత లభించింది. తొలి ఇన్నింగ్స్ 8వికెట్ల నష్టానికి 462పరుగుల ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసిన హైదరాబాద్.. నాగాలాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 206పరుగులకే ఆలౌట్ చేసింది. దీంతో హైదరాబాద్ జట్టుకు 262పరుగుల ఆధిక్యత లభించగా.. నాగాలాండ్‌కు ఫాలో ఆన్ ఆడనుంది.

ఛత్తీస్‌గడ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్ పృథ్వీ షా లంచ్‌లోపే సెంచరీ కొట్టి రికార్డుపుటల్లో కెక్కాడు. ఇలా సెంచరీ కొట్టడం పృథ్వీ షాకు రెండో పర్యాయం. రంజీట్రోఫీ చరిత్రలో లంచ్‌లోపే సెంచరీ కొట్టిన తొలి క్రికెటర్‌గా పృథ్వీ షా నిలిచాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68